
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

14-8-70

40 పై



స్వాతంత్ర్య దినోత్సవ సంచిక




మధు పిక్చర్స్ సమర్పించు
ఇంటి గౌరవం
నిర్మాత: పి.మల్లిఖార్జునరావు
దర్శకత్వం: బాపు
SUVARNA
నవయుగ

ఉత్తరాలు

పాఠకులకి. రచయిత(త్రు)లకి మా స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు. సకాలానికి అందని కారణంగా ఈవారం న్యూఢిల్లీ లేఖ వెయ్యలేక పోతున్నాము. —సం॥

కథలు

'దోసెడు మల్లెమొగ్గలు' కథ చాలా బాగుంది. ప్రతి స్త్రీ పురుషుని ఆలంబనలో కాలం గడపాలని కోరుకుంటుంది. కాని ఆ ఆశ్రయం యొక్క పునాది గట్టిది అవునా కాదా అన్న సందిగ్ధంలో కొట్టుమిట్టాడిన ఇందిర, తన స్నేహితురాలిచే నాటకం ఆడించింది. కాని ఈ సంశయం లేని ఆడది దగా పడి మోస పడిపోకుండా వుండాలన్నది కథ యొక్క ఆశయం బాగుంది. క్రొత్తగా వెలువడుతున్న సీరియల్సు రెండూ మంచి పట్టుగాసాగుతున్నాయి.

కొంపెల్ల రాజ్యలక్ష్మి, ఎ.ఆర్. పి. క్యాంప్, [నిజామాబాద్ జిల్లా.]

కథల పోటీ

నిస్సందేహంగా—మీరు నిర్వహించ తలపెట్టిన 1970 దీపావళి కథల పోటీ—కొత్తరకం పోటీయే.

అసలు పోటీ ప్రకటించరేమోనని నిరుత్సాహం చెందాను. [అందరూ చెందుంటారు] ఈ ప్రకటన హర్షదాయకం అవుతుందనుటలో సందేహం లేదు.

నేను పరిశీలించినంత వరకు ఏ భాషలోనూ ఇలాటి పోటీ జరిపిన ఉదాహరణలు లేవనే చెప్పొచ్చు. విప్లవాభినందనలు.

ఈ విధంగా మీరు పాఠకులకో గౌరవాన్ని బాధ్యతను కల్పించి ప్రత్యేక స్థానానికి ప్రశంసలకూ అరు లయ్యారు.

ఈ సదవకాశాన్ని సోదర రచయి[త్రు]తలు పాఠకులు సద్వినియోగపర్చుకుని ఉదాత్త ఉత్తమ సాహిత్య సృష్టికి దోహదం చేయగలరని అభ్యర్థిస్తున్నాను.

ఇలాటి సాహిత్యం కావాలనే హక్కు పాఠకులది. పాఠకుల చైతన్యం బట్టి రచనల స్థాయి ఉంటుంది. అంతటి బాధ్యత అవకాశం హక్కూగల పాఠక సోదరులు, అందిన ఈ అవకాశం ద్వారా సాహితీ రంగంలో వో మలుపు సృష్టించి ఆషామాషి కాదు రచనంటే అన్న నగ్నసత్యాన్ని తెలియజెప్పి సంఘ ప్రగతికి పరోక్షంగా సహకరించగలరని నమ్ముతూ. . . . .

యడవల్లి హరిప్రసాద్ [నెల్లూరు].

సీరియల్

31—7—70 సంచికలో ఉత్తరాల శీర్షికలో ప్రచురితమయిన 'మాధవీలత అండ్ అరుణప్రభ స్నేహబృందం" వ్రాసిన ఉత్తరం చూసి స్వజాతి ద్వేషం ఎంత ఉంటుందో తెలుసుకున్నాను. ఆ ఇద్దరు రచయిత్రులంటే వ్యక్తిగతంగా ఎలాంటి విరోధం లేదంటూనే విరోధం చూపించారు. ఏ కథ అయినా కొంతమందికి నచ్చక పోయినంతమాత్రాన అందరికీ నచ్చ లేదనుకోవటం, ఏవో అగ్రిమెంట్సు ఉన్నాయంటూ ఆరోపించటం సబబు కాదు. ఉన్నవ విజయలక్ష్మి వ్రాసిన 'ఆశలూ— అనుభవాలూ' ఎంత బాగుందంటే ఆ సీరియల్ ప్రతివారం మా ఇంట్లో వాళ్ళంతా విడవకుండా చదివి, ఆ సీరియల్స్ అన్నీ కలిపి పుస్తకంగా దాచుకున్నాము. ఆ సీరియల్ కొంతమందికి నచ్చకపోవచ్చు. అందరికీ నచ్చేటట్లు వ్రాయటం ఎవరికీ సాధ్యంకాదు. ఎందుకంటే మనుషుల భావాలన్నీ ఒకటి కావు కదా. మనం చదివే కథలన్నిటిలో సందేశాలుండి అవి మనం ఆచరించటం మొదలయితే ప్రపంచం ఈ విధంగా ఉండేది కాదు. సందేశాత్మకమైనవి కావాలంటే గాంధి జీవిత చరిత్ర మొదలయినవి చదవాలి కాని పత్రికలు కావు.

వి. వేణుధరశాస్త్రి [మద్రాస్]

వ్యాసాలు

బాలసరస్వతీదేవిగారి 'అబ్బాయిలూ— అమ్మాయిలూ తగ్గండి' వ్యాసము పత్రికలో ఈ మధ్య ముగ్గురు మూర్ఖులు లేని లోటు తీర్చింది. కాని వారు అబ్బాయిల విషయంలో కాస్త ఎక్కువగానే వ్రాస్తూ అబ్బాయిల పాంట్లలో 'పౌడరు టిన్నులు' వుంటున్నాయి, అని వ్రాసారు. అది వూహామాత్రమేగాని నిజంగాదు. ఏ స్టూడెంటూ లేదా ఏ అబ్బాయి గాని పాంట్సులో పౌడరుటిన్నులు, హేరాయిలు బాటిల్ వుంచుక తిరుగలేదు.

మరల శ్రీ బాలసరస్వతీగారు అమ్మాయిల జాకెట్ల విషయం అంతగా పట్టించుకోలేదు, ఎందుచేతనంటే ఆమె స్త్రీ గనుక అది సహజం.

ఈనాడు అమ్మాయిలు జాకెట్టు అది బనియను లాగా అయిపోయింది. ఎందుచేతనంటే జాకెట్టుకు చేతులు లేకుండా మరి చీరకట్టినస్థలం నుండి వీపంతా కనపడేట్టుగా ధరిస్తున్నారు.

యస్. బాలవెంకటరెడ్డి, [నర్సరావు పేట]

* * *

పాఠకులకి మనవి

5—1—1968 నుంచి 26—6—70 దాకా అంటే 30 నెలలలో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో పడిన సీరియల్ నవలల వివరాలు ఈ కింద వేస్తున్నాము.

నవల పేరు	రాసినవారి పేరు
1. ఆడది.....	కె. రామలక్ష్మి
2. జీవనరాగం...	ఉన్నవ విజయలక్ష్మి
3. మూడు ముళ్ళూ.	'అచ్యుతవల్లి'
4. చీకటి కడుపున కాంతి.....	పి. ఆనందరామం
5. హృదయం చిగిర్చింది...	కె. రామలక్ష్మి
6. రాగమయి.....	యలమంచిలి ఝాన్సీ లక్ష్మి
7. మొగలి పొదలు	గంటి వెంకటరమణ
8. సుజాత....	ఉన్నవ విజయలక్ష్మి
9. సురేఖా పరిణయం...	ఉన్నవ విజయలక్ష్మి
10. ప్రేమించు ప్రేమకై...	కె. రామలక్ష్మి
11. అడకత్తెరలో మనిషి....	శిఖా వెంకటరమణ
12. ఏది సత్యం, ఏదసత్యం....	సి. ఆనందారామం
13. వెలుగునీడలు.	యలమంచిలి ఝాన్సీ లక్ష్మి
14. బ్రతుకుబాట...	పి. సత్యవతి
15. పరిలిప్తం...	శిఖా వెంకటరమణ
16. ఆశలూ, అనుభవాలూ...	ఉన్నవ విజయలక్ష్మి
17. మనుషులూ, మమతలూ....	యలమంచిలి ఝాన్సీ లక్ష్మి
18. లలిత...	'జయలక్ష్మి'
19. మేఘమాల...	పి. ఎస్. నారాయణ
20. అపరాజిత...	సంయుక్త రచన— సి. ఆనందారామం, తురగా జానకీరాణి, వాసిరెడ్డి సీతాదేవి, నాయని కృష్ణకుమారి
21. మమత...	నండూరి విఠల్

ఈ లెక్కలని బట్టి, సంయుక్త రచనని మినహాయిస్తే, 20 నవలలని 10 మంది రాశారు. వారిలో—

ఉన్నవ విజయలక్ష్మి... 4 నవలలు,
యలమంచిలి ఝాన్సీలక్ష్మి... 3 నవలలు,
కె. రామలక్ష్మి... 3 నవలలు,
శిఖా/గంటి వెంకటరమణ... 3 నవలలు,
సి. ఆనందారామం... 2 నవలలు,

మిగతా వారు ఒక్కొక్కరూ ఒక నవల మాత్రమే రాశారు. సి. ఆనందారామం సంయుక్త రచనలో నాలుగవ భాగం రాశారు.

అందరికన్నా ఎక్కువ నవలలు రాసిన ఉన్నవ విజయలక్ష్మి నవలలు సగటున 7 నెలలకి ఒకసారి, తర్వాత యలమంచిలి ఝాన్సీలక్ష్మి, కె. రామలక్ష్మి, శిఖాగంటి వెంకటరమణ నవలలు ఒక్కొక్కరివీ సగటున 10 నెలలకి ఒకసారి, సి. ఆనందారామం నవలలు సగటున 15 నెలలకి ఒకసారి, మిగతావారివి 30 నెలలకి ఒకసారి చొప్పున పడ్డాయని తెలుస్తుంది.

సంయుక్త రచనని కూడా లెక్కలోకి తీసుకుంటే పి. ఆనందారామం నవలలు సగటున 13.3 నెలలకి ఒకసారి చొప్పున పడినట్లు గ్రహించవచ్చు. సంయుక్త రచనలో పాల్గొన్న మిగతా ముగ్గురి నవలలూ ఈ లెక్కన 120 నెలలకి ఒకసారి పడినట్లు ఊహించవలసి వస్తుంది!

—సంపాదకుడు.

స్పోర్ట్స్ లేఖ

26—6—70 తేది ఆంధ్రపత్రికలో రాజధానిలో భరత నాట్య ప్రదర్శన ఇచ్చిన విదేశీ యువతిని పరిచయం చేస్తూ శ్రీకృష్ణగారు 1970 లో భారతీయులకు డేవిస్‌కప్ వచ్చిందని వ్రాశారు.

భారతీయులు ఇంతవరకు డేవిస్ కప్ రాలేదు. 1966 లో మాత్రం చాలెంజ్ రవుండ్ చేరుకో గలిగారు. ఈ సంవత్సరం ఇంకా ఈ రవుండ్ చేరుకో డానికి పోటీలు జరుగుతున్నవి.

ఈ మధ్య భారత ఆటగాళ్లు ఆస్ట్రేలియాను ఓడించారు. ఆ పోటీ మొదటి అంచెలకి సంబంధించినది మాత్రమే. అంతేగాని మనకు డేవిస్ కప్ రావటం కాదు. అయినా డేవిస్ కప్ ప్రస్తుతం అమెరికనుల చేతిలో వున్నది.

శ్రీకృష్ణగారు ఇది గమనించ గోర్తాను.

కె. విక్టర్ జాన్సన్, [విజయవాడ]

ఉత్తరాలు

కార్టూన్లు

17—7—70 తేదీగల ఆంధ్రపత్రికలో 'వారపత్రిక' 47వ పేజీలో వేసిన 'మొగుడూ పెళ్ళాం'. కార్టూను, విజాతిని ఉద్ధరించేదానికి వేశారో తెలుప గోరుతాను. లోకంలో అంతటి రాక్షసి భార్యలు, అంతటి దుర్భాగ్యపు భర్తలు ఉన్నారా? ఏదిఏమైనా, యిటువంటి కార్టూన్స్, వేయవలసిన పత్రికకు చాలా పెద్ద పేరు. దయచేసి యిటువంటి అనాలోచితమైన కార్టూన్లు వేసి మొగజాతికే తలవంపులు తేకండి.

పి. నాగరాజరావు [హైదరాబాదు]

త్వరలో ప్రారంభం!

యువతరానికి

జాతకఫలాలు!

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 14-8-'70
(శ్రీసాధారణనామ సం॥ శ్రావణ మా॥ శుద్ధ ద్వాదశి)
సంపుటము : 63 సంచిక : 48

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26·00
6 మాసముల చందా	13·00
3 మాసముల చందా	6·50

విషయానుక్రమణిక

ముఖచిత్ర రచన శ్రీ గోనెశెట్టి


డిగ్రీ తరగతులవరకు
నిర్బంధ భాషాపఠనం
తొలగింపుకై
ఆం ప్ర సంకల్పం
అధికారం
అధికారం
అధికారం
అధికారం
అధికారం
అధికారం
అధికారం
అధికారం
అధికారం
అధికారం
ఎన్నికలకు
పదికోట్లు
రావచ్చునని
కొత్తకాంగ్రెసు
ఆశ
లైసెన్సులిచ్చే
అధికారం
వుంది గనక
ఇంకా ఎక్కువే
లభిస్తుంది!
ఏనుగుపై స్వారిచేసే
మనిషి
కొత్త
కాంగ్రెసు
అధికారంపై వ్యామోహం

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి


ఎన్నో కష్టనిష్ఠూరాలను గడ్డు కాలాన్ని, అగ్నిపరీక్షలను ఎదుర్కొని నెగ్గుకొచ్చారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి.

క్రిమినల్ లాయరుగా మంచిపేరు ప్రఖ్యాతులు సంపాయిస్తున్న రోజుల్లో— స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో పాల్గొని రాజమండ్రి, తంజావూరు జైళ్లలో నిర్బంధానికి గురిఅయ్యారు. ఆయన అసలు రాజకీయజీవితం అక్కణ్ణుంచే ఆరంభం అయింది.

స్వయంప్రతిభతోన్ను పెద్దల ఆశీర్వచన బలంతోన్నూ రాజకీయాలలో విశేషానుభవం గడించి, రాష్ట్ర మంత్రిగాను వివిధ మంత్రిత్వశాఖల్ని నిర్వహించారు. ముఖ్యంగా ఆర్థిక మంత్రిత్వశాఖను అత్యంత ప్రతిభావంతంగా, సమర్థవంతంగా నిర్వహించారన్న కీర్తిని సంపాయించారు. 1953 లో ఆర్థిక మంత్రిత్వశాఖను చేపట్టి ఆరేళ్లపాటు నిర్వహించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆర్థిక మంత్రిగా వున్నకాలంలోనే రాష్ట్ర ఆదాయాన్ని రు. 60 కోట్లనుంచి రు. 140 కోట్లకు అభివృద్ధి చేయడం జరిగింది.

ఆ తర్వాత రాష్ట్ర రాజకీయాలలో ఏర్పడిన మార్పుల అనంతరం శ్రీ బ్రహ్మానందరెడ్డి 1964 లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. పదేళ్లపాటు వివిధ మంత్రిత్వ శాఖలలో అనుభవం గడించారు. వీరు దాదాపు అన్ని మంత్రిత్వశాఖలను నిర్వహించారని చెప్పవచ్చును.

1967 సార్వత్రిక ఎన్నికల తర్వాత మళ్లీ శ్రీ బ్రహ్మానందరెడ్డి తిరిగి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. అటు పార్టీలోనూ ఇటు అసెంబ్లీలోను ఎదురు లేని నాయకత్వం లభించింది. దానితో ఆయన ప్రతిభ అఖిలభారత స్థాయికి చేరుకున్నది.



జూలై 28, 1970 శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి 61 వ జన్మదినం.

శ్రీ బ్రహ్మానందరెడ్డిలో అచంచలమయిన విశ్వాసం, పట్టుదల, కార్యదీక్ష ఉండటంవల్లనే రాష్ట్రంలో తమ స్థానాన్ని, పదవిని నిలుపుకోగలిగారు. తెలంగాణాలో ఏర్పడ్డ హృదయ విదారకమయిన పరిస్థితుల్ని ఎంతో నేర్పుతో, ఓర్పుతో సమాధాన పరిచారు. ఉక్కు ఫ్యాక్టరీ రాకుండా పోతుందేమోనన్న సమయం—ఆ సన్నివేశమపుడు తమ సామర్థ్యంతో ప్రధానమంత్రి దగ్గర్నుంచి హామీని తీసుకోగలిగారు.

69–70 సం॥ల మధ్య రాష్ట్రానికి ఏర్పడిన గడ్డుకాలాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి గడుసుతనంగా, సమర్థవంతంగా గట్టెక్కించారు. ఆయనలో దూరదృష్టి, వివేచన, ధైర్య స్థైర్యాలతో పాటు— నిదానం, సహనంకూడా మూర్తీభవించి ఉన్నాయి. అందుచేతనే తాము నిర్వహించదలచుకున్న కార్యాలను చక్కని పద్ధతుల్లో నిర్విఘ్నంగా కొనసాగించ గలుగుతున్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆధిపత్యంలోనే రాష్ట్రం వివిధ రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించింది. ఎంతో పురోగమిస్తున్నది, ప్రగతి సాధిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు శ్రీ బ్రహ్మానందరెడ్డిపై ఆదరాభిమానాలను వర్షించారు. ముందు ముందు వారి ఆదరాభిమానాలకి తగ్గట్లు తమ పరిపాలన కొనసాగించ గలరని ఆశిద్దాము!

—మోహన్ కుమార్




దగ్గు, జలుబులు మిమ్మల్ని బలహీనపరుస్తాయి, ఇతర జబ్బులకు అవకాశము ఇస్తాయి

వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగి బలంగా, ఆరోగ్యంగా ఉండండి

దగ్గు జలుబులు రోగ నిరోధక శక్తిని తగ్గించి, మిమ్ములను బలహీనపరచి, మీకు ఇతర జబ్బులు వచ్చే అవకాశాన్ని కలుగచేస్తాయి. ఎఱ్ఱ లేబెల్ ఉన్న వాటర్‌బరీస్ కాంపౌండ్ క్రమంగా తీసుకోండి. ఎఱ్ఱ లేబెల్ ఉన్న వాటర్‌బరీస్‌లో గల టానిక్ పదార్థములు పోయిన బలమును తిరిగి ఇచ్చి, ఆకలిని పుట్టించి, రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. దానిలో ఉన్న 'క్రియోసోట్' మరియు 'గయకోల్' దగ్గు, జలుబులనుండి వెంటనే ఉపశమనమును ఇస్తాయి. ఈ కారణాలవల్లనే ఎఱ్ఱ లేబెల్ ఉన్న వాటర్‌బరీస్ బలమును, ఆరోగ్యమును కాపాడుటలో సాటిలేనిది.

వాటర్‌బరీస్ కాంపౌండ్ అధికంగా నమ్మబడిన టానిక్



వార్నర్ - లాంబర్ట్ యొక్క నాణ్యమైన తయారీ

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

కోపావేశం!

ధారాపురానికి చెందిన కృష్ణన్ అనే ఆయన తన వద్ద చదువుకున్న వో అమ్మాయిని ప్రేమించాడట. కానీ, ఆమె మాత్రం అతన్ని ప్రేమించలేదట. ఆ కోపావేశంలో ఆయన తన భార్యనూ, ఫదేళ్ళ కూతుర్నీ, ఐదేళ్ళ కొడుకునూ తీసుకుని మామ గారింటికి వెళ్ళి, అట్నుంచి రాత్రి సినిమాకి వెళ్ళి, సినిమానుంచి వచ్చాక విషం కలిపిన కేకును ఆ ముగ్గురికీ యిచ్చి, తనూ తిన్నాడట. కాస్సేపటికి నలుగురూ వాంతులు చేసుకుని, చనిపోయారట.

పరీక్ష తప్పిన విద్యార్థి ఆత్మహత్య

చిదంబరానికి చెందిన గోవిందస్వామి అనే 28 ఏళ్ళ వ్యక్తి మద్రాసు మెడికల్ కాలేజీలో చదువు



తున్నాడట. అతను వరుసగా నాలుగో ఏడూ, ఐదో సంవత్సరం కూడా పరీక్షలో తప్పినందువల్ల జీవితం మీద విరక్తి చెంది నిద్ర మాత్రలు అధికంగా మింగి, పరశువాకంలోని తన రూములో చనిపోయాడట— బతికియుండిన సుఖములు బడయ వచ్చు అనే ముక్క ప్రతీ విద్యాబోధనాశాలల్లోనూ విద్యార్థుల మనస్సుకు ఎక్కేలా నూరిపోయరాదూ! — ఈ విషయం బోధనా పద్ధతిలో ప్రవేశ పెట్టరాదూ— గివి బెధాట్....

ఆలయంలో పట్టుపంచల అపహరణ!

పంధార్‌పూర్‌లో ఆషాడ ఏకాదశి మహాపూజలు జరుగుతున్న విఠల దేవుని ఆలయంలో ఆ దేవుని పట్టుపంచ మాయమయ్యిందట. పంచ కడితేగాని, పూజ ప్రారంభం కాదు. పూజ అయితే గాని భక్తులకు దర్శనం కాదు—ఈ అవస్థను ముందు పరిష్కరించాలని గమ్మున మరొక పంచకొని ఆయనకు కట్టి, ఆనక ఆలయం బయట వున్న లక్షలాది భక్తులను గర్భగుడిలో ప్రవేశపెట్టారట—క్యాలో అనుకోండి:

మాంత్రికుని వైద్యం

పాండిచ్చేరిలో 16 ఏళ్ళ రాణి అనే ఆమెకు వళ్ళు సరిగా లేదని, ఆమె తలిదండ్రుడు లామెను 31 ఏళ్ళ రామకృష్ణన్ అనే మాంత్రికుని వద్దకు తీసు కువెళ్ళారట. ఆ మాంత్రికు డామెను మూడు రోజుల తన వద్ద వదిలితే ఆరోగ్యం బాగు చేస్తానన్నాడని రాణి తలిదండ్రుడు లామెను అతనితో వదలిపోయారట. తిండి తిప్పలూ యివ్వక, పేము బెత్తంతో ఎడతెరిపి లేకుండా మాంత్రికుడు కొట్టేసరికి ఆమె చనిపోయిందట. విషయం తెలిసిన తలిదండ్రులు పోలీసుల శరణు కోరారట దేనికి — వాట్ఫర్! చెట్టంత పిల్లను తమ అజ్ఞానానికి బలి యిచ్చాక ఎవరేం చేస్తారు!




అధ్యక్షపదవిలో నాలుగు దశాబ్దాలు

గుంటూరుకు చెందిన చిరువూమిళ్ళ అనే వూళ్ళో 80 ఏళ్ళ చిన్నవెంకయ్య అనే ఆయన ఆ గ్రామ పంచాయతీ పెద్దగా యిప్పటికి నాలుగు దశాబ్దాల నుంచీ ఎన్నికవుతూనే వున్నారుట. ఈ ఏడు కూడా యీయన సర్వంచిగా ఎన్నికయ్యారట. ఈయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి మామగారట.

ఐదేళ్ల బాలుని పూర్వజ్ఞానం

ఐదేళ్ళ కుర్రాడు జమ్ములో వో రోడ్డు వెంట నడుస్తూ తనతో నడుస్తున్న తండ్రిని తట్టి, ఆ దారిన అప్పుడే పోయిన కారును ఆపమన్నాడట. అదేమంటే ఆ కారు తనదనీ, అందులో కూర్చున్న



వ్యక్తి తన కొడుకని చెప్పాడట. ఐదేళ్ళ యీ కుర్రాడికి వున్నట్టుండి పూర్వ జన్మజ్ఞానం కలిగిందట. తను పోయిన జన్మలో కార్ల కంపెనీ సొంతదారు నని చెప్పడమే గాక కొన్ని కార్ల, లారీల నెంబర్లు కూడా చెప్పాడట. 'ఆ యింటికి తీసుకు వెళితే యింట్లో వారందర్నీ పోల్చడమే గాక యిరుగుపొరుగు, వారిని కూడా పోల్చేశాడట. ఆ కారుల కంపెనీ సొంతదారు ఐదేళ్ళ క్రితం గుండె జబ్బుతో మరణించాడట.

సినిమాహాల్లో ప్రసవం

వేలూరులో 25 ఏళ్ళ సరోజ అనే ఆమె జూలై 20 తేదీన నేషనల్ సినిమా హాలులో పెణ్ణిన్ పెరుమై [స్త్రీ గొప్పదనం అని అర్థమట] అనే సినిమా చూస్తుండగా ప్రసవ వేదన ప్రారంభమయ్యిందటున్నట్టుండి. వెంటనే తోటి స్త్రీలు సహాయం చేసేసరికి హాలులోనే 3 45 గంటలకు మిట్ట మధ్యాహ్నం చక్కని పండంటి ఆడపిల్లను కన్నదట— అద్దైదాన్ పెణ్ణిన్ పెరుమై! ●



'బ్లా—851 యంత్రం సమాచారం ఏమీ తెలియటంలేదు—' అని నౌక నాయకుడికి ఒక నావికుడువచ్చి రిపోర్టు చేశాడు.

'ఎంత సేపటినుంచి?' నౌక నాయకుడు పరధ్యాన్నంగా అడిగాడు.

'సుమారు గంటకింద రేడియో గదిలోకి వెళ్లాను. కొన్ని నిముషాలుగా బ్లా—851 పంపే ప్రసారాలు అందటంలేదని అక్కడ పనిచేస్తున్న అతను చెప్పాడు. ప్రత్యేకంగా ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు వాడే ప్రసారాలు పంపించి చూశాము. కాని, బ్లా—851 నుంచి మాత్రం ఎటువంటి సమాధానమూ రాలేదు. బ్లా—751, 651, 551 ల నుంచి ప్రసారాలు సరిగ్గానే వస్తున్నాయి. అందుచేత మన యంత్రాలలోకాక '851 లోనే లోపం ఉందనుకుంటున్నాము,' అని చెప్పి ఆగిపోయాడు నావికుడు.

అతను చెప్పినదంతా పరధ్యాన్నంగానే వింటున్నట్లున్నాడు నౌక నాయకుడు. తన ముందున్న ఫలకంమీద అయస్కాంతపు ఘంటంతో ఏదో రాస్తూ ఉండిపోయాడు.

'ఈ సంగతిని కేంద్రం వారికి తెలియ చెయ్యమంటారా?' నావికుడు ఈ ప్రశ్నని కొంచెం సందేహిస్తూనే వేశాడు. స్వంత ఆలోచనలు నౌక నాయకుడికి అంతగా నచ్చవన్న సంగతి అతనికింద పనిచేసే ప్రతియొక్కరికీ తెలుసు. అయినా బ్లా—851 ప్రసారం వినిపించకపోవటం కూడా పెద్ద విషయమే అని అతనికి తెలుసు. దీనిని గురించి రేడియోగదిలో కొంత చర్చకూడా జరిగింది అప్పటికే.

నాయకుడు తలఎత్తి నావికుడివంక చూశాడు. అతని ముఖంలో చిరాకు ఏమాత్రం కనిపించలేదు. ఇంకా ఏదో ఆలోచనలో ఉన్నట్లే కనిపించాడు. హటాత్తుగా అతని పెదిమలు చిరునవ్వు ఆకారాన్ని దాల్చాయి. అతని కళ్ళుమాత్రం ఆ నవ్వుని ప్రతిబింబించటం లేదు. అతన్ని ఏదో ఆందోళన పీడిస్తూ ఉందని నావికుడు ఊహించాడు.

'కాక్సా, నీకు అసలు సంగతి తెలిసినట్లులేదు! కేంద్రనికే మనం పంపే ప్రసారాలు సరిగ్గా అందటం లేదు...' ఈ మాటలు అని నాయకుడు లేచి నుంచున్నాడు. తను కూర్చున్న బల్లని చుట్టి ఇవతలకి వస్తూ. 'ఇంకొక పది నిముషాలలో ప్రత్యేకంగా సమావేశం ఒకటి జరిపి ఈ పరిస్థితిని చర్చించాలి...' అన్నాడు.

నావికుడి వళ్ళు ఝల్లుమన్నది. కేంద్రంతో తమ నౌక ప్రసార బాంధవ్యాలు చెడిపోతే...

* * *

హరి తన చుట్టూ కలయ చూశాడు. తనముందు చిన్న బయలు ప్రదేశం ఉంది. దాని మధ్య ఒక కొలను ఉంది. ఆ మసక వెలుతురులో కూడా అది పాడుబడిపోతూ ఉందని తెలుస్తోంది. బయలు ప్రదేశం అవతల చెట్లు ఆకారాలు నల్లగా దట్టంగా కనిపిస్తున్నాయి. వెనక్కి తిరిగి చూశాడు. అటు పక్కకూడా చెట్లు గుబురు చీకటిగా ఉంది.

సుమారు అరగంటముందు తనూ, తన స్నేహితుడు రామలింగం వస్తున్న కారు చెడిపోయి ఆగిపోయింది. దానిని బాగు చెయ్యటానికి అక్కడికి సుమారు ఇరవయి మయిళ్ల దూరంలో ఉన్న రామాపురానికి వెళ్లి కారు మెకానిక్‌ని తీసుకురావాలని రామలింగం చెప్పాడు. రామాపురం వయిపు వెళ్లే లారీని ఒకదానిని ఆపి అందులో వెళ్లవచ్చునని ఇద్దరూ తీర్మానించుకున్నారు. కొంతసేపు ఇవీ అవీ మాట్లాడిన తర్వాత తనకి కాస్త పచార్లు చెయ్య బుద్ధి వేసింది.

'పొద్దున్నించి కార్లో కూర్చుని విసుగ్గా ఉంది, అలా నడిచివెళ్లి వస్తా,' అని రోడ్డుదాటి కొన్ని గజాలు ముందుకి నడిచి వెళ్లాడు. రామలింగం సమాధానం ఇవ్వకుండా కారుకి దగ్గిరే ఒక చిన్న జంపఖానా పరిచి దానిమీద నడుము వాల్చాడు. అతని బద్ధకపు అలవాట్లని గురించి హరీ, తక్కిన స్నేహితులూ కూడా వేళాకోళం చేస్తూనే ఉంటారు; రోడ్డు అంచునే ఇరువయిపులా చెట్లు దట్టంగా ఎదిగి ఉన్నాయి. ఎంత జాగ్రత్తగా చూసినప్పటికీ తనకి తన పక్కనే ఉన్న చెట్లు అవతల చీకటి తప్ప వేరే ఏమీ కనిపించలేదు. అమాంతంగా అతనికి వాటి లోపలికి వెళ్లాలని అనిపించింది. చెట్లలోకి ప్రవేశిస్తూ ఉండగా వెనకనుంచి రామలింగం అరుపు వినిపించింది—'ఏయ్ హరీ ఎక్కడికి?' అని.

'ఇప్పుడే వచ్చేస్తున్నా!' అని తను అనాలోచితంగా ముందుకి వెళ్లిపోయాడు. సగం చీకటిలో చెట్ల మధ్య నడుస్తూ ఉంటే అనుభూతి ఎంతో వింతగా ఉంది. మళ్లీ బయలుప్రదేశంలోకి రాగానే మరొక ప్రపంచంలోకి వచ్చినట్లయింది. కీచురాళ్ల రొద తప్ప వేరే చప్పుళ్లు ఏమీ వినిపించటంలేదు.

హరి వంగి నేలమీద పడి ఉన్న చిన్న రాతిని ఒకదానిని ఏరి కొలనులోకి విసిరాడు. చిన్న శబ్దంతో అది మునిగిపోయింది, వెంటనే కప్ప ఒకటి అరి

పించింది. మళ్ళీ ఆ ప్రదేశంలో కీచురాళ్ళ శబ్దం మాత్రమే వినిపించటం మొదలు పెట్టింది.

తన తలలో తిరిగే అర్థంకాని ఆలోచనలకి నవ్వుకుంటూ హరి కొలను సమీపించాడు. తను వేసిన రాయి మునిగిన చోటునుంచి వలయాకారమయిన అలలు బయలుదేరి అప్పుడప్పుడు సన్నగా మెరిసి మాయమయిపోతున్నాయి. ఇంకొక రాయి తీసివేద్దామనుకుని కాలికింద ప్రదేశాన్ని కలయ చూశాడు. ఇంతలో కొలనులో నుంచి పెద్ద కలకలం వినిపించి ఉలిక్కిపడి అటు చూశాడు. చీకటిలోనుంచి నల్లటి ఆకారం. ఒకటి నెమ్మదిగా పైకి వస్తోంది.

* * *

హరి ఈ చీకట్లో చెట్లలో ఎందుకు తిరుగుతున్నాడా, అని అనుకున్నప్పటికి రామలింగానికి మళ్ళీ అసహనం అరవటానికి ఉద్యుక్తం చేసింది. సిగరెట్టు ఒకటి తీసి ముట్టించాడు. అతని ఆలోచనలన్నీ కారు రిపెయిరుమీదే తిరుగుతున్నాయి. లారీ ఏదయినా ఇటు ఎప్పుడు వస్తుందా, ఎప్పుడు వెళ్ళిపోదామా అని ఎదురు చూస్తున్నాడు. దూరంగా ఏదో చప్పుడు వినిపించి లారీ వస్తోందని లేచి చూశాడు కాని కొన్ని నిముషాలదాకా ఏదీ కనిపించకపోయేటప్పటికి మళ్ళీ పడుకోవటానికి సిద్ధమయ్యాడు. ఇంతలో హరి ఇంకా తిరిగి రాకపోవటం జ్ఞాపకం వచ్చింది. 'ఏమిటి ఇతను చీకట్లో షికార్లు చేస్తున్నా' డనుకుంటూ రోడ్డు దాటి హరి చెట్లలోపలికి వెళ్ళిన చోటు ఏదయి ఉంటుందని పరిశీలించసాగాడు. అతనికి అన్నీ కాలిబాటలే, అన్నీ అడ్డంకులే కనిపించాయి. ఎక్కడ లోపలికి వెళ్ళాలో తెలియలేదు. నిముషపుట్టి 'హరీ!' అని కేక వేశాడు. కొన్ని క్షణాలు ఆగి మళ్ళీ పిలిచి చూశాడు. ప్రత్యుత్తరంగా తిరిగి ఏ అరుపూ వినిపించలేదు.

ఆ సమయంలో అక్కడికి అతి సమీపం నుంచి అనిపించే కారు హారన్ శబ్దం దగ్గరగా వినిపించింది. వెనువెంటనే ఇంజన్ శబ్దం కూడా సన్నగా వినిపించి ఆగిపోయింది. రెండురకాల శబ్దాలూ తాము కారులో వచ్చిన దిక్కునుంచే వస్తున్నట్లు తోచింది. రామాపురం త్వరలో చేరుకునే అవకాశం వచ్చిందని సంతోషం కలిగింది రామలింగానికి. [illegible] ఆతురతతో చూస్తూ [illegible] దూరంగా కదిలే వెలుగు [illegible] నుంచుని ఉండిపోయాడు. అతని ఆత్రానికి మోటారుబండి దానిని సూచించింది. తగినట్లే బండి దీపాలు కనిపించటానికి కొన్ని క్షణాల తర్వాత రెండు పెద్ద కొంత ఆలస్యం అయింది కాని ఎలాగయితే దీపాలు కనిపించాయి. వస్తోన్న బండి శబ్దం



కూడా అధికం అయింది. వచ్చేది లారీయే అయి ఉంటుందని రామలింగం గ్రహించాడు. రోడ్డు మధ్యకి జరిగి దానిని ఆపటానికి సిద్ధంగా నుంచున్నాడు.

అనతికాలంలో లారీ డ్రయివరుతో అన్ని వివరాలూ మాట్లాడి రామాపురంలోనే తగిన మెకానిక్కు దొరుకుతాడని తెలుసుకున్నాడు. తను రామాపురం వెళ్ళాలి కాని కారి సంగతేమిటి? లారీ డ్రయివరుతో తన సందేహం గురించి చెప్పాడు.

'ఇక్కడ పల్లెగ్రామాలు ఏమీ లేవండి కాని హారన్ కొట్టి చూద్దాము!' అన్నాడు అతను. రెండుసార్లు హారన్ మోగించాడు. కొన్ని నిముషాలు అలాగే ఉండిపోయారు కాని ఎవరి జాడ కనిపించ లేదు.

'ఎలాగూ ఒకరిక్కడే ఉండాలి కదా! మనం వెళదాము రండి, ఈ పాటికి అతను గ్రహించే ఉంటాడు — ఎందుకన్నా ఓ నోట్ వ్రాసి పెడదాం,' అని రామలింగం లారీ ఎక్కి కూర్చున్నాడు. డ్రయివరు గేర్ వేసి బండిని ముందుకు పోనిచ్చాడు.

* * *

'నౌక 714 తో ప్రసార బాంధవ్యాలు పోయాయి. వాళ్ళిప్పుడు ఎక్కడున్నారో మనం ఊహించవలసిందే కాని సరిగ్గా తెలుసుకోలేము...' క్రైప్రోగ్రహం మీద అంతరిక్ష నౌకాదళం కేంద్ర కార్యాలయంలో ఈ ప్రమాదాన్ని ఉన్నతాధికారుల సంఘం ఒకటి చర్చిస్తోంది. ఈ మాటలు అన్న అధికారి అక్కడ ఉన్న వారందరిలోనూ పెద్దవాడవటమే కాక, ఆ గ్రహం మీద అంతరిక్ష నౌకాదళానికి సంబంధించిన అధికారులందరి కన్నా పెద్దవాడు. అతని వయస్సు క్రైప్రోగ్రహం అంతర్జాతీయ సభ అత్యున్నత అధికారులు కొందరు మాత్రమే ఉంటారు. అంతర్జాతీయంగానే కాక, 'అంతర్గ్రహ' సంఘాలలో కూడా అతని అంతస్తు చాలా పెద్దది. అతని పేరు క్రెప్నో. అతని మాతృభాషలో దీని అర్థం 'కప్ప' అని. ఎన్నోసార్లు అంతరిక్ష యాత్రలు ఆకాశంలో మారుమూలలకి చేసి వచ్చాడు కాబట్టి అతన్ని అతని దగ్గర స్నేహితులు 'కూపస్థమండూకం' అని వేళాకోళం చేస్తూ ఉంటారు.

బ్లా 851

'ఈ సామ్రాజ్యం మనని అంతర్జాతీయ సభకి మన నివేదిక ఇవ్వాలి! నౌక 714 మన నక్షత్ర మండలం అంచుల దాకా వెళ్ళి తిరిగి వస్తోందని మీకందరికీ తెలుసు. ఎంతో విలువైన సాంకేతిక సమాచారాన్ని సేకరించటమే కాక 'స్పై' గ్రహం వారి సుహృద్భావ సందేశాలనీ, వారి ప్రతినిధులని కొందరినీ కూడా తీసుకు వస్తోంది.

'పోయిన సంవత్సరం మనం పెద్ద నౌక నొకదానిని కోల్పోయాము. దాని విషయమయి చాలా పెద్ద అలజడి బయలు దేరింది. మళ్ళీ ఏడాదిలోగా మరొక నౌక పోగొట్టుకుంటే రాజకీయంగా పెద్ద గొడవ రాగలదని మన దేశం అధ్యక్షుడు నన్ను హెచ్చరించారు! స్పై గ్రహం ప్రతినిధులు సురక్షితంగా ప్రయాణం చేసే బాధ్యత కూడా మనదేనని వేరే చెప్ప నవసరం లేదు...' క్రెప్నో ఇంకా ఏదో చెప్పబోతూ ఉంటే బల్ల మీద అతని ముందు ఉన్న చిన్న టెలివిషన్ తెర ఒకటి వెలిగింది. చిన్న గంట ఒకటి మోగిన తర్వాత ఆ తెర మీద ఒక ముఖం కనిపించింది. అది క్రైప్రో గ్రహం ప్రధాన ప్రసార కేంద్రం అధికారిది.

'మీ సమావేశానికి అంతరాయం కలిగిస్తున్నందుకు క్షమించండి! కాని, అతి విచిత్రమయిన సంఘటన ఒకటి జరిగింది...

'బ్లా—851 అకాలంగా తిరిగి వచ్చేసింది! దానితోబాటు ఒక వ్యక్తి వచ్చాడు. అతను మాట్లాడే భాష ఏదీ మనకి తెలిసినది కాదు కాని యంత్రాల సహాయంతో కొంత అనువాదం సాధించాము. కొన్ని గంటలలో అతని సంభాషణని పూర్తిగా అనువాదం చెయ్యగలుగుతాము. ప్రస్తుతం మాకు అర్థం అయినదేమిటంటే అతను వచ్చిన గ్రహం సాంకేతికంగా చాలా వెనుకబడి ఉన్నట్లు కనిపిస్తుంది! వాళ్ళింకా వారి ఉపగ్రహం మీదకి ఒకసారి మాత్రం దిగగలిగారని తెలుస్తోంది.

'ఇంకా ఇతర వివరాలు ఇప్పుడే చెప్పమంటారా? లేకపోతే మీరు ఇక్కడికి వచ్చి స్వయంగా ఈ వ్యక్తిని పరీక్షిస్తారా?'

ఈ ప్రసంగం చివర ఉన్న ప్రశ్నకి క్రెప్నో వెంటనే సమాధానం చెప్పలేదు. తనతోటి సంఘ సభ్యుల వంక ప్రశ్నార్థకంగా చూశాడు. వారిలో ఒకరు గొంతు సవరించుకుని, 'ఈ ఆగంతకుడిని మనం అందరం పరీక్షిస్తేనే మంచిది!' అన్నాడు.

* * *

'అదిగో ఆ దీపాలే రామాపురం ఊరివి సార్!' అన్నాడు లారీ డ్రయివరు రామలింగంతో. అతను చూపించిన దీపాలు చిలంగా, చురుకుగా మెరుస్తున్నాయి. వాటి మధ్య ఆకాశం కూడా చిన్నగా వెలుగు తున్నట్లు కనిపిస్తోంది.

'పెద్ద ఊరే అనుకుంటాను,' అన్నాడు రామలింగం.

'అవును, ముప్ఫయి వేల జనాభా ఉండచ్చు—' అంటూ లారీ డ్రయివరు ఏదో తోస్తున్నట్టు కొంచెం ఆగి మాట్లాడాడు. '—మంచి మెకానిక్కులే ఉండాలయ్యా...! డ్రయివరుగారూ పెద్ద ముక్కాలా కొంపుకి తీసుకుపోవాలా, ఊరిలోకి వెళ్ళాలనే వస్తుందని?'

'ముక్కాలా పుట్టలేదయ్యా!' అని నవ్వుకున్నాడు లారీ డ్రయివరు. 'అక్కడిగ్గర మంచి మెకానిక్కులే ఉన్నారు ... వాడి పేరేంటయ్యా? సింగనా? ఖలేమంది...' అతని మాట మధ్యలోనే ఆగిపోయింది. లారీ కీచు శబ్దం చేస్తూ ఆగిపోయింది. ఆ కుదుపుకి రామలింగం ముందుకి పడ్డాడు. చెయ్యి అడ్డం పెట్టుకుని దెబ్బ తగలకుండా ఆగగలిగాడు. ఇంతలో లారీ డ్రయివరు తల బయటపెట్టి అరుస్తున్నాడు.

'ఏం, బాబాయ్యిందా? లేపోతే తాగేశావా? కళ్ళు కనిపించటంలా?...'

అతని సంబరింపు అంతటితో ఆగక కొంత తీవ్రంగా మారింది. రామలింగం రోడ్డుమీదకి పరీక్షగా చూశాడు. లారీ లైటు వెలుగులో అస్పష్టంగా నుంచుని ఉన్న మనిషి ఆకారం ఒకటి కనిపించింది. అతని మనస్సులో మెరుపులాంటి ఆలోచన ఒకటి మెరిసి మాయమైంది. వెంటనే తలుపు తెరిచి కిందికి దూకాడు.

'హరి!' అని అరిచాడు.

* * *


కళ్ళముందే పయికి లేచిన ఆ వస్తువు కదలటం ఆగిపోయింది. దానిమీద నీటి చారలు అస్పష్టంగా మెరుస్తున్నాయి. అది సుమారు పది అంగుళాలెత్తూ, ఆరు అంగుళాల వెడల్పూగల పెట్టెలాగ కనిపించింది. ఆ చిన్న కొలనుని ఇంచుమించు పూర్తిగా ఆక్రమించేసింది. అది ఎక్కడి నుంచి వచ్చిందో, ఎలా వచ్చిందో ఏమిటో హరికి అర్థం కాలేదు. అయితే ఆ వస్తువు ప్రమాదకరమయినదా కాదా, అన్న ఆలోచన కూడా అతనికి కలగలేదు. అనుకోకుండా దాని వయిపుకి నడిచి వెళ్ళాడు. ఇంతలో ఒక విచిత్రమయిన శబ్దంతో ఆ పెట్టెకి ఒక వయిపు తలుపులాగ తెరుచుకుంది. లోపల నీలంగా వెలుగుతోంది కాని వివరాలేమీ కనిపించటంలేదు హరికి. మంత్రముగ్ధుడిలాగ ఆ వస్తువుకి మరింత సమీపంగా వెళ్ళాడు. కొలను మెట్టు ఒకటి దిగితే లోపలికి అడుగువేసి ప్రవేశించవచ్చుననే ఊహ ఏలాగో కలిగింది అతనికి. మరుక్షణం పెట్టె లోపలికి ప్రవేశించాడు. నున్నటి నీలం వెలుతురులో అదొక చిన్న గదిలాగ ఉందని గ్రహించాడు. ఇరువయిపులా [illegible] పక్కల లాగ కనిపించేవి లేదు. గోడలమీద ఏవేవో మీటర్లూ, స్విచ్‌లు కనిపించాయి. అప్పటికి అతని ధోరణి మారలేదు. ఎందుకో తనకే తెలియకుండా ఒక మంచంమీదికి వెళ్ళి పడుకున్నాడు. అంతా ఏదో 'సయిన్స్ ఫిక్షన్' సినిమా లాగా ఉంది అతనికి. మంచంమీద పడుకోగానే 'మంచం'లోనుంచి కొన్ని సాధనాలు ప్రత్యక్షమయి అతని తలని, చేతుల్ని, కాళ్ళని మృదువుగానే కాని బలంగా కూడా నిర్బంధించి పట్టుకున్నాయి. ఆ తర్వాత ఆ గది చీకటి అయిపోయింది. చీకటితో బాటు ఒక అవర్ణనీయమయిన శబ్దం ఆవరించింది. కొన్ని క్షణాలలో హరి చైతన్యాన్ని కోల్పోయాడు. కోల్పోయే ముందు మాత్రం భయం ఏదో అతని మనస్సులోకి తొంగి చూసి మాయమయింది......

'జరిగినది ఇదీ! మా అంతరిక్ష పరిశోధనశాఖవారు బ్లా—851 వంటి యంత్రాలని ఈ నక్షత్ర మండలంలో కొన్నిచోట్ల ఉంచుతున్నారు అవి సాంకేతిక సమాచారాన్ని సేకరించి పంపుతాయి. కొన్ని సమయాలలో వస్తువులనీ, వ్యక్తులని కూడా తీసుకురాగలవు. వాహకాలవి! దాని ద్వారా ప్రయాణంచేసే వస్తువులు కేవలం ఆకాశంలో మాత్రం వెళ్ళవు— కాలంలో కూడా ప్రయాణం చేస్తాయని, మీరు గ్రహించే ఉంటారు.

'నక్షత్ర మండలంలోని ఎన్నో గ్రహాలవారు ఈ రకం సమాచార సేకరణ ప్రయోగాలు చేస్తూ ఉంటారు. ఈ ప్రాంతంలో ఉమ్మడి ప్రయత్నాలు ఎన్నో జరుగుతూనే ఉంటాయి, వాటిలో బ్లా—851 రకం యంత్రాలది ఒకటి.

'ప్రసార సౌకర్యంకోసం ఈ యంత్రాల ప్రసారాలని కొన్ని నౌకలకి కలిపి అక్కడనుంచి అంచెలమీద వివిధ గ్రహాల మీదకి పంపుతూ ఉంటాము. ప్రస్తుతం, బ్లా—851 విషయములో ఒక చిక్కు వచ్చింది! అది మా 714 నౌక ద్వారానే పని చేస్తూ ఉంటుంది. పద్ధతి ప్రకారం మీరు '714' చేరి ఉండాలి కాని నేరుగా ఇక్కడికే వచ్చేశారు! అది ఏదో యాంత్రిక లోపం వల్ల జరిగి ఉంటుంది. మీ అదృష్టం కొద్దీ వేరే ప్రమాదం ఏమీ లేకుండా ఇక్కడికి చేరారు! ఇటువంటిది ఎప్పుడూ ఇంతకి ముందు జరగలేదు. ఇప్పుడు ఏమి చెయ్యాలో మా అంతర్జాతీయ సభ అంతరిక్ష వ్యవహారాల ప్రత్యేక సంఘం ఒకటి నిర్ణయిస్తుంది. అంతవరకూ మీరు ఈ పరిశోధనా కేంద్రం అతిథిగా ఉంటారు. నిర్ణయం మరికొన్ని

ఈ బొమ్మలలో లోపించినదేమిటి?



(జవాబు 64 పేజీలో చూడండి)

గంటల్లో మీకు తెలియగలదు...'

హరి ఒక పెద్ద గదిలో మరికొందరు వ్యక్తులతో ఒక బల్ల చుట్టూ కూర్చుని వయి ఉపన్యాసాన్ని యంత్రం ద్వారా అనువాదం అయిరాగా విన్నాడు. తను కల గంటున్నదీ, మేలుకుని ఉన్నదీ నిర్ణయం చేసుకోలేనే అతను తన పరిస్థితిని కొంత అవగాహన చేసుకున్నాడు. తను భూగోళానికి చాలా దూరంలో ఉన్నటువంటి ఒక గ్రహం మీద ఉన్నాడు. ఆ గ్రహం ఇంచుమించు భూగోళం వంటిదే. దానిపేరు 'క్రేపా' అని తనని కలుసుకుని పరీక్షించిన వారు చెప్పారు. ఈ గ్రహం మీద నివసించేవారు ఇంచుమించు భూగోళ వాసులలాగే ఉన్నారు కాని అంత వైవిధ్యం లేదని హరి తెలుసుకున్నాడు. అంటే గోళం మీద ఉండేవారు చిన్న తేడాలతో ఒకే రకంగా కనిపిస్తారని హరి ఊహించ గలిగాడు.

యంత్రంలో నుంచి వచ్చిన మాటలని జాగ్రత్తగా విని తను మాట్లాడదలుచుకున్నట్లు హరి చెయ్యి ఎత్తాడు.

'క్రేపా గ్రహం మీద నాకు లభించిన ఆదరాభిమానాలకి కృతజ్ఞుడిని. మీరు నా సమస్య గురించి తీసుకుంటున్న శ్రద్ధకి కూడా కృతజ్ఞుడినే! అయితే నా పరిస్థితి ఏమిటో నాకు స్పష్టంగా తెలుసుకోవాలని ఉంది. నేను విన్నదానినంతా బట్టి బ్లా—851 ద్వారా నేను నా గ్రహం చేరుకోటానికి వీలులేదని, నౌక 714తో ప్రసార సంసర్గం కుదిరితే కాని బ్లా—851కి మీరు నేరుగా ఏ ప్రసారమూ చెయ్యలేక పోతున్నారు, అవునా?'

అనువాదం యంత్రం హరి మాటలని తర్జుమా చేసింది. క్రేపా ప్రతినిధి ఒకరు పక్కవారితో గుసగుసలాడి. తర్వాత హరి ప్రశ్నకి సమాధానం ఇచ్చాడు.

'అవును!'

'సరే, కనీసం నేనెక్కడున్నానో అదయినా తెలిసింది ... ఇదివరకు సాంకేతికాభివృద్ధి సాధించని వారితో మీరు సంబంధ బాంధవ్యాలు ఏమీ కల్పించుకోరని విన్నాను. ఇది ఎట్టి పరిస్థితులలోనూ దాటుకోని నిబంధన అని కూడా విన్నాను. అంటే, ఒకవేళ నన్ను నా గ్రహంమీదకి తిప్పి పంపించివేసినా అది రహస్యంగానే

బ్లా 851

జరగాలన్నమాట! అందుచేత, నాకు తోచిన సూచన ఒకటి చెప్తాను. దానిని కూడా మీ అంతరిక్ష వ్యవహారాల సంఘం పరిశీలించాలని కోరుతున్నాను!

'నేను ఇక్కడికి వచ్చిన కొద్ది కాలం లోనే క్రెప్పో అనే ఆయనతో మాట్లాడాను. ఆయనతో మాట్లాడే అవకాశం తిరిగి కల్పించమని ప్రార్థిస్తున్నాను...'

* * *

'హలోసార్! మీరేనా కారుదగ్గర పడితే పట్టుకునేవారు? మరయితే ఇక్కడిదాకా ఎలా వచ్చారు?' లారీ డ్రయివరు ఎసిస్టెంటు రామలింగాన్ని అడిగాడు.

'లేదు వేరేదో వచ్చాలే ... రామలింగం ముందు లారీ ఎక్కు తర్వాత అంతా చెప్తాను!' రామలింగం ప్రశ్నలని కూడా కొట్టిపేస్తూ అతన్ని ముందుకి తోసుకు వెళ్ళాడు హరి.

లారీ కదలపోతూ ఉండగా డ్రయివరు ఎసిస్టెంటు మళ్లీ అడిగాడు— 'నా ముందు లారీ ఏదీ కూడా వెళ్లలేదే ఈ పదిహేను మైళ్ళూ ఎలా వచ్చారు సార్?' అని.

'లారీలో రాలేదు లేవయ్యా!' అన్నాడు హరి నవ్వుతూ.

'హా, అలాగా సార్...' అన్నాడు లారీ డ్రయివరు ఎసిస్టెంటు ఏదో అర్థం అయినట్టుగా.

* * *

'నౌక 714 నాయకుడు రాసుకున్న నివేదికలో కొన్ని భాగాలు—

'కేంద్రంతో ప్రసారాలు సాగటం లేదన్న వార్తని రహస్యంగా ఉంచాలని ఎంత ప్రయత్నించేసినా వీలులేకపోయింది. క్రమంగా నౌకలో ఎన్నో వర్గాలవారు భయాందోళనలతో తల్లడిల్లిపోవటం మొదలుపెట్టారు. అందులో, 'స్నా' గ్రహంనుంచి వస్తున్న జట్టువారు మరింత భయపడటం ప్రారంభించారు. వారిలో కొందరు నా నాయకత్వాన్ని శంకించటం ప్రారంభించారు...

'...ఈ నౌక ప్రయాణం, గమ్యం అన్నీ సందిగ్ధావస్థలో ఉన్నాయి. కేంద్రంతో ప్రసారాల రాకపోకలు తెగిపోయినప్పుడు ఏ చిన్న ప్రమాదం వచ్చినా అది మా వినాశానికి దారితీసే అవకాశం ఉంది......

'...ఇంతలో విచిత్రమయిన సంఘటన ఒకటి జరిగింది. ఆకాశ—కాలం ద్వారా వస్తువుల రవాణాచేసే ఈ నౌక యంత్ర పరికరం బ్లా—851, కేంద్రంతో మాత్రమే సంబంధాలు కలిగి ఉండి ప్రసారాలజోలికి పని చెయ్యటం ఆగిపోయింది అని నేను ఊహించాను. కాని, హఠాత్తుగా వస్తువుల రవాణాకి వాడే గదిలో ఒక వ్యక్తి ప్రత్యక్షం అయ్యాడు. అతను బ్లా—851 ద్వారా ఇక్కడికి వచ్చి ఉంటాడని అనుకున్నాను కాని, అతను తనతో కొన్ని పత్రాలు తెచ్చుకున్నాడు అని మన కేంద్రంవారు పంపినవి! ఈ పత్రాలని పరిశీలించగా ఈ వ్యక్తి అతని భాషలో 'భూగోళం' అనే గ్రహంనుంచి వచ్చాడనీ, రావటం మాత్రం బ్లా—851 ద్వారానే వచ్చాడని తెలుసుకున్నాను.

'...అతను పద్ధతి ప్రకారం ఈ నౌక మీదకి వచ్చి ఉండాలి. ప్రమాదవశాత్తు నేరుగా క్రేప్రా గ్రహంమీదకి వెళ్ళిపోయాడు. అక్కడ మన గ్రహ కూటమికి సంబంధించిన సంగతులు, సాంకేతిక పద్ధతులూ అన్నీ తెలుసుకున్నాడు...

'...మన నౌకకి వచ్చిన ప్రమాదాన్ని గురించి తెలుసుకుని మన కేంద్రం నౌకకి ఒక సూచన చేశారు. వారి ప్రకారం వస్తువుగా వాడి ఈ నౌక మీదకి పంపి ... నాయన్నారు. కొంతకాలం కింద ఈ పద్ధతిలో ఏర్పడిన లవకతవక ... తాను అంతరిక్షంలోకి మాయమయి పోయే ప్రమాదం ఉందని గ్రహించాను.

ఈ ప్రమాదాన్ని తాను ఎదుర్కొం టున్నందుకు మన గ్రహం అంతర్జాతీయ అంతరిక్ష సభ అధికారులు తనని ఈ నౌక మీద నుంచి తన గ్రహం మీదకి మార్చే ప్రయత్నం చెయ్యవలసిందిగా కోరాడు. ఈ కోరికని సభవారు అత్యవసరంగా పరిశీలించి ఆమోదించారు...

'...కేంద్రం వారు ఈ వ్యక్తి—అతని పేరు 'హరి' అని చెప్పాడు — ద్వారా పంపిన సూచనల, సామగ్రి సహాయంతో మళ్లీ మన గ్రహంతో ప్రసార సంబంధాలు ఏర్పడ్డాయి! ఇది అందరికీ హర్ష కారణం అయింది! 'స్నా' గ్రహం వారి ఆనందానికి అంతులేదు! అందరూ 'హరి' సాహసాన్నీ, పరోపకారదృష్టినీ మెచ్చుకున్నారు!...

'...'హరి'ని ఇప్పుడే అతని గ్రహం మీదకి పంపించివేశాము. సురక్షితంగా చేరుతాడని అందరి ప్రార్థనా, కోరికా కూడా! ఇక అతని గ్రహమండలంలో 'బ్లా' యంత్రాల స్థాపన, ప్రయోగం అవసరం ఉండదని కేంద్రంవారు నిర్ణయించారు.

'...ఈ విచిత్ర సంఘటనల జ్ఞాపకార్థంగా 'హరి'కి నేను వాడే అయస్కాంతపు ఘంటాన్ని ఇచ్చాను. అది 'ర్నా' లోహమిశ్రంతో చేసినది. అది చీకటిలో సన్నగా వెలుగుతుంది, ఉక్కుకన్నా కొన్ని రెట్లు బలం కలది...

* * *


'హరీ! నువ్వింతకీ లారీకన్నా ముందుగా ఎలా వచ్చేశావు? అంతా వింతగా ఉంది?'

ఇద్దరు మెకానిక్కులు దీపం వేసుకుని వాళ్ల కారుని బాగుచేస్తూ ఉంటే రామలింగం, హరి రోడ్డు ప్రక్కనే వేసిన రాళ్లమీద కూర్చుని మాట్లాడుకుంటూ ఉండగా రామలింగం ఈ ప్రశ్నని హఠాత్తుగా వేశాడు.

హరి చిరునవ్వుతో తన జేబులోనుంచి ఒక కలంవంటి వస్తువుని తీసి రామలింగానికి ఇచ్చాడు.

'పెద్ద ప్రయాణమే ఒకటి చేసి వచ్చాను. దాని కిదే గుర్తు! అదంతా వేరే కథ, ఇంకోసారి చెప్తాలే......' ●

బొమ్మల నుడికట్టు



ఆ ధా రా లు

[అన్నిమాటలకీ ఆధారాలు ఇవ్వబడటం లేదు. కొన్నిటిని బొమ్మల సహాయంతో తేలికగా తెలుసుకోవచ్చు!]

అ డ్డ ము

5. కేశములు కలగా పులగం అయిన మాట. (బహువచనంలో ఉంది కాబట్టి చివరి అక్షరం గ్రహించటం తేలిక!)

7. వనిత (ఈ ఆధారం మొదటి మాట తెలుసుకోనవలసిన మాట చివర ఉంటుంది!)

9. అన్నంనిండా ఉండే వాటిలో ఒకటి మాత్రం.

11. ఢిల్లీ పక్కనే ప్రవహించే నది పేరు!

13. శ్రీకృష్ణుడి వంశం ఏది?

15. ఒక చెట్టు పేరు కూడా ఇలాగే ఉంటుంది!

16. ఊదేవాద్యం బారుగు—మొదట, పారా—చివర చూస్తే ఏమిటో తెలుస్తుంది?

ని లు వు

2. మూల్యము!

3. ఉరుముతోబాటు కనిపించేది తిరగబడి! (అంటే మాట తల కిందులుగా రాయాలి!)

11. ప్రాసతోబాటు అవసరమయిన ఇది మునిరూపంలోకూడా ఉండవచ్చు!

12. ముందున, చివరా, మధ్యగా— మొత్తంమీద పెద్ద ఢంకా!

13. యజ్ఞమువంటిదే.

14. తమలపాకుతోబాటు ఇదీ!

(సమాధానాలు 64 పేజీలో)

కె. వి. ఎస్. ఆర్, పెద్దాపురం

నిజమైన ప్రేమకు నిర్వచనం ఏమిటి?

నిజమైన ప్రేమైనా, సిసలైన ప్రేమ అయినా ప్రేమే అయినా— నిర్వచనం ఒక్కటే— శాశ్వతంగా సాన్నిహిత్యం కోరుకోవడం.

ఎస్. హెచ్. ఆర్, విజయవాడ

పెళ్లి అవగానే చాలామంది మగవాళ్లు ఎందుకు మారిపోతారు?

బాగుంది భార్య వచ్చాక మారకపోతే కూడా పూరుకోరు మీరు!

జె. ఎస్, విజయనగరం

జీవితంలో ఏదైనా అనుభవించడంలో కన్నా ఎదురు చూడడంలో ఆనందం ఎక్కువ ఉందని నేనంటాను. మీరేమంటారక్కయ్యా?

నీతో పూర్తిగా ఏకీభవిస్తాను.

డీ వి. ఎస్. ఆర్, కడప

తాను నిర్మించుకొన్న ఆశాసౌధాలు గాలి మేడలైనప్పుడు మానవుడు ఏమిచేస్తాడు?

గాలిమేడకూ ఆశాసౌధానికీ పునాది ఒక్కటే? మరెంత సరవాలేదని— మళ్ళీ కట్టడం ప్రారంభించుతాడు.

ఎస్. ఆర్. పి ఆర్, పల్లబసాయపల్లె

ఫలాపేక్ష లేకుండా దేవుని ప్రార్థించే మానవుడు ఇలలో కలడా.

అసలు ఫలాపేక్ష లేకుంటే దేవుని ప్రార్థించే అవసరం ఏది?

జీవితంమీద మానవునికి విరక్తి ఎందుకు కలుగుతుంది?

[తీరని కోరికల వల్ల]

బి. వి. ఆర్, సికింద్రాబాదు

అక్కయ్యా పేదవారి కన్నీరు దేశానికి ముప్పు అంటారు. ఎంతవరకు నిజం అంటారు?

ఆడదాని కన్నీరు ఇంటికి అనర్థం అన్నారు. అది నిజమైందేమిటి? పిచ్చిగాని పేదవాడి కన్నీరు, సంగతి తెలియదు గాని పేదవాడి సంఖ్యాబలం దేశానికి అవసరం—వోటు కోసం!

ఎస్ బి. సి. పి. కె, కోడూరు

రామలక్ష్మిగారూ అంతరాత్మ అంటే ఏమిటి?

మన అంతు చూసేది, తమ్ముడూ, అంతరాత్మ పీడించకపోతే ఎంతో హాయిగా తడిబట్టతో గొంతు కోసుకుంటూ పెరగవచ్చు.

జి వి. ఎస్. ఎమ్, హైద్రాబాదు

మీ దృష్టిలో రచన చేయడం కష్టమా? విమర్శించడం కష్టమా?

ప్రశ్నావళి

...కె. రామలక్ష్మి...

రచన చేయడమే బాబూ, విమర్శించడానికేముంది? వో పదిమంది స్నేహితుల్ని కూర్చోపెట్టుకుని, భగవంతుణ్ణి, భగవద్గీతనీ కూడా ఏకి పారేయొచ్చు!

ఫోటోగ్రఫీ పేరుతో స్త్రీలను నగ్నంగా చూపించే ఇంగ్లీషు పత్రికలను ఎవరూ ఆపలేరా?

లేరు. కొనేవాడున్నంత వరకూ ఏదైనా వ్యాపార దక్షులు అమ్మడానికి సిద్ధపడ్డం మానరు.

పి ఆర్. ఆర్, దార్లపూడి

ప్రస్తుతం కొంతమంది స్త్రీలు భర్తను నీవు అని సంభోధించటలో గల కారణం ఏమిటి?

ఫరవాలేదు— భర్తను కూడా స్నేహితునిగా సన్నిహితునిగా భావించవచ్చునన్న ధైర్యం!

ఎస్. ఎస్. ఎల్. కె ఎమ్, పూండ్ల

మంచిగా ఉంటూ ఎదుటివారిని మోసంచేసే వారిని ఏమని పిలవాలి?

తెల్లనివన్నీ పాలని నమ్మే మీవంటివారి పసితనాల్ని ఏమని పిలవాలి సార్?

ఎమ్. కె ఎమ్, కదిరి

మాలాంటివారు యువప్రభ పేరుతో కళా సాహిత్య విజ్ఞాన వికాస పక్షపత్రిక స్థానికంగా నడపాలని కుతూహల పడుతున్నాం. విజ్ఞానదాయకం ఆసక్తిదాయకం అయిన వార్తలను, విశేషాలను, విషయాలను ఈనాడు వెలువడుతున్న దిన వార పక్ష మాసపత్రికల నుండి గ్రహించి 'ఫలానాపత్రిక నుండి' అని చెప్పి—ప్రచురించ వచ్చునా?

ఫలానా పత్రిక నుండి' అని చెప్పి వేయవచ్చు— వార్తలు, విశేషాలూ అయితే. అదే వ్యాసానికి వ్యాసం గాని, కథని కథగాని వేస్తే—ఆయా రచయితలకు రాసి అనుమతి పొందడం మంచిది.

పి ఎల్, సత్తెంపల్లి కాలనీ

మిక్సర్, బ్లెండర్...మొదలైనవి బాగా పని చేస్తాయా?

అదేనా మీ గొడవ. మన వంటింటికి అంత ఉపయోగం కన్పడ్డంలేదు నాకు. పచ్చళ్లు, అంత రుచిగా ఉండడం లేదు. ఇక మన ఇడ్లీ, దోసె పప్పు రుబ్బాలంటే నాలుగైదుసార్లు వేసి తీయాలి— ఎందుకొచ్చిన బెడద—వోపది నిముషాల్లో రోట్లో నలిగే దానికి—అనిపిస్తుంది—నామటుకు నాకు!

ఎస్. వి ఆర్, విశాఖపట్నం

అజ్ఞానిని చూసి విజ్ఞాని జ్ఞానాన్ని అలవరచుకున్నారని నా అభిప్రాయం.

[అంతేమరి!]

కె. ఎస్. బి, కాజూరు

స్త్రీలే పైకి రావాలంటే ఏంచేయాలి?

పురుషులను అణగతొక్కాలనేగా తమరి ఉద్దేశ్యం— అమ్మ జాన్! లేక అపార్థం చేసుకున్నానా?

మీ అదృష్టం ఫలించి మిమ్మల్ని ప్రధానమంత్రిగా చేస్తే అప్పుడు మీరేం చేస్తారు?

డిక్టేటరుని అవుతాను—ధైర్యంగా తెల్లారేసరికి సర్వం జాతీయం చేసేస్తాను. నా అనుమతి, లేకుండా, స్కూలు కుర్రాళ్ళలాంటి ఈ మంత్రులనీ, గుమాస్తాలనీ బయటికి పోకూడదనీ, ఫైళ్ళు కదలనివ్వకూడదనీ మెమో పంపిస్తాను—ఇంకా చాలా చాలా కోరికలున్నాయి దీదీ, చెప్పడం చేత కావడం లేదు.

మీరు మీ శ్రీవారిపై ఎప్పుడైనా అధికారం చెలాయించారా?

ఆ నయానా భయానా చెలాయిస్తూనే ఉంటాను. అందుకే మీరంతా 'శ్రీవారు' అంటూ ఒణుకుతారు. నేను 'మావారు' అంటూ తలెత్తి గర్వంగా చెప్తాను!

మిమ్మల్ని చూస్తే జాలివేస్తుంది...

మీ జాలికి అనర్హురాలిని బేగం సాహెబా! క్షమించండి.

కె. ఎమ్ ఆర్, తిరుపతి

ఎంతైనా పురుషులను దాటిపోలేరంటాను స్త్రీలు.

ఎందుకు దాటి పోవాలంటాను నేను? మనం కాంపిటేటర్సు కాదు!

కె. ఎల్, విజయవాడ

రబ్బరుగాజులు తొడిగిన చనిపోతారని పుకారుగా ఉంది.

అలాంటి అర్థంలేని పుకార్లని నమ్మకూడదు. ఆస్తమాను పొయ్యి దగ్గిర పనిచేసే వారు రబ్బరు గాజులు, నైలాను చీరలు పెట్టుకుంటే— వేడెక్కిపోతాయి. ప్రమాదాలు జరగవచ్చు. అంతే. చిన్న పిల్లలకి రబ్బరుగాజులు సేఫ్. అయినా పెద్దవాళ్ళకి గాజుగాజు లిచ్చినంత అందం యీ రబ్బరు గాజులివ్వవు. ఎన్ని వేసినా చెవుల కింపైన గాజుల, చప్పుడు లేని చెయ్యికి అందం ఉండదు. ●

సాయంత్రం నాలుగు గంటలైంది. చిటపట చినుకులు పడుతున్నయి. మేఘాలు బాగా ఆకాశాన్ని ఆవరించినయి.

'హరేరాం హరేరాం' 'హరేరాం హరేరాం' లో స్వరంలో గొణుగుతూ నలుగురు ప్రేమ సమాజం సభ్యులు ఒక శవాన్ని మోసుకు పోతున్నారు. ఆ వీధుల్లో వాళ్ళంతా ఆశ్చర్యంగాను, అసహ్యంగాను, కోపంగాను చూస్తూ లోలోపున ఏమిటేమిటో అనుకుంటున్నారు.


నిన్న రాత్రి ఎనిమిది గంటలకు చచ్చిన మనిషిని ఇంతవరకు ఒక్కరూ కూడా సంస్కారం చేయటానికి పూనుకోలేదు. ఎంత గట్టి బడ్డారీ మనుషులు. సుమారు ముప్ఫయి ఏళ్ళనుంచీ ఆ వీధిలో ఉంటున్నా ఇరుగు పొరుగువారి కొక్కరికీ కూడా అతనిపై అభిమానం కలగలేదు. చేసుకున్న పెళ్ళామూ కన్న కూతురూ కూడా దగ్గరకు రాలేదు. ఎంత ఘోరం! రామ! రామ! ఎంత హీన బ్రతుకు—

'ఇదేంటమ్మా! ప్రొద్దుటనుంచీ పిలిచినా ఒక్కరైనా జాతివారు రాలేదు' అందొక ముసలమ్మ మూతి విరుస్తూ.

'ఎందుకొచ్చిందా డబ్బు! బుర్రలు కొట్టి పోగుచేసేరా. ఏమన్నా మోసుకు పోగలిగాడా' అన్నాడొక సంఘ సంస్కర్త.

'మాయ! ఇదంతా మాయ!' అన్నాడొక వేదాంతి.

* * *



రఘునాథం జన్మస్థలం విజయనగరం తాలూకాలోని దేవుపల్లి అగ్రహారం. అక్కడ బ్రతకటానికేమీ దారి కనబడక కొండలెక్కి మా ఊరొచ్చేడు. ఆరోజుల్లో అన్నీ కారుచవుకగా ఉండేవి. అటువంటి రోజుల్లో జయపురం వచ్చాడు రఘునాథం. దివాను నాశ్రయించి ధాన్యం గాదుల దగ్గర పడుకొని ప్రాణం విసిగిన రఘునాథం ఒక నాడు నూతిలోకి దూకేసాడు. అందరూ చేరి రఘునాథాన్ని బయటకి తీసి రాజుగారి ముందు నిలబెట్టేరు.

'నూతిలోని కెందుకు దూకావు'—అడిగారు రాజగారు.

'బ్రతకలేక...' అన్నాడు రఘునాథం.

'అరె! నీ తస్సదియ్య! మా సంస్థానంలో బ్రతకలేక మనుషులు ఛస్తున్నారా? వెంకన్నా! ఈ పంతులుకో పనిప్పించు' అన్నారు రాజాగారు.

వెంటనే రఘునాథాన్ని మల్కానగిరి తాణాలో రెవెన్యూ ఇన్‌స్పెక్టరుగా వేసారు. ఆర్డరు చేతికందిస్తూ వెంకన్న పంతులు రఘునాథంతో అన్నాడు — 'హాయ్! పంతులూ! నిన్నెందుకు మలకనగిరి పంపుతున్నానో తెలుసా. నువ్వు తెలివాడివి. నాలుగు డబ్బులు జాగ్రత్త చేసుకొని పెళ్ళాం పిల్లల్ని పోషించుకో. నలుగురిలో మంచిగా మెలుగు. రాజాగారి శిస్తు మాత్రం కరక్టుగా పంపుతుండు.'

ఆ రోజుల్లో మలకనగిరి రెవెన్యూ ఇనస్పెక్టరంటే ఒక చిన్న కలక్టరన్న మాటే. వారానికొక నేతి డబ్బా, రెండు పుట్ల బియ్యం, నాలుగు తేనె సీసాలు— ప్రతి ముఠాదారూ తప్పకుండా తెచ్చి యిచ్చేవాడు. వారం వారం సంతలో కూరలు ఊరికే దొరికేవి. ఇవన్నీ కాక ఆ బంజరు ఆక్రమించావని, ఈ చెట్టు కొట్టేవని, ఆ జాగా కలుపుకున్నావని బెదిరించి అయిదూ, పదీ పుచ్చుకుంటుండే వాడు రఘునాథం. కొత్తగా సాగుబడిలోకి వచ్చిన భూములకి పన్ను విధించి, కొండ

సైని పోడు వ్యవసాయాన్ని పట్టి, కేసులు పెట్టి రాజుగారికి రాబడి కూడా ఎక్కువ చేసేడు. అందుకు మెచ్చి దివాను అతనికి అమీను పదవికి ప్రమోషనిచ్చాడు. అమీను బాబు కేంపు వేస్తే పాలు, పెరుగు, బియ్యం, నెయ్యి సమస్తం రయితులే సప్లయి చెయ్యాలి. పెళ్లి పందిరిలాగ ఉండేదా కేంపు. క్రమంగా రఘునాథంబాబు పేరు ఆ తాలూకా అంతా ప్రాకింది. అతనంటే ఎంతటి వాళ్లైనా గడ గడ లాడేవారు. ఊఁ అఁ అనకుండానే కోరిందల్లా తెచ్చి యిస్తుండేవారు. లేకపోతే ఏం చేస్తాడోనని భయం.

పెళ్లిలో పెళ్లాం ముక్కుకు పుల్లయినా పెట్టలేని రఘునాథం ఇప్పుడు వలభై తులాల బంగారం ఆమెకు కానుకగా ఇవ్వ గలిగాడు. టేకు బీరువాలు, మంచాలు, కుర్చీలు, సమకూర్చుకున్నాడు. ఒక ధన వంతుడనిపించుకున్నాడు. కానీ అతని హృదయం ఇంకా దారిద్ర్యంలోనే కొట్టాడు కుంది. సాధారణంగా ఆషాడ శ్రావణ మాసాలు, రైతులు కటకట లాడేరోజులు. ఇంట్లో ఉండే ధాన్యాన్నంతా, విత్తనాల క్రింద, కూలీలక్రింద ఖర్చుచేసి, పంట పండుతుందనే ఆశతో పొలాలవైపు కళ్లు విప్పుకొని చూస్తుంటారు. కలుపు తీయటానికి కోతలు కోయటానికి కూడా వాళ్లదగ్గర డబ్బు ఉండదు. అందు కని వాళ్లు సాధారణంగా సాహుకార్ల నాశ్రయించి ఋణాలు పుచ్చుకుంటుం టారు. సాహుకార్లు వాళ్లని చాలా మురిపిస్తారు. ఒక్కరూపాయి ఆ సమ యంలో రైతుకిస్తే పంట పండిం తరువాత తీసుకున్న రూపాయేకాక దానికి వడ్డీగా మూడు కుంచాల ధాన్యం ఇచ్చే వారు రైతులు. సమయాన్నిబట్టి ఆ వడ్డీ ఆయిదు కుంచాలవరకు హెచ్చేది. ఆ రోజుల్లో ఆఫీసర్లందరూ ఈ వడ్డీ వ్యాపారం చేస్తుండేవారు. అమీను రఘు నాథం కూడా ఈ వ్యాపారం తన భార్య పేరున ఆరంభించాడు. వెయ్యి రూపా యలు అప్పులిచ్చి పదిగరిశల ధాన్యం ఫాయిదా వసూలు చేసేవాడు ప్రతి సంవత్సరం. ఎవరిసొమ్మయినా పోయేదికాని అమీను బాబుగారి సొమ్ముమాత్రం దమ్మి డీలతో సహా వసూలయ్యేది. అన్నివిధాలా

లక్షాధికారి

అమీను ఆదాయం క్రమంగా పెరిగింది. సాధారణంగా ధనం కూడుతున్న కొద్దీ దానిమీద మమకారం ఎక్కువవుతుంది. కొంచెం చేరగానే ఇంకొంచెం చేరుద్దామని పిస్తుంది. రైతులు గల్లాధాన్యం కొలు స్తుంటే కొలత పాత్రలను మార్పించాడు రఘునాథం. చిన్న కుంచాలకు బదులు పెద్ద కుంచాలు వచ్చాయి. పుచ్చు కున్న వాడిదగ్గరే మళ్లీ మళ్లీ వసూలు చేయటం, దొంగరసీదులిచ్చి సంస్థానం లెక్కలలో వ్రాయక పోవటం, ప్రారం భించాడు.

ఇలా కొంతకాలం జరిగింది. దేనికైనా ఒక హద్దుంటుంది, ప్రజలుమాత్రం ఇలాంటి అన్యాయాన్నెంతకాలం సహించ గలరు. గుసగుసలు బయలుదేరాయి. ప్రభు త్వానికి మహజర్లు వెళ్లినాయి. ఈ సంగతి చూచాయగా రఘునాథం గ్రహిం చాడు. తెలివిగలవాడవటం చేత వెంటనే రాజీనామా ఇచ్చి ఉద్యోగం వదులుకున్నాడు. రాజా మంచివాడవటంచేత ప్రభుత్వాధి కారుల కేదో సమాధానం చెప్పి అందో ళనను చల్లబరిచేడు.

రఘునాథానికి పదేళ్లవాడొక కొడుకు ఎనిమిదేళ్ల వయసు దాక కూతురూ ఉన్నారు. వాళ్లిద్దరూ ఇంకా చదువు మొదలు పెట్టలేదు. తండ్రి ఉద్యోగ భాగ్యభోగాలలో వారికి చదువుకోటానికి తీరుబడి లేక పోయింది. ఆ తల్లి దండ్రులకి పిల్లలకు చదువు చెప్పిం చటం అవసరమని అనలనిపించలేదు. నౌకరీనుంచి విరమించుకొని రఘునాథం జయపురం వచ్చేశాడు. మొట్టమొద టనలు దేవులపల్లే వెళ్లి అక్కడ ఇళ్లూ వాకిళ్లు ఏర్పరచుకుందా మనుకున్నాడు. కాని తను అనేకమందికి అప్పులిచ్చాడు. ఆ డబ్బింకా వసూలు కాలేదు. తానార్జిం చిన ఏభైవేల రూపాయలూ ఇళ్లు వాకిళ్లమీద పెట్టేస్తే మరి పెరిగే దేముంది. ఈ డబ్బే వడ్డీలకిస్తే మరి నాలుగింత లవుతుంది. వడ్డీ వ్యాపారం అన్నిటికన్నా సులభమైంది! కదుపులో చల్ల కదల నవసరంలేదు. బంగారం పరీక్షచేసే రాయి, ఒకత్రాసు ముఖ్యంగా పాషాణ హృదయం — ఈ వ్యాపారానికి కావలసిన సామగ్రి, వడ్డీ కట్టగలిగినంత లెక్కల జ్ఞానం ఉంటే చాలు. ఎక్కువ పరీక్షలేమీ పాసవవవసరంలేదు. ఈ వ్యాపార సామగ్రి, ఈపాటి పాండిత్యం సంస్థా నంలో పనిచేస్తున్నప్పుడే సంపాదించాడు రఘునాథం. ఆ రోజులలో రైతులకు అప్పిచ్చే బ్యాంకులు లేవు. ప్రభుత్వం కూడా రైతులకేమీ సహాయం చేసేది కాదు. అధవా రైతుల కెక్కడేనా ఆఫీ సులో అప్పు దొరికితే అప్పులో మూడు వంతులు గుమస్తాలే ఉంచుకొని పావలా వంతు మాత్రమే రైతుల కిస్తుండేవాళ్లు. మాడఁరి వ్యాపారస్తులు చాలామంది మదుపులేని ఆటగాళ్లే, ఎప్పుడూ ఇతరుల డబ్బుతోనే బొమ్మలాట లాడించటం వాళ్ల అలవాటు.

వ్రేళ్లకు రాళ్ల ఉంగరాలు, ముంజే తికి వాచీగొలుసు, గ్లాస్కోపంచ, చూసి అమాయక ప్రజలు వీళ్లను పెద్ద షావు కార్లనుకుంటారు. కానీ వీళ్ల ప్రాణాలన్నీ వీళ్లకు అప్పులిచ్చే అయ్యల చేతుల్లో ఉంటాయని వాళ్లకేం తెలుసు.


రఘునాథం వడ్డీ వ్యాపారం క్రమ క్రమంగా పెరిగింది. సునాయాసంగా వారం వారం వడ్డీక్రింద వందలవందల ధనం వసూలవుతుండేది. రాని పద్దులను వకీళ్ల చేతుల్లో పెట్టి దావాలు దాఖలు చేయించి, డిక్రీలుపొంది దమ్మిడీలతో సహా వసూలు చేస్తుండేవాడు. ఇలా రోజా రోజుకూ పెరిగిపోతున్న ధనాన్ని చూస్తున్న పిల్లలకు దానివిలువేం తెలుస్తుంది. తండ్రికి తెలుసో తెలియకో, చెప్పో చెప్పకో, రోజూ ఇంటినుంచి డబ్బు తీసి కెళ్లి తోటి పిల్లలతో జల్సాగా తిరుగు తుండేవాడు కొడుకు. స్కూలుకి వెళ్లటం ఎప్పుడో మానేశాడు. తన డబ్బు తన వడ్డీ లెక్కలు చూసుకుంటుండే రఘు నాథంకి విషయాల్లో జోక్యం కలుగజేసు కోటానికి అవకాశమే లేక పోయింది పాపం.

ఇక రఘునాథం భార్యకు తీరుబాటే లేదు. ప్రొద్దున్నే ముస్తాబయి, ఘుమ ఘుమలాడే సెంటు పూసుకొని వచ్చే పొయ్యే వ్యాపారస్తులలో కిలకిల పకపక నవ్వుతూ, వాళ్లు తెచ్చిస్తున్న మిఠాయి పొట్లాల్లు, ఖిళ్లీ కిళ్లీలు అందుకుం

సుఖానికీ, అందానికీ నూలు దుస్తులు

ఈ రోజుల్లో నూలు షర్టూ, నూలు పంట్లామూ హాయిగా ఉంటాయి (మనలో మన మాట: ఖర్చు తక్కువ కూడా!) నేటి యువకులు మెచ్చేవీ, నలుగురికీ నచ్చేవీ ఎన్నెన్నో రంగు లొచ్చాయి. టాటా టెక్స్టయిల్స్ డ్రిల్ బట్టలు, పాప్లిన్లు చూశారా?

ఆఫీసుకి వేసుకోడానికీ, బయట తొడుక్కో డానికీ టసూర్ గుడ్డలు, పాప్లిన్ బట్టలు-గళ్లలో ఉన్నాయి, చారల్లో దొరుకుతాయి. ఎమినెన్స్ హాల్‌మార్క్, స్ట్రాంగ్ హోల్డ్, తాష్కండ్ రకాల పాప్లిన్లలో నుంచి మీకు నచ్చింది ఎంచుకోండి.



TATA *Textiles*

ULKA TT-123 Tel.

టుండేది. భర్త లేని సమయాల్లో తనే కెష్ పెట్టె వద్ద కూర్చొనేది. పద్దుకు వచ్చిన నగలన్నీ పరీక్ష చెయ్యటం ఆమె పని. వయస్సు వచ్చిన పిల్లని కూడా పక్కని కూర్చో బెట్టుకొని బాతా ఖానీ చేస్తుంటే వర్తకులు బేరాలు మానేసి వాళ్లింట్లోనే ఉండిపోతుండేవారు ఒక్కొక్కప్పుడు తండ్రికొడుకుల్ని సినిమాకు పంపి వాళ్లొచ్చిన దాకా తల్లీ కూతుళ్లతో సరసాలాడుతూ కూర్చొనేవారు కొందరు పెంకి పెద్ద మనుషులు.

రఘునాథం చాలా అదృష్టవంతుడన్నారు అతని బంధువులు. చాలా తెలివిగల వాడనుకున్నారు ధనార్జన ప్రియులు. కాలక్రమాన రఘునాథం అందరిచేతా లక్షాధికారనిపించుకున్నాడు. మహారాణిపేటలో పెద్ద మేడకట్టేడు. మేడ క్రింద హాలులో తను తన ఇనపపెట్టె కానుకొని మంచం వేసుకొని పడుకునేవాడు. బ్రహ్మ తల్లక్రిందైనా ఆ స్థానం వదిలేవాడు కాడు. ఇక అతని భార్యా పిల్లలు ఎప్పుడూ మేడమీదే ఉండేవాళ్లు. పైన వాళ్లేమి చేస్తున్నారనే తలపే లేకుండా తనుండేవాడు. నిజానికి ఈ విషయాలన్నీ ఆలోచించటానికతనికి తీరుబడేదీ.

'వాడికిచ్చినదెంత? వీడి వద్ద నుంచి రావలసిందెంత? ఆ బాపతు వడ్డీ ఇంకా ఎంత వసూలు కావాలె. ఈ 'నోటు'కు ఎప్పుడు కాలదోషం పడుతుంది. ఆ బంగారం మంచిదో కాదో.' ఇవే అతని మనసులో ఎప్పుడూ ఆలోచనలు. పిల్లవాడు స్కూలుకెందుకు పోవటం లేదు, దానివల్ల నష్టమేమిటి, పిల్లకు పెళ్లి ఈడొచ్చింది — ఏదైనా సంబంధం చూడాలే — అనే గొడవలే ఆయనకు లేవు.

ఓసారి ఏదో బాకీ వసూలు కోసం రఘునాథం మరో ఊరెళ్లేడు. ఇదే సమయం కదా అని మారు తాళాలతో ఇనపపెట్టె తీసి వెయ్యి రూపాయలు పట్టుకొని కొడుకెక్కడికో పారిపోయాడు. రఘునాథం రాగానే సంగతి తెలుసుకొని చాలా చిరాకుపడ్డాడు. ఇంట్లో అందరినీ తిట్టేడు. పిల్లవాడు పారిపోయాడని కాదు — డబ్బు పోయిందని. 'ఎందుకలా చిరాకు పడటం, సరదా పడి వెళ్లేడు. నాలుగాళ్లా తిరిగి వాడే వస్తాడు' అని

లక్షాధికారి

భార్య నోరు చేసుకునేటప్పటికి చప్పబడ్డాడు. డబ్బు పోయిందంటే నలుగురూ మరీ చులకనగా చూస్తారు. అందుకని ఊరుకున్నాడు.

సంధ్య చీకటయింది వీధిలో ఎలక్ట్రిక్ లైటు వెలిగింది. క్రమంగా రాత్రియింది. రఘునాథం వీధి అరుగుమీద పడుకొని ఏదేదో సణుగుకుంటున్నాడు. ఎవరో మేడ మీద మెట్లెక్కుతున్నట్టు చప్పుడైంది. ముసుగు తియ్యకుండానే 'ఎవరదీ' అన్నాడు. ఎవ్వరూ పలుకలేదు. చప్పుడాగింది. రఘునాథం ముసుగు తీసి చూసాడు. ఎవరో మీది గదిలోకి దూరినట్లు అనుమానం వేసింది.

'అమ్మాయీ! ఎవరే అదీ!' అని పిలిచాడు.

'ఎవ్వరూ లేరు నాన్నగారూ...' అంది కూతురు గబగబ మెట్లు దిగివచ్చి. రఘునాథం మళ్లీ ముసుగు పెట్టుకున్నాడు. కానీ నిద్ర పట్టలేదు. మేడ మీదేవో శబ్దాలు వినబడుతున్నాయి. భార్య రెండవ ఆట సినిమా కెళ్లింది. తను లేచి పైకెళ్లి మేడమీద తలుపులు తడదామనుకున్నాడు. రెండడుగులు ముందుకు వేసేడు. మళ్లీ వెనక్కు తిరిగి వచ్చి పడుకున్నాడు. ఇంతలోకే సినిమా వదిలారు. భార్య వచ్చి చకచకా మెట్లెక్కి పైకి వెళ్లింది. తన పూచీ లేకుండా తల్లే పిల్లను మందలిస్తుందనుకున్నాడు. కానీ ఆ ముగ్గురూ కలసే నవ్వులాటల్లో మునిగిపోవటం తన కాశ్చర్యం కలిగించింది.

'అతడెవడో ఉంటాడు. వాళ్లిద్దరికీ అంత ఆనందం కలిగించేవాడు మరెవడో ఉంటాడు. అయితే ఆ పరపతిగాడే అయి ఉండాలి. అవును, మేడ మెట్లెక్కేటప్పుడు ఆ నడక, ఆ సెంటువాసన— వాడేనని అప్పుడే అనుమానం వేసింది ... వాడు మంచివాడు. బుద్ధిమంతుడు కూడాను. కులానికి కోమటి బిడ్డయినా మన యింట్లో మనిషిలాగే మసులుతాడు. వాడిని అనుమానించటం చాలా తప్పు. నిజానికి పరపతిగాడివల్లనే మన వ్యాపారం చాలా అభివృద్ధి పొందింది. వాడి ద్వారా పెట్టిన పద్దుల్లో ఒక్కటీ విడువడలేదు అన్నీ మనకే ఉండిపోయాయి. మన ఇంట్లో ఉన్న బంగారు నగల్లో సగానికి పైగా వాడివల్ల వచ్చినవే. ఇక అందరిలాగ కాక వాడు మాత్రం ఏ వారం వడ్డీ ఆ వారం యిచ్చేస్తాడు. అటువంటి వాడు మనకు ద్రోహం తలపెడతాడనుకోవటం వెర్రి. వాడితో జట్టీ పెట్టుకుంటే మన వ్యాపారం మట్టి కొట్టుకు పోతుంది ...... నేనెళ్లి వాళ్లనేమన్నా అన్నానంటే అల్లరవుతుంది. నలుగురూ వింటారు. నవ్వుతారు. అందువల్ల ఒక్క కాణీ కూడా నాకు లాభం ఉండదు. ఎవరికర్మ వాళ్లది' ......అని రఘునాథం నిర్ధారణ చేసుకొని మొలనున్న తాళాల గుత్తిమీద చేయి వేసుకొని హాయిగా నిద్రపోయాడు.

ధనం కూడుతున్నకొద్దీ భక్తి లక్షణాలు కూడా పెరుగుతుంటయి మనుషులకి. పట్టు పంచలు కట్టుకొని భోజనాలు చెయ్యటం, కొబ్బరికాయలు పట్టుకొని శివాలయాని కెళ్లటం, మెడలో తులసి పూసల మాల వేసుకోవటం, ముఖం మీద తెల్లని విభూతి చారలు పెట్టటం, చెవిలో మారేడు పత్రి దోపటం, ఇవన్నీ ఆ భక్తి లక్షణాలు. ఇంకా కొంచెం ఎక్కువ రేటు వడ్డీ పుచ్చుకునే వాళ్లు ఎప్పుడూ 'హాం! నమశ్శివాయ' అనో, 'రామచంద్ర ప్రభో' అనో అందరికీ వినబడేటట్లు బిగ్గరగా ఉండుండి, అరుస్తుంటారు. వీళ్లకింత భక్తి ఎందుకో అని మీరనుకోవచ్చు. వీళ్లందరూ భక్తిని తమ స్వార్థంకోసం వినియోగించుకుంటారు. అమాయక ప్రజలు వీళ్లను చూచి మోసపోయి సాలెపురుగు గూటిలో ఈగలు చిక్కుకున్నట్లు, చిక్కుకొని నశించిపోతుంటారు. రఘునాథం కూడా ప్రతి సోమవారం హటకేశ్వరాలయానికి పోవటం, వీధి అరుగు మీద కూర్చొని అందరూ చూసేటట్లు జపమాల త్రిప్పటం చేస్తుండేవాడు.

* * *

హఠాత్తుగా ఒకనాడు రఘునాథం కొడుకు ఒక పిల్లను వెంట బెట్టుకొని జట్కానుంచి దిగాడు. అమ్మాయి చదువుకున్నదని ఫేషన్ చెబుతోంది. ఆ వీధి వారందరూ మూగారు. అందరిలోనూ

"ఈ అమ్మాయిని నేను పెళ్ళి చేసుకున్నాను. ఈమె నా భార్య' అన్నాడు ధైర్యంగా కొడుకు. అందరికీ ఆశ్చర్యం కలిగింది.

రఘునాథం లోలోపున సంతోషించాడు, కానీ ఖర్చుకాకుండా కొడుకు పెళ్ళి చేసుకొచ్చాడని. కోడలి చక్కదనాన్ని చూసి మురిసిపోయింది రఘునాథం భార్య, 'వాళ్ళిద్దరు ఎంత సరదాగా ఉన్నారో చూడు నా ఖర్మం ఇలా కాలింది.' అని రుసరుసలాడించి కూతురు. ఇలా కొంత కాలం గడచింది. రఘునాథం కొడుకు, కోడలు — రోజూ షికార్లు తిరగటం, ప్రతి రోజూ సినిమాలు చూస్తుంటం, చూసే వాళ్ళకు విచారం కలిగించింది. రోజూ పదో పదిహేనో తండ్రిని అడగటం — ఇవ్వకపోతే దెబ్బలాడటం — ఇరుగు పొరుగువారు మూగటం జరిగేది. ఒకనాడు అడగంగనే డబ్బు ఇవ్వకపోతే కోపంలో తండ్రిని నూతిలో తోసేస్తానని మెడమీద చెయ్యి వేసి గెంటుకెళ్తుంటే పొరుగునున్న నమశ్శివాయ వచ్చి అడ్డుకున్నాడు.

ఒకనాడు రఘునాథం కోడలు క్రిస్టియను పిల్లని ఊళ్ళో పుకారు పుట్టింది. ఈ సంగతి శివరాత్రినాడు ఈశ్వరాలయంలో ఎవరో రఘునాథాన్ని ప్రశ్నించేరు వెంటనే ఇంటికి వచ్చి నానాతిట్లు తిట్టాడు రఘునాథం.


'ఈ కొంప పరువు మర్యాదలు తగలబెడుతున్నారు. ఈ తల్లీ పిల్లలు' అని రట్టుచేసేడు. పెద్ద — చిన్న అందరూ చేరేరు. రఘునాథం కొడుకుని ప్రశ్నించేడు. !

'అవును అది క్రిష్టియన్ పిల్లే. నా ఇష్టమయింది. మీకేం' అని గసిరేశాడు కొడుకు.

రఘునాథం కొడుకుని కొట్టబోయాడు. కోడలు అడ్డుకుంది. కోడల్ని తోసేశాడు రఘునాథం. ఇనపపెట్టెకు కొట్టుకొని ఆమె తలకు పెద్దదెబ్బ తగిలింది. కొడుకు వెర్రికలేస్తూ సునపం తీసుకొని తండ్రి మీదకి విసిరాడు. రఘునాథం గుండెలపై బడింది. సోలిపోయాడు. నెత్తురు కక్కాడు రఘునాథం. పోలీసులకి కబురందింది. అందరూ అరెష్టయ్యారు. రఘునాథాన్ని అతని కోడల్ని ఆస్పత్రిలో వేశారు. కేసు విచారణ అయింది. మేజిస్ట్రేటు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రఘునాథం 'నన్ను చంపి నా ధనాన్నపహరించాలనే ఉద్దేశంతో నా కొడుకు కోడలు కుట్ర పన్నార'ని వాంగ్మూలం ఇచ్చాడు. తండ్రిని కొట్టినందుకు కొడుకు కోడళ్ళ మీద, కోడలిని కొట్టినందుకు తండ్రి మీద పోలీసులు కేసు పెట్టేరు. విచారణ జరిగింది. కొడుక్కి ఆరుమాసాలు జైలు శిక్ష, తండ్రికి అయిదువందల రూపాయలు జరిమానా విధించింది కోర్టు. రఘునాథం జరిమానా కట్టి నెమ్మదిగా తల వంచుకొని కోర్టు బయటకు వచ్చాడు. ఎవ్వరూ తనని పలకరించలేదు. కాళ్ళు వణుకుతున్నాయి. తటపటలాడుతున్న కాళ్ళకి సహాయంగా కర్ర కూడా ఎవ్వరూ అందివ్వలేదు. నెమ్మదిగా నడుస్తూ ఇంటి కొచ్చాడు. చీకటి పడింది బాగా. వీధుల్లో ఎలక్ట్రిక్ లైట్లు వెలుగుతున్నాయి. గుమ్మంలో మెల్లగా కాలు పెట్టేడు రఘునాథం.

"ఏం మావయ్యా కులాసాగా వచ్చావా!" వెకిలిగా నవ్వుతూ పలకరించేడు పరపతి. వెనక్కు ముందుకు సారా నిషాలో ఊగుతూ — 'మనం ఈ ఇంటి అల్లుళ్ళం. ఇనప్పెట్టె తాళాలు మన చేతిలో ఉన్నాయి.' అన్నాడు గల గల తాళాలాడిస్తూ. మేడ మీదినుంచి రెండు స్త్రీ కంఠాలు పక పక నవ్వాయి. పెరట్లో చెట్టుమీద గుడ్లగూబ అరిచింది. వీధిలో ఎలక్ట్రిక్ దీపం సంతాప సూచకంగా కాబోలు ఆరిపోయింది.

నిలబడ్డపాటున కూలిపోయాడు గడపలోనే రఘునాథం. రఘునాథం నోటినుంచి రక్తం ప్రవహిస్తోంది. ప్రాణం గిజ గిజ కొట్టుకుంది. ఒళ్ళంతా వణికింది. రెండు కళ్ళూ తెరుచుకొని ప్రాణం పోయింది. శరీరం కర్ర కట్టింది. తెల్లవారింది. రఘునాథం శవం ఇంకా గుమ్మంలోనే పడి ఉంది. ఆ రోజు సాయంత్రం వరకూ అలాగే పడి ఉంది........●



స్వాతంత్ర్యం వచ్చాక భాషల పరిస్థితి

ఈ 20 వ శతాబ్ది తొలిపాదంలో, పాఠశాలల్లో మాతృభాషను విడిచి తక్కిన విషయాలు—లెక్కలు, చరిత్ర భూగోళం, సైన్సు మొదలైనవి ఇంగ్లీషులోనే బోధింపబడుతూ వుండేవి. మనకు స్వాతంత్ర్యం రావడానికి ముందే చాలా కాలం ముందుగానే అన్నీ మాతృభాషలోకూడా బోధించడం ప్రారంభమైనది. మాతృభాషలో బోధిస్తే విషయం సుగమం కాగలదనే అభిప్రాయమే దీనికి కారణం. మాతృభాషలో లెక్కలు మున్నగు వాటిని బోధించడానికి అవకాశం లేనప్పుడు ఆంగ్ల భాషలోనే వాటిని బోధించడం జరిగేది. అలా అయినా, విద్యార్థులు కష్టపడి, విషయాన్ని బోధపరచుకున్నందున ఇంగ్లీషులోనే సమాధానాలు వ్రాయడం, పరీక్షలలో కృతార్థులు కావడం శ్రమ అనిపించేది కాదు.

మాతృభాషలో విద్యాబోధ చేసినట్లయితే ఆయా విషయాలు సులభంగా బోధపడడమే కాకుండా, మాతృభాషలోకూడా చక్కని ప్రవేశం కలుగుతుందని కొందరు అనుకోవచ్చు. కాని, భాషలో ప్రవేశానికీ, మాతృభాషలో ఇతర విషయాలు బోధించడానికీ సంబంధం ఎక్కువగా లేదు. ఆయా విషయాలను బోధించేవారు విషయానికే ప్రాధాన్యం యిస్తారు. వారికి భాష సరిగా ఉన్నా లేకున్నా బాధ లేదు. అందువల్లనే విద్యార్థులు వ్రాసే సమాధానాల్లో వాక్యాలు సరిగా లేకపోయినా—విషయం ఉంటే పూర్తిమార్కులు ఇవ్వడం జరుగుతూనే ఉంటుంది. అందువల్ల మాతృభాషలో విద్యను బోధించడంవల్ల భాషలో చక్కని జ్ఞానం కలుగుతుందని అనుకోవడం భ్రాంతి మాత్రమే! అనుభవజ్ఞులకు ఈ విషయం కొత్తకాదు. మాతృభాషలో చక్కని పరిజ్ఞానం కలగవలనంటే పాఠ్యప్రణాళిక దానికి అనుగుణంగా ఉండడం ముఖ్యం.

స్వాతంత్ర్యం లభించిన తర్వాత భారతీయ భాషలకు ప్రాధాన్యం ఇవ్వవలెనని, ఆంగ్లభాషా ప్రాముఖ్యం క్రమక్రమంగా తగ్గించి—కొన్నాళ్లకు తర్వాత దాని రాజకీయ ప్రాధాన్యం తొలగించి వెయ్యాలని నాయకులు సంకల్పించారు. చర్చలు జరిగినపిదప—పదిహేనేళ్లపాటు ఆంగ్లభాషను—అదిఉన్న స్థానం నుంచి కదపకూడదని, ఆ తర్వాత పునర్విమర్శించి, ఒక నిర్ణయం చెయ్యాలని నిశ్చయించ బడింది. పదిహేనేళ్ల గడువు తీరిన తర్వాత ఈ భాషాసమస్య తిరిగి రేకెత్తింది. ఉత్తర ప్రాంతీయులు ఇంగ్లీషును తీసివేసి దానికి ప్రత్యామ్నాయంగా హిందీనే రాజకీయభాషగా నిర్ణయించాలని పట్టుపట్టడంతో—దాక్షిణాత్యులు దాన్ని తీవ్రంగా ప్రతిఘటించారు. మద్రాసు రాష్ట్రంలో హిందీ వ్యతిరేకోద్యమం బయలుదేరి అపార ధననష్టానికీ, ప్రాణనష్టానికీ దారితీసింది. ఈ ఉద్యమాల ప్రభావం దేశం మొత్తంమీద కాంగ్రెసు వ్యతిరేకభావాన్ని విస్తరింపజేసింది.

రాష్ట్రాలలో ప్రభుత్వాలు మారడంతో భాషల పరిస్థితులూ మారిపోసాగాయి. ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్లే ప్రతిభాశాలురకు ఆంగ్లభాష ఎంతో ముఖ్యమైనదయినా — విద్యావేత్తలూ, నిపుణులూ ఆంగ్ల ప్రాధాన్యాన్ని ఉద్ఘోషిస్తున్నా—కొన్ని విశ్వ విద్యాలయాలు ప్రాంతీయ భాషల్లో కళాశాలా విద్యను ప్రారంభించాయి. ప్రజలు ఆ పద్ధతిపట్ల ఆదరం చూపకపోయినా — విద్యార్థులకు ఉచితవేతన ప్రదానం మొదలైన సౌకర్యాలను కల్పించి ప్రోత్సాహమిస్తున్నాయి. దీనివల్ల విద్యాప్రమాణం క్షీణదశకు వస్తున్న విషయం అధికారుల దృష్టికి రాలేదు.

ఇది ఇలా ఉండగా — మద్రాసు రాష్ట్రంలో—అంటే ఇప్పటి తమిళనాడు రాష్ట్రంలో పాఠశాలల్లో హిందీ భాషాభ్యాసానికి స్వస్తి చెప్పబడింది. 'నహేంద్రతక్షకాయస్వాహా' అన్నరీతిని దానితోపాటు సంస్కృత బోధనకూడా మాయమయింది. ఆ భాషలను బోధించే విద్వాంసులు ఎలిమెంటరీ—హయ్యర్ ఎలిమెంటరీ స్కూళ్లకుపోయి విషయాంతరాలను బోధించవలసివస్తూ ఉన్నది. అధికంగా మరొకభాషను నేర్చుకోవడం తప్పని భావించడంలో ఔచిత్యమేమిటో గోచరించ లేదు.

ఈ వ్యవహారతానికి రాజకీయ భాష ఒక్కటే ఉండడం ఉచితమైనదే కావచ్చు. బహు ప్రాంతాలవారికి హిందీభాష తెలిసి ఉన్నా—దానికి ప్రస్తుతంలో రాజకీయ భాషగా—(ఆంగ్లభాషను తోసివేసి) ఉండే స్తోమత లేదు. దానికి కొన్ని దశాబ్దులు పట్టవచ్చును. హిందీకంటే కూడా ఆంగ్లభాష భారతదేశంలో బహుళ ప్రచారంలో ఉంటున్నది. దాన్ని ఎరిగి ఉన్నవారిసంఖ్య అధికం. వ్యవహారాదులకు ఎంతో అనుకూలమైనది. ఏ దేశంలోనయినా ఉన్నత-విద్యకు అదే ఆధారం. ప్రపంచంలోని ఏ ప్రాంతానికి వెళ్ళినా—ఆంగ్లభాష తెలిసి వుంటేనే అక్కడి వ్యవహారాలు చక్కబెట్టుకోవడం, అక్కడి వారి స్నేహం సంపాదించడం జరుగుతుంది. అందువల్ల ఆయా ప్రాంతీయులు తమ ప్రాంతీయ భాషతోపాటు ఆంగ్లభాషకు ప్రాధాన్యమివ్వడం అవసరం.

ఈ జాతీయ భాషోద్యమంతోపాటు మరొక విషయం కూడా కొందరు ప్రతిభావంతుల ఆలోచనలలో చోటు చేసుకున్నది. అది సామాన్య లిపి! మన దేశంలో ఎక్కువ ప్రచారంలో ఉన్న భాషలన్నిటికీ ప్రత్యేకమైన లిపులు ఉన్నాయి. హిందీ, మహారాష్ట్ర భాషలకు దేవనాగరి లిపి వాడబడుతుంది. ఒక భాష తెలిసినవారు మరొక భాషను చదవడానికి అనుకూలంగా—ఏదో ఒక్క లిపినే దేశవ్యాప్తంగా వాడడం మేలని ఆ పరిశీల

కుల భావన. ఆ సామాన్య లిపిగా ఉండ వలసినది ఇప్పుడు హిందీకి వాడబడే దేవ నాగరి లిపియా, లేక—ఇంగ్లీషు భాషకు వాడే రోమన్ లిపియా అనే భేదాభి ప్రాయాలు కూడా బయల్దేరాయి. ఒక లిపికి అలవాటు పడినవారు మరొక లిపిలో భాషాంతరగ్రంథాలను సులభంగా చదవ గలిగే స్థితి రావడానికి దశాబ్దాలు కాదు — శతాబ్దాలే పట్టవచ్చును. ఇప్పుడు కొన్ని ఆంగ్ల గ్రంథాలలో ఉదాహరణ లుగా ఇయ్యబడే సంస్కృత శ్లోకాలు మొదలైనవి రోమన్ లిపిలోనే ముద్రింప బడడం జరుగుతున్నది. వాటిని తప్పులు లేకుండా చదవడం — వాటిని ఇదివరలో కంఠస్థం చేసిన వారికి మాత్రమే సాధ్య మవుతుంది. ఎన్నో చర్చలు జరిగిన పిదప దేశ భాషలన్నిటికీ సామాన్య లిపి యిప్పట్లో సాధ్యం కాదని తెలుసుకుని, ఆ సంకల్పం విరమించబడినట్లు తోస్తున్నది.

సామాన్య లిపి సంగతి అలా ఉంచి— తెలుగు లిపి సంగతే ఆలోచిద్దాం. ఇంగ్లీషు. తమిళులవలె మన అక్షరాలు — ద్విత్వ, సంయుక్తాదులు ఒకదాని ప్రక్క ఒకటి చేరక—అక్షరంకింద అక్షరం చేరుతాయి. అందువల్ల టైపు చెయ్యడానికీ, అచ్చు కూర్చడానికీ చాలా శ్రమ, ఎక్కువ కాలం కూడా పడుతుంది. ఆంధ్రలిపి సంస్కరణం గురించి కొన్ని దశాబ్దాలుగా పరిశీలనలు జరుగుతున్నాయి. తెలుగు— కన్నడాలకు ఒకే లిపి ఉంటే మేలనే ఆలోచనకూడా కొందరు భాషావేత్తలు సూచించారు. కాని యిప్పటివరకూ ఎట్టి నిర్ణయమూ జరగలేదు. ఆ సంస్కరణ సంగతి అలా ఉంచి, ఉన్న లిపినే సౌక ర్యంగా ఉపయోగించుకోవడం మేలని కొందరి ఆశయం. అందుకనే కొందరు ముద్రణలో 'రాష్ట్రం' అనేదాన్ని 'రాష్ట్రటం' అనీ. 'వక్త్రం'ను 'వక్త్రం' అనీ 'తాదాత్మ్యం'ను 'తాదాత్మ్యం' అనీ—యీ విధంగా వాడుతున్నారు. ఇది కొంత సౌకర్యాన్ని కూర్చే సంస్కరణే! ద్విత్వాల సంగతి యెలాగున్నా, రెండిటి కంటె ఎక్కువ హల్లులు కూడినచోట యీ విధంగా వ్రాయడం ఉచితమైనదే.

లిపి సంస్కరణకు కొంతకాలం పట్ట వచ్చు. భాషాసమస్య ఇప్పుడు పరిష్క రించుకోవలసినది. ఆంగ్లభాష దేశ భాషాభివృద్ధికి ప్రతిబంధకం కాదు. దేశ భాషలో పాఠాలు బోధింపబడే తరగతు లను విడిచి ఇంగ్లీషులో వాటిని బోధించే తరగతులకే తమ పిల్లలను పంపడానికి కుతూహలపడేవారి సంఖ్యే ఎక్కువ. దేశభాషా ప్రచారానికి కంకణం కట్టుకున్న నాయకులూ, అధికారులూ తమ బిడ్డలను ఇంగ్లీషుమీడియం తరగతులలోనే చేరుస్తూ వున్న సంగతి అందరూ ఎరి గినదే! హిందీకి భారత భాషగా నిలిచే పరిస్థితి ఏర్పడేవరకూ ఆంగ్లభాషనే భారత ప్రభుత్వభాషగా సమ్మతించడం అవసరం. అప్పుడే వివిధ ప్రాంతాల వారికి ఐకమత్యం ఏర్పడుతుంది. అలా జరిగినప్పుడు భాషాద్వేషం క్షీణించి, సంస్కృతమూ, హిందీకూడా—తమిళ నాడులో—ఇతర ప్రాంతాలలో వలెనే తిరిగి పాఠశాలల్లో ప్రవేశించడానికి అవకాశం వుంటుంది.

—ఆంగీరస

డాక్టరు కబుర్లు

సూదిపోడుపు చికిత్స

చైనాలో అనాదిగా ఒక రకం వైద్యచికిత్స వాడుకలో ఉంది. ఇది విచిత్ర మయినది! బాధగా ఉన్నచోట ఒక ఇంజక్షన్ సూదిని 10-15 సార్లుపొడవటమే. ముందు మత్తు మందుతో బాధగా ఉన్న చోటిని మొద్దుబారి పోయేట్లు చేసి తర్వాత ఖాళీగా ఉండే ఇంజక్షన్ సూదితో అక్కడ పొడుస్తారు.

ఈ పద్ధతిని ఇప్పుడు ఆధునిక వైద్యులు వాడుతున్నారు. చాలా కాలంగా 'పచ్చిగా' ఉంటున్న చోటుమీద (ఇంకే రకమయిన చికిత్సా పనిచెయ్యక పోయినట్లయితే) సూది పెట్టి పొడుస్తారు.


ఇది ఎలాగ పని చేస్తుంది? మొద్దు దెబ్బ తగిలితే రక్తస్రావం ఉంటుంది కాని రక్తం బయటికి కారకపోతే అక్కడే పేరుకు పోయి వాపువస్తుంది, వాపువల్ల నరాలు బాధని తెలుపుతాయి.



4.

సూది పొడుపు ద్వారా రక్తం బయటికి వచ్చేసే అవకాశం ఉంటుంది. వాపు తగ్గుతుంది. బాధకూడా పోతుంది

(కాపీరయిటు)



జరిగిన కథ

అనూరాధ తల్లి అన్నపూర్ణమ్మ. తమ్ముడు రాజా. అన్నపూర్ణమ్మ కన్నబిడ్డల చదువుకోసం ఎంతో కష్టపడుతూవుంటుంది. ఒకనాడు అనూరాధ డాన్సు చూచి బహుమతినీయడానికి ఆగంతుకుడుగా వచ్చి డా. హరికృష్ణ పరిచయమవుతాడు. ఇంతలో మద్రాసులో ఒక నాటక సమాజం వారి పిలుపుతో నాట్యప్రదర్శన ఇవ్వటానికి మద్రాసు బయలుదేరుతుంది. స్టేషనులో హరికృష్ణ కలుసుకు. మద్రాసుకు ఆమెను తీసుకెళ్ళాడు. హరికృష్ణ ఆమెని ఆకర్షించాడు. శారద గురించి తెలుసుకోవాలని ఆమెకి ఆసక్తి కలిగింది. శారదకీ తనకీ వున్న సంబంధాన్ని ఉత్తరం ద్వారా ఆమెకి తెలియపర్చాడు హరికృష్ణ.

5

శారద నా జీవితాన వెలుగు పండించుతుందని రంగు రంగుల బంగారు కలలు గన్నాను.

చెల్లాయి చుట్టూరా మల్లెల పరిమళాల్ని జల్లుతుందని మురిసిపోయాను. నవ్వుల పువ్వులు రువ్వుతూ, వెన్నెలలా, నా బ్రతుకున వెలుగులు విరజిమ్ముతూ, మనసు ఝల్లుమన, మధురోహలు ఘల్లుమన, ఆనందాను రాగాలతో విందు చేస్తుందని వూహల వూయలలో వూగుతూ పరవశించి పోయాను.

శుభలేఖలుకూడా అచ్చువేయించబడ్డాయి. శారదతో మరోమలుపు తిరగబోతోందనుకున్నాను. వలపుతో దాగిన మలుపులు తెలియని నా హృది మధువు సేవించినట్లు సోలిపోయింది.

అల్లుకున్న బంగారుకలలు రూపుదాల్చబోతూన్న మధురక్షణాలవి. నాలుగు రోజులే వుంది వివాహానికి గడువు. కానీ నాలుగు యుగాలనిపించింది నాకు. నవవధువులా అలంకరించుకున్న శారదను ఈ హరికృష్ణ ప్రక్కన వూహించుకుని మైమరచి పోయాను.

నా బ్రతుకున పన్నీరు కురుస్తుందనుకున్నాను. పున్నమి వెన్నెలే అవుతుంది నా జీవితం అని వూహల పల్లకిలో తూలిపోయాను. ఆమె మనసున మనసునై కలలు గందామనుకున్నాను. అనురాగ వీణియపై అందాల కృష్ణుడనై, ప్రణయ గీతాల నెన్నింటినో పాడుకుందామనుకున్నాను.

ఆ కన్నుల వెలిగే కాంతి నేనై, ఆ మనసున మలచిన మందిరాన వెలసిన మధురమూర్తిని నేనై వెలిగిపోవాలని అనుకున్నాను.

ఆశలతో అందంగా అనురాగం నిండిన మేడ కట్టుకున్నాను. వెన్నెలలో కూర్చుని తిన్నగా పాడుకుంటున్నాను ...

శారద వచ్చింది దేవకన్యలా. ఎదురువెళ్ళి మల్లెల్ని దోసిటలో పోశాను. కనులెత్తిచూసి నవ్వుతుందనుకున్నాను ఊహూ! నవ్వలేదు సరిగదా! కనీసం కనుబొమ కూడా కదిలించలేదు.

'కూర్చో శారదా!' అన్నాను. మౌనంగా కూర్చుంది. ఎందుకిపుడు వచ్చావని ప్రశ్నించాను. మాట్లాడలేదు. మళ్ళీ అడిగాను. నిట్టూర్చింది పెద్దగా.

'నన్ను క్షమించమని అడగను. కానీ నమ్మించి పారిపోతున్న ఈ శారదను మాత్రం మరిచిపొమ్మని వేడుకుంటున్నాను' అన్నది.

నా కది కలలా వుంది. నేనేం వింటున్నానో తెలియకుండా పోయింది. వెర్రివాడిలా పెద్దగా అరిచాను. 'ఏమిటి? శారదా! నువ్వంటున్నది', అని.

'నాకు పెళ్ళయింది?' అన్నది. నా పైన పిడుగుపడింది.

'పెళ్ళి! ఎపుడయింది? ఎవరా అదృష్టవంతుడు? మరి నన్నెందుకిలా మభ్యపెట్టావు శారదా! వినోదం చూడాలనుకున్నావా?' అన్నాను కోపంగా.

'ఎన్ని అన్నా భరించాలను బావా! నాకు తెలియదీ సంగతి నాటకం అని దూషించుతావు నువ్వు! కానీ నిజమే! నిన్ననే వచ్చారు అమ్మా, నాన్నా.

మీ మామయ్య అమ్మా వాళ్ళతో ఏవో అబద్ధాలుచెప్పి మన వివాహాన్ని ఒరగనీయడేమో నన్న భయంతో మావా

శ్వరికీ తెలియపరచలేదీ సంగతి నేను. కాని నువ్వు శుభలేఖలు అచ్చువేయించావు.

శకునిలా వెళ్ళాడు మీ మామయ్య. వెంటనే వచ్చారు నాన్న, అమ్మనుకూడా తీసికొని. కూడా మరో యువకుడు వున్నాడు. అతని పేరు సతీశ్‌బాబు. అమెరికాలో డాక్టరేటు పుచ్చుకుని వచ్చాడట. అతనికీ నాకూ చిన్నతనంలోనె వివాహం జరిగించన్నారు నాన్నగారు

అమ్మకు నాకు ఆ రేళ్ళ వయసులో జబ్బు చేసిందట. బ్రతకనన్న భయంతో సతీశ్‌బాబుతో ఆ వయస్సులోనే పెళ్ళి జరిపించి వేయమని కోరిందట. నాన్న గారా కోరికను నిరాకరించలేక పోయారు. అమ్మ తర్వాత భగవంతుడి దయవల్ల కోలుకుంది. కానీ అప్పటికి ఆర్థికంగా బీదస్థితిలోవున్న సతీశుని నాన్నగారు పదివేలిమ్మని అడిగారట. అప్పటికే రాజకీయాలు మా కుటుంబాలమధ్య చిచ్చు పెడుతూన్నాయి. ఆ కోపంలో నాన్న చిల్లిగవ్వకూడా యివ్వనన్నారు. అయితే శారద మా యింటిగడప త్రొక్కదని బెదిరించారాయన. అసలు రానే రాదన్నారు నాన్న. పేదరికంతో చితికిపోయిన ఆ కుటుంబం పరువుకోసం బొంబాయిలో ఏదో చిన్నఆసరా చూసుకుని వెళ్ళిపోయింది. వెళ్ళేవో క్రూరమైన పనిచేశారు సతీశుని తండ్రిగారు. నన్ను రహస్యంగా పిలిచి మెడలోవున్న మంగళసూత్రాన్ని తీసుకున్నారు. ఆటల్లోపడి మరిచిపోయిన నేను నాన్నగారి కాసంగతి చెప్పేసరికి వాళ్ళు బొంబాయి వెళ్ళిపోయారు.

'పోని! పీడవదిలింది! నా తల్లికి పెళ్ళికాలేదనుకుంటాను అన్నారు నాన్న ఆగ్రహంతో, అలాగే పెంచారు నన్ను. కానీ సతీశబాబు వచ్చారు. మాట తప్ప లేక పోయారు అమ్మా నాన్న. అందుకే అతడిని కూడా వెంటదీసుకుని వచ్చారు. ఇపుడేం చేయమంటావు బావా!' అంది దుఃఖాన్ని దిగ మింగుతూ.

వింటున్నావా, అనూ! కలలు కరిగి పోయాయి. పున్నమి వెన్నెలలో కారు మేఘాలు కటిక చీకటిని గుమ్మరించాయి.

మనస్సు చిక్కబట్టుకుని 'వెళ్ళు! శారదా! హరికృష్ణ అన్న మనిషే లేడనుకో! నీ జీవితం ఆనందంతో గడచిపోవాలని ప్రార్థిస్తున్నాను' అన్నాను.

అంతకన్నా ఏమని దీవించగలను? అంతే! అవే నా బ్రతుకున తిరిగి అంధకారాన్ని నింపిన మరపురాని క్షణాలు — అందుకే శారదను మరిచిపోలేను. కానీ ఆ అనురాగమయి నా మూలాన నరకాన్ని సృష్టించుకుంటుందేమోనన్న భయంతో దూరంగా జరిగి వచ్చేశాను. కావాలనే కబురంపిరా వెళ్ళనేనాడు.

నిన్ను తనకు చూపించాలన్న వింత కోరిక కలిగింది నాలో. అందుకే వెళ్ళానా రోజున

శారద దేవతే! కానీ ఆ దేవతను ఆరాధించడానికి అర్హత లేదు నాకు. అందుకే యిలా శపించాడు నన్ను భగవంతుడు. అందుకే నేనిక ఏ మనిషితోనూ ఆత్మీయతను పెంచుకోలేదప్పటినుంచి. అనురాగాన్ని పంచలే దెవరికీ.

కానీ నిన్నుచూసిన తర్వాత నాలో వింతైన సంచలనం చెలరేగింది. నీతో అంతా చెప్పుకోవాలని ఆతురతతో వూగిపోయానిన్నాళ్ళూ, ఎందుకో నాకే తెలియదు అనూరాధా! నిన్ను కాదని, చూడ గూడదనుకుని వెళ్ళి పోదామనుకున్నాను.



కాని మనస్సు నా మాట వినలేదు.

ఈ హరికృష్ణ ఎవరినుంచీ ఏమీ ఆశించడిక. కానీ నీ ముందే ఆ సృష్టిలో తీయనైన స్నేహాన్ని అందించమని చేయి జాస్తున్నాను. కాదనకు అనూ! ఈ మాత్రపు కోరికను నిరాకరించలేదని అడుగుతున్నాను.

ఏం? మాట్లాడవేమిటి? మౌనం దాల్చావా? నువ్వుకూడా!

అపార్థం జేసికోకు అనూ! అంతా విప్పి చెప్పాను. నీరజ నిన్నోసారి చూడాలంటోంది. రాగలవా? నీ జవాబుకోసం నిరీక్షించుతుంటానని మరోసారి చెప్తూ

జాబు రాకపోతే నేనే వస్తాను. మరి ఎదురు చూడనా?

వస్తాను మరి—

స్నేహితుడు—

'హరికృష్ణ.

అనూరాధ గుండెలు దడదడలాడాయి. ఆ చివరిమాటలు చదవగానే. అతనితో పరిచయం కలిగినందు కెంతగానో నిందించుకుంది తనను తానే. కానీ మనస్సున ఆ యువకునిపై సానుభూతి అలలా లేస్తోంది. నీరజ దీనంగా 'రావా' అని అర్థిస్తోంది. శారద, మాట యివ్వగూడదా అంటోంది.

ఆలోచనలకి అవధులే లేకుండా పోయాయి. కవరు మడిచి తలగడ క్రింద వుంచింది. తల్లికి చెప్పాలనుకుంది. కానీ ఏం వుంది దానిలో చెప్పడానికి? స్నేహమేగా అతడు కావాలన్నది. దానికే యింత భయం ఎందు కనుకుంది. అతని జీవితాన దొర్లిన శాపాన్ని చెప్పింది తల్లికి. శారద గురించి కూడా చెప్పింది. కానీ అతడు తన స్నేహాన్ని కోరిన సంగతి మాత్రం చెప్పలేక పోయింది.

జవాబు ఏమని వ్రాయాలో తోచకుండా పోయిందామెకు. ఏదో ఒకటి వ్రాయాలనుకున్నా రోజున. 'క్షమించండి ఒకరికి స్నేహాన్ని పంచగల ఆత్మసౌందర్యం లేదు నాలో.' అని వ్రాసింది చివరలో రాలేనని వ్రాస్తూ.

కానీ అతడి హృదయాన్ని అశాంతితో వూపివేస్తున్నానేమో పాపం! అని జాలి పడింది. 'నా అంతస్తుకిదే తగినమార్గం' అని సరిపెట్టుకొంది. అయినా మనసు అన్యాయమని గోలపెడుతూనే వుంది అనుక్షణం—

నోట్సు (స్పెషల్) కోసమని కాలేజికి వెళ్ళింది. సెలవుల్లో కూడా కొన్నాళ్ళు క్లాసులు తీసికోమన్నది ప్రిన్సిపాల్.

కాలేజికి వెళ్ళగానే 'ఫ్యూన్', చేతి కిచ్చింది పోస్టు చేయమని. ఫ్యూను అలాగేనని తీసికొని వెళ్ళగానే క్లాసు రూమ్‌కేసి వెళ్ళబోతూండగా ఎవరో పిలిచి నట్లు వినిపించి ఆగి పోయింది. వెనుదిరిగి చూసింది. అంతే! అచ్చెరువే అయ్యిందామె.

నోట మాటే రాలేదెంత సేపటికీ— బొమ్మలా నిల్చుంచి పోయింది. ఎదుట వున్నది 'హరికృష్ణలా అగుపించడం లేదామెకు. తాను చేసిన దానికి శిక్షించడానికి వచ్చిన న్యాయమూర్తిలా నిల్చున్నాడతడు.

'విజిటర్స్ రూమ్‌లో వుంటాను. ప్రిన్సిపాల్ నడిగి వస్తావుగా!' అంటూ వెళ్ళి పోయాడుతడు. అందరూ తనకేసి చూస్తున్నారేమోనన్న వూహ రాగనే వెంటనే ప్రిన్సిపాల్ నడిగి వచ్చేసింది. అతడిని దులిపి వేయాలన్నంత ఆగ్రహంతో లోన అడుగు పెట్టింది. కానీ విభ్రాంత అయ్యింది.

శారద కూడా వుంది అక్కడే! నమస్కారం చేసింది ఆశ్చర్యాన్నుంచి తేరుకుని.

'కామ్మా! అనూ! కోపం రాలేదుగదా! ఇలా చెప్పకుండా వచ్చినందుకు' అన్నది శారద అనూరాధను కూర్చోమని చెప్పి.

'ఉహూ! కోపం ఎందుకు! అక్కయ్యను చూడాలని ఏ చెల్లెలనుకోదు?'

'మరి...బావో!' అన్నది శారద పరిహాసంగా.


'ఆ సంగతి మీకే తెలియాలి!' ఏ భావమూ ధ్వనించలేని స్వరాన.

హరికృష్ణతోపాటు శారద ఎందుకు వచ్చిందో అనూహ్యంగా మిగిలి పోయిందామెకు. వాళ్ళను యింటికి ఆహ్వానించాలో, లేక ఏం చేయాలో అర్థం కుండ పోయింది.

చివరికి రమ్మనే ఆహ్వానించింది. అన్నపూర్ణమ్మగారెంతో సంతోషించారు శారదను చూసి. హరికృష్ణ సంగతి తెలిసికొని జాలిపడిందామె హృదయం.

రాజా, హరికిష్ణతో కలిసి బజారుకు వెళ్ళాడు. శారద తనకో స్నేహితురాలి పెళ్ళికి పిలుపు రావడం వలన ఏలూరు రాగలిగానని చెప్పింది.

ఆ సాయంత్రం రాజా, హరికృష్ణ కలిసి సినిమా చూడబోయారు. శారదా, అనూరాధలను కూడా రమ్మన్నాడు హరి



క్రిష్ణ... కాని అనూరాధే రాలేనని తప్పించుకుంది.

పెరట్లో చాప పరచుకుని కూర్చున్నారిద్దరూ. హరికృష్ణకి తాను వ్రాసిన జవాబు గురించి చెప్పాలనుకుంది అనూరాధ. కాని ఎలా ఆరంభించాలో తోచకుండా పోయింది. సినిమా నుంచి రాగానే రాజు నిద్రపోయాడు. హరికృష్ణ భోజనం చేసి సిగరెట్ వెలిగించాడు. శారద అంతకుముందే నిదురపోయింది.

అన్నపూర్ణమ్మగారికి పగలంతా పని చేయడం ...లాన మెలకువే రాలేదు. అనూరాధే లేచి వెళ్ళి వడ్డించింది. అతని కెంతో సంతోషంగా వుంది.

మంచినీళ్లు కూడా అతని గదిలో వుంచి రాబోతూండగా అన్నాడు హరిక్రిష్ణ —

'జవాబు వ్రాయగూడదనుకున్నావా అనూరాధా! సెలవు నిన్ను తప్పకుండా తీసుకుని రమ్మంది. శారద పెళ్ళికి వెళ్ళిరాగానే వెళ్దాం!'

క్షణమాత్రం మౌనం వహించిందామె.

'సెలవిలో అమ్మ ఆరోగ్యం సరిగా వుండదు. ఎక్కడికి రావడానికి వీలుపడదేమో!' ఆ కంఠాన ధ్వనించిన అయిష్టతను గమనించాడతను.

'ఊహూ! నేను నమ్మను అనూ! అమ్మగారిని ఎప్పుడో అడిగానుగా! వెళ్లమన్నారు!'

ఆశ్చర్యపడిందామె. తల్లి నుంచి కూడా అప్పటికే అనుజ్ఞ తీసికొన్నాడుకు. స్నేహితురాలి వివాహం పూర్తి కాగానే శారద ప్రయాణం కట్టింది. అన్నపూర్ణమ్మగారు శారద నుదుట కుంకుమ వుంచి ఓ జాకెట్ ఆమెకి అందించింది.

'ఇంతకన్నా ఎక్కువగా సత్కరించలేదమ్మాయీ ఏమీ అనుకోకు!' అన్నది.

'చల్లని నీ అనురాగం చాలమ్మా నాకు! కానుకలు కావాలని ఏనాడూ కోరలేను. చెల్లాయికి నాకు భేదం మాత్రం సృష్టించవద్దని కోరుతున్నాను. అదొక్కటే నమ్మా నా ప్రగాఢ వాంఛ.' అన్నది శారద.

'స్నేహాన్ని మించిన మధురానుబంధం మరొకటి లేదమ్మా! ఆ బంధం మీ అక్కచెల్లెళ్ల మధ్య కలకాలం కాపురం వుండాలనే దీవించుతున్నాను తల్లీ!'

రాజు కూడా ప్రయాణమయ్యేసరికి విసుపోయింది అనూరాధ. 'శారదక్కయ్య హరికృష్ణ పంపించమని పట్టుబట్టారు అనూ! వాడికీ సరదాగా వుంది! రానివ్వు!'

ఆరాధన

అన్నారు అన్నపూర్ణమ్మగారు.

'మరి నువ్వు ఒక్కదానివే వుండ గలవా? అమ్మా!' అన్నది అనూరాధ.

'ప్రక్కయింట్లో మనుషులున్నారుగా! పిచ్చితల్లీ! నీకా బెంగ వద్దిక. ఈ సెలవుల్లో నన్నా కొన్నాళ్లు సరదాగా తిరిగి రామ్మా! నాన్నగారుంటే...ఆ...ఏం లేదులే — పద ... బండికి టైమయినట్లుంది.' అంటూ దుఃఖాన్ని దిగ్రమింగి మాట మార్చివేసిందా అనురాగమయి.

తల్లినీ మందుటెండల్లో ఏపనీ చేయవద్దని కోరింది అనూరాధ. విస్తళ్లు కుట్టడం మానమని అడిగింది. వెళ్ళగానే జాబు వ్రాస్తానని చెప్పింది. పరీక్షలు తెలియగానే తెలియబరచ మన్నదామె.

వెళ్ళేముందు హరికృష్ణ నమస్కరించాడామెకు. అతని వినయానికామె ముగ్ధురాలయ్యింది. అతనిలోని స్నేహశీలత నెంతో మెచ్చుకొంది. శారద వెళ్లి వస్తానమ్మా! అనూరాధ రావడం ఆలస్యమౌతుందేమో! గాభరా పడవద్దు! అని చెప్పింది.

* * *

మద్రాసు వెళ్ళగానే రాజు ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. హరికృష్ణ వరుసగా నాలుగురోజులు స్వయంగా కారు నడుపుతూ అతనికి మద్రాసులోని వింత లన్నింటినీ చూపించాడు. ఇంటికి వచ్చే సరికి అనూరాధ వంట ముగించి యిద్దరి కోసం ఎదురు చూస్తూండేది.

భోజనం పూర్తికాగానే రాజు ఏ పార్కుకో, సినిమాకో బయలుదేరేవాడు. అనూరాధ పర్సులోనుంచి ఒక్క పైసా కూడా తీయనీయలేదు హరికృష్ణ.

'అతిథుల్ని మర్యాదగా చూడడం యీ డాక్టరికి తెలుసు అనూ!' అంటూ మృదువుగా మందలించేవాడు.

అనూరాధ పెదవి కదల్చలేక పోయేదా పైన. ఆ రోజున రాజు సినిమాకు వెళ్ళాడు. అంతక్రితమే శారదా సతీశ్‌లు వచ్చివెళ్ళారు. వాళ్ళకు తానే స్వయంగా మైసూర్‌పాక్ చేసి వడ్డించింది అనూరాధ. హరికృష్ణ ఎంతో కమ్మగా వుందని ప్రశంసించాడు. శారదకూడా అంగీకరించింది.

నీరజను చూడ్డానికి మరునాడు వెళ్దామన్నది అనూరాధ. రాజుకూడా బయలుదేరాడు. శారద ఆ రోజున హాస్పిటల్లో వో ఆపరేషను కేసు వుండడం మూలాన రాలేనంది. డ్రైవరు రాలేదారోజున హరికృష్ణే కారు నడుపుతున్నాడు.

వెళ్ళవలసింది యింకా నాలుగు మైళ్లుంది. వో లారీ ఎదురుగా వేగంగా వస్తోంది. హారన్ విన్పించేస్థితిలో లేడా లారీడ్రైవరు. మంచి నిషాలో వున్నాడు. ఆకాశంలో తేలిపోతున్నట్లు నడుపుతున్నాడు. హరికృష్ణ వో ప్రక్కకు తప్పించాడు కారును.

ఎదురుగా వస్తున్నది కారని కూడా తెలియనంత నిషాలో వున్న ఆ లారీడ్రైవరు చక్రాన్ని యిష్టం వచ్చినట్లు త్రిప్పుతున్నాడు.

క్షణంలో లారీ, కారును పక్కకి కొట్టింది రయ్‌మని దూసుకుపోయింది. స్టీరింగు ముందున్న హరికృష్ణకు పెద్ద దెబ్బ తగిలింది. ఆ ప్రమాదాన్ని ముందుగా వూహించనిస్థితిలో వున్న అనూరాధ, రాజులు స్పృహ లేకుండా పడిపోయారు.

అంతలో ఎదురుగా వస్తూన్న మరో కారు ఆ ప్రమాదాన్ని చూసి ఆగింది. హరికృష్ణ తలనుంచి విపరీతంగా రక్తం స్రవిస్తోంది. అనూరాధకు కూడా కాళ్లకు బాగా దెబ్బలు తగిలాయి. రాజుకి అంతగా తగలలేదు. హరికృష్ణ తల వెళ్లి స్టీరింగుకు తగలడం మూలాన రక్తం ధారగా కారిపోతోంది. ఆ వచ్చిన కారులోని వాళ్లు వెంటనే తీసికొనివెళ్లి జనరల్ హాస్పిటల్లో జాయిన్ చేశారు. అక్కడే పని చేస్తున్నారు శారదాసతీశ్‌లు. వో నౌకరువెళ్లి హరికృష్ణకి జరిగిన ప్రమాదాన్ని గురించి చెప్పాడు. ఆతృరతతో పరుగున వచ్చారా దంపతులు.

హరిని చూడగానే శారద నిర్ఘాంతపోయింది. కట్టెలా బిగుసుకు పోయింది. అనూరాధను, రాజును సతీశ్‌ని చూడమని చెప్పింది. మరో డాక్టరు సాయంతో హరికృష్ణని లోనికి తీసికొని వెళ్లింది. గాయాన్ని కడిగి మందులువేసి కట్లు కట్టారు. అనూరాధకు రెండు గంటల తరువాత స్పృహ వచ్చింది. మరోవైపున

వత్తిగిల్లి కళ్ళు తెరిచింది నీరసంగా వుంది. 'రాజా!' అన్నది సన్నగా.

'రాజా బయట వున్నాడు. ఫరవాలేదు అనూ! అతనికేమీ దెబ్బలు తగల్లేదు.' అన్నది శారద కాఫీ అందించుతూ.

'మరి ..... హరికృష్ణగారో ......' ఎలాగో ఓపిక చేసికొని ప్రశ్నించింది.

'ఫరవాలేదమ్మా! కోలుకుంటాడు' యదార్థాన్ని ఆ పరిస్థితుల్లో చెప్పడం మంచిది కాదని దాచిందామె. అంతవరకు హరికృష్ణకి స్పృహ రాలేదు.

ఇంజక్షన్లు చేస్తున్నారు. గ్లూకోజు ఎక్కిస్తున్నారు. ఆ సాయంత్రానికి కొంచెంగా కదిలాడు. శారద కనులలో ఆశారేఖ తళుక్కుమన్నది.

కళ్ళు తెరిచి చూశాడు నలువైపులా, ఎదుట నిలబడివున్న శారద ఏదో అనబోయి ఆగిపోయింది అతడామెను పలుకరించనే లేదు తలపైనవున్న కట్టును తడిమి చూసుకున్నాడు బాధగా మూలిగాడు సన్నగా.

'నొప్పిగా వుందా?' అన్నది శారద వంగి

'లేదండీ! బాగానే వుంది. పాపం! మీరెందుకిక్కడ వున్నారు? కారులో వెళ్ళిపోవచ్చుగా! మీకు కారు లేదేమో! పోనీ...'

'బావా!... ..' ఆమె నోట మాటే రాకుండాపోయింది.

'డాక్టర్! ఒకసారిలా రండి! హరిని చూడాలి!' అంటూ మరో డాక్టర్ని పిలిచింది.

'ఎలాగో మాట్లాడుతున్నాడు! మెదడు దెబ్బతిన్నదేమో!' భయం వడగ విప్పింది

డాక్టరు పిలిచాడు పేరు పెట్టి. కానీ హరికృష్ణ కనులు కూడా తెరవలేదు.

'మిస్టర్!' అన్నాడు. అతని వంక చూసి పెద్దగా నవ్వసాగాడు హరికృష్ణ. శారద తెల్లబోయింది తానొక డాక్టరై వున్నమాటే మరిచిపోయింది

'యస్! డాక్టర్! ఇతనికి మతి తప్పింది. మెదడుకి బలమైన గాయం తగిలింది. అందుకే వెనుకటి సంగతులేవీ గుర్తుకు రావడంలేదు' అన్నాడా డాక్టర్.

శారద భారంగా నిట్టూర్చింది. జీవితాన ఏ సుఖాన్నీ అనుభవించక ముందే అతడు దుర్భరమైన బాధలకి లోనవుతున్నాడని విచారించిందెంతగానో. సతీశునికి కబురంపించింది. అతడు కూడా ఎంతో బాధపడ్డాడా సంగతి విని.

అతడిని యింటిదగ్గరే వుంచి చికిత్స ప్రారంభించాలని నిశ్చయించుకున్నారా దంపతులు మరునాడే అనూరాధను పిలిచి అన్నది శారద—

'బావ యిపుడు నిన్ను గుర్తుపట్టడేమో!'

ఆశ్చర్యపోయింది అనూరాధ శారద వణ్కుమాటలు విన్నవెంటనే.

'అదేమిటక్కా? ఏమయ్యింది?' ఆతురత పరుగులు పెట్టిందా కంఠాన

'మతిపోయినట్లు మాట్లాడుతున్నాడు ..'

'అంటే ..ఆయన పిచ్చివారయ్యారా? అక్కా?' భయంతో వూగిసలాడిపోతోందామె.

'ఆ! అంతే అనుకోవాలి అనూ! వెనుకటి సంగతులేవీ గుర్తుకు రావడంలేదెంతగా గుర్తుచేసినా. తనపేరే తనకు తెలియదంటున్నాడు' బాధతో వణికింది శారద స్వరం.

అనూరాధ ఎంతో సేపటివరకు మాట్లాడలేక పోయింది తాను విన్నది నిజమని నమ్మబుద్ధి కావడం లేదామెకు.



బి. ఎస్. ఏ కంపెనీ (బ్రిటన్) వారు తయారుచేస్తున్న మూడు చక్రాల సైకిల్ (చిత్రం)

భగవంతుడు ఎందుకిలా శిక్షించిన వారినే తిరిగి శిక్షించు తూంటాడో ఆమె కర్థం గాకుండా పోయింది. ఆ ఘోరం తన మూలానే జరిగినట్లు విల విల లాడిపో తోంది. తాను నీరజను చూడాలని అనక పోయినట్లయితే అంత ప్రమాదం జరిగి వుండేది కాదని మనస్సు మథనపడుతోంది.

శారదనా పైన మరో ప్రశ్న అడగనే లేదామె. మౌనంగా హరికృష్ణ వున్న రూమ్‌కేసి నడిచింది. అనూరాధను చూడ గానే నవ్వాడతడు.

అతడిని చూడగానే ఆమె కనులలో అశ్రుబిందువులు నిండుకొచ్చాయి. నిట్టూర్చిందా అనురాగ పూర్ణహృదయం బాధగా.

'కూర్చో! డాక్టరుగారికి మెదడు చెడి పోయిందట. పాపం ? లోపల పరీక్ష చేస్తున్నారు. నీక్కూడా అదే జబ్బనుకుం టాను. మందులు వాడకు. పిచ్చిమరీ ఎక్కువవుతుంది ...' అతని మాటల్లో ఒకదానికొకటి సంబంధమే లేకుండా పోయింది. అనూరాధ తన పేరు చెప్పింది కళ్ళు వత్తుకుని.

'రాధ...అనూరాధ...క్రిష్ణుడు...వంశీ క్రిష్ణుడు.........యస్.........ఆ రాధవి నువ్వేనా! బావుంది! పేరు బావుంది. రాధా! నా చిన్న సహాయం చేసిపెడతావా?'

ఆరాధన

ఏమిటన్నట్లు చూసిందామె. శారద శ్రోతలా మిగిలిపోయింది. అనూరాధ మనస్సున అగ్నిజ్వాల జ్వలించుతోంది.

'రాధ అంటే నాకెంతో యిష్టం! రాధవి నువ్వేగా! మరి నాతోనే వుండి పోతావా? నాకెవ్వరూ లేరు...నిజం...... ఎవ్వరూ లేరు. అమ్మ లేదు—నాన్న లేడు. అహహహ్హాహ్హా... చూశావా! ఎవ్వరూ లేని యీ అభాగ్యుణ్ణి!' మధ్యలో నవ్వు. ఆ నవ్వులో ఎంతో దీనత అల్లుకుపోయి వుంది.

అనూరాధ హృదయం తరుక్కుపో తోందా మాటలు వింటూంటే. అలాగేనని తలూపింది. ఆ సాయంత్రమే యింటికి తీసికొని వెళ్ళారా శాపగ్రస్తుణ్ణి.

శారద 'అమ్మకు వుత్తరం వ్రాయనా?' అన్నది.

'రేపు రాజాను పంపించుతానక్కా! అమ్మను వెంటబెట్టుకు వస్తాడు.' అన్నది అనూరాధ.

'మరి బావకోసం ప్రత్యేకంగా నో నర్సును వుంచవలసివస్తుందేమో!' అంటూ అనూరాధ కనులలోకి చూసింది శారద.

'ఈ నీ చెల్లాయి అందుకు అర్హురాలు కాదంటావా? అక్కా! మమత విలువ తెలియని మనిషిని గాలేను.'

'మరి నీ చదువు?' ప్రశ్నించింది శారద కావాలనే.

'మానవత్వం ముందు చదువు నిష్ప్రయోజన మనిపించుతోందక్కా!'

'సరే! బావ జీవితం నిజంగా మలుపు తిరిగిందీక్షణంతోనే. ఏం కావలసినా యీ అక్కకు కబురంపించు. మందులు జాగ్రత్తగా వాడు.

బావ రోగి కాదని గుర్తుంచుకో! పసి పిల్లవాడికన్నా ఎక్కువ అర్థ రహితంగా ప్రవర్తించవచ్చు, ఓర్పు ముఖ్యం ప్రతి విషయానికీ!' అన్నది శారద.

'విసుగు చెందడం అన్నదేనాడూ అమ్మకు నచ్చదక్కా!' శారద తృప్తిగా నిశ్వసించింది. వెళ్తూ అన్నది—

'అనూ! ఈ నీ అకృత్య ప్రార్థించు తుందనే అనుకో? బావను మనిషిగా మార్చగల శక్తి నీకే వుంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా దూరంగా జరిగిపోనని మాట యివ్వు! ఆ శాపగ్రస్తుణ్ణి యింకా శిక్షించడమే అవుతుందది. నీ మనసున మమతల మల్లెలు పరిమళాల్ని వెదజల్లాలని ఆశీర్వదించు తున్నాను.'


'అక్కా మనసు నేనాడూ నొప్పించనీ అనూరాధ!' అన్నదామె.

'అని తెలుసు కానీ అంతరంగాన కదులుతూన్న వ్యథ కొంచెంగా నైనా వూరట చెందుతుందని అలా అన్నాను అనూ! ఈ గొడవలో నీ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకు.'

శారద సెలవు తీసికొని వెళ్ళిపోయింది. హరికృష్ణ నిదురపోతున్నాడు. అనూరాధ పని మనిషికి కావలసిన వంట తయారు చేయమని చెప్పింది. ఆ పనిమనిషి ద్వారా ఆ యింటికి అతిథులుగా ఎవరెవరు వచ్చేదీ తెలుసుకుంది. అందరికన్నా నాగుబాములాంటి మనిషి హరికృష్ణ మేనమామ అని గ్రహించింది.

తానెన్నో అవమానాలకి ఎదురుగా నిలబడి పోరాడవలసిన క్షణాలున్నాయని, అందుకు సిద్ధంగా వుండడమే తన కర్తవ్యమని నిశ్చయించుకుంది.

(ఇంకా ఉంది)



పి. టి. ఏ మీటింగులు - పిల్లల సినిమాలు

పి. టి. ఏ. అంటే పేరెంట్సు—టీచర్సు అసోసియేషను. ఇది అమెరికా విద్యావిధానంలో ప్రముఖ సంస్థ. పి. టి. ఏ. చాలా రకాలుగా డబ్బు సంపాదించి హైస్కూలు పిల్లల స్కాలర్‌షిప్సుకీ, ఎలిమెంటరీ స్కూల్సులో పిల్లల ఆటబొమ్మలకీ, స్కూలు చుట్టూ అందమయిన గార్డెన్సు పెంచటకూ చాలా రకాలుగా స్కూల్సుకీ, పిల్లలకీ ఉపయోగం కోసం వినియోగిస్తారు. ఎలిమెంటరీ స్కూలులో చదివే పిల్లల తల్లులు అప్పుడప్పుడు కేకులు చేసి టీచర్సుకిస్తే వారు ఒక్కొక్కటి 5 సెంట్సుకి పిల్లలకి అమ్మి ఆ డబ్బు పి. టి.ఏ.కి పంపుతారు. టీచర్లు ముందు రోజున చీటీపై వ్రాసి పిల్లలకిస్తారు, రేపు స్కూలులో కేకులు అమ్ముతున్నామనీ, ఈ డబ్బు పి. టి. ఏ.కి వెడుతుందనీను. తలిదండ్రులు తప్పకుండా తమ పిల్లలకి 5 సెంట్సు ఇచ్చి పంపుతారు. సంవత్సరమునకు మూడు నాలుగు సార్లు టీచర్లు—తలిదండ్రులూ కలిసి మీటింగు పెట్టుకుంటారు. హైస్కూల్సులో పి. టి. ఏ. మీటింగు అవసరమని తోచినప్పుడు ప్రిన్సిపాలు ఏడెనిమిది సార్లు కూడా సంవత్సరమునకు పెట్టి తలిదండ్రులతో చర్చిస్తారు. పి. టి. ఏ. మేగజైనుకు సంవత్సరమునకు 2 డాలర్సు కడితే పోస్టులో ఇంటికి వస్తుంది. ఈ మేగజైను ప్రతీ టీచరూ, తలిదండ్రులూ తప్పక కొంటారు.

ఈ మేగజైనులోనూ, పి. టి. ఏ. మీటింగుల లోనూ పిల్లల పెంపకము, జాగ్రత్తలు, ఏవిధంగా వారి మనస్సులు చదువుపై మళ్ళించడమో, టెలివిజనులో పిల్లల ప్రోగ్రాములు ఏవిధంగా వృద్ధి చేయడమో మొదలైనవి చర్చిస్తారు. పిల్లల చదువు విషయంలో బాధ్యత టీచర్సుకే వదలి వేయక తలిదండ్రులు కూడా సహకరించాలనీ, అనారోగ్యంగా ఉన్న పిల్లల్ని స్కూలుకి పంపరాదనీ, మంచుపడే కాలంలో వారి దుస్తుల జోళ్ళ జాగ్రత్తలూ ఇలా ఎన్నో విషయాలపై చర్చలు జరుగుతాయి. పి. టి. ఏ. పిల్లలకి సినిమాలు తీసి సీరియల్ టిక్కట్సుగా అమ్ముతారు. సంవత్సరమునకు 3 సార్లు అమ్ముతారు. ఒక్కొక్క సీరియలులో 10 సినిమాలు వరుసగా ప్రతిశనివారం చూపిస్తారు. టిక్కట్సు స్కూలులో అమ్ముతారు గానీ, సినిమాలు మామూలు సినిమా హాలులోనే వేసి చూపుతారు. సీరియల్ టిక్కట్లపై ఇలా వ్రాసి ఉంటుంది— సీరియల్ టిక్కట్సు పది కలిపి ఒకటిన్నర డాలర్సు. శనివారము 11 గంటలకు మొదలయి 1 గంటతో ఒక ఆట, 1 గంట నుండి 3 గంటలతో ఒక ఆట పూర్తగును. ఏ ఆటకు వీలుగా నున్న ఆ ఆటకు రావచ్చును. ఒకవారము సినిమా వచ్చుటకు వీలులేకున్న, తరువాత వారము ఆ టిక్కట్సు మీ స్నేహితులకుగానీ, తలిదండ్రులకు గానీ ఉపయోగించుకోవచ్చును. ఇదే ధరకి సీరియల్ టిక్కట్సు పదీ కొంటే పెద్దవారు కూడా కొనుక్కోవచ్చును. విడిగా ఏ వారానికి ఆవారం కొనుక్కుంటే ఒక్కొక్క సినిమా 35 సెంట్సు అగును. ఇలా అయితే 15 సెంట్సు అయింది ఒక్కొక్క సినిమాకి. మొదటి సీరియల్సు అక్టోబరు నెల రెండవ శనివారముతో ప్రారంభమయి డిసెంబరు ఆఖరులో పూర్తయ్యాయి. రెండో సీరియల్ సినిమాలు ఫిబ్రవరి రెండవ శనివారములో ప్రారంభమయి ఏప్రియల్ చివరి శనివారంలో ముగిసాయి. ఇంక మూడవ సీరియల్సు జూన్‌తో మొదలయి ఆగస్టులో ముగుస్తాయి. ఇవి వేసవి శలవులో గనుక ప్రతీ బుధవారం చూపుతారు. ఈ టిక్కట్సు మే నెలలోనే స్కూల్లో అమ్మేస్తారు. ఒక నెల ముందుగానేను. మేనెలలో స్కూలు మూసేస్తారు గనుక. వేసవి శలవులలో సినిమాలకు 2 డాలర్సు తీసుకున్నారు. ఆ టిక్కట్లపై ఈ డబ్బు పి. టి. ఏ. హైస్కూలు విద్యార్థుల స్కాలర్‌షిప్‌కి వచ్చే సంవత్సరము వినియోగిస్తుంది అని ఉంది. చాలా మంది పిల్లల వినియోగం కోసమే గదా అని కొంటారు.


కొన్ని సినిమాలు పిల్లలతో వెళ్ళి మేమూ చూసాము. చిన్నపిల్లలకి కూడా అర్థమయ్యే లాగ వెనుక నుంచి కథ చెప్తూ రంగుల్లో చాలా బాగా తీసారు. ఈ సినిమాల్లో 13 వ శతాబ్దాని రాజులూ యుద్ధాలూ, 16 వ శతాబ్దంలో అమెరికన్ ఇండియన్సుకీ, మెక్సికనులకీ జరిగిన యుద్ధాలు, నీగ్రోలు బానిసలుగా అమెరికా రావడం, మార్కోపోలో సాహసకృత్యాలు, హాస్యకరమైనవీ, కొన్ని కొన్ని జంతువుల పుట్టుపూర్వోత్తరాలు, ఎడారులలో బాటసారులు ఒంటెలపై ప్రయాణించడము, అరేబియా కథలు, చైనా కథలు ఇలాగ చాలా రకాలైన సినిమాలు తీసి పిల్లలకి చూపిస్తారు. ఈ సినిమాలు ఒక్కొక్కటి రెండు గంటలు మాత్రమే ఉంటుంది.



"నే నెల్సాగో అటా వెష బడి యూ పోను టోకరాయిచ్చి హాయిగా పోలీస్‌స్టేషన్‌లో కూచుంటున్నా! ఇహ నాకు ఫరవాలేదు. మరి నువ్వు గూడా వీలైనంతత్వరలో ఏదో ఒహటిచేసి వచ్చెయ్!"

ఇక్కడ పెద్దవారి సినిమాలు కూడా రెండు గంటలే ఉంటాయి. సినిమా మొదలయిన తరువాత మధ్యలో విశ్రాంతి సమయం కాఫీ, డ్రింకుల గోల ఏమీ ఉండదు. హాలులోకి వెళ్ళే ముందుగానే పాప్‌కార్న్సు, చాక్లెట్సు, డ్రింకులు కొని పట్టుకెళ్ళి చిన్నాపెద్దా అంతా తింటూ కూర్చుని చూస్తారు. నాలుగు గంటలు హాలులో కూర్చోలేక బయటికి వచ్చేయలేక నానా శ్రమపడి చూసే కంటే ఈ పద్ధతి బాగుంది నాకు. ఇక్కడ టిక్కట్ల రేట్లు అందరికీ ఒక్కటే. సీట్లు అన్నీ ఒక్కరకమయినవే. ఇలాగ చిన్న చిన్న సినిమాలు తీస్తే తక్కువ డబ్బుతో చూపించవచ్చు. ముఖ్యంగా పిల్లలకి వేరుగా చిన్నచిన్న సినిమాలు తీసి చూపిస్తే అవి వారికి చాలా ఉపయోగిస్తాయని నా నమ్మకము. మన పూర్వరాజుల కథలు, నెపోలియన్, హిట్లరు వంటి గొప్ప వీరులవీ తీసి చూపితే ఆ శతాబ్దము, కథ బాగా జ్ఞాపకముండి చరిత్ర పాఠాలు బట్టీ పట్టడం తప్పుతుందేమో పాపం వాళ్ళకి. గాంధీ, నెహ్రూ మొదలయిన దేశ నాయకుల జీవితచరిత్రలు, పురాణకథలు, చిన్న చిన్న కథలుగా తీసి చూపిస్తే చాలా ఉపయోగంగా ఉంటాయని నా అభిప్రాయము. శని ఆదివారములలో ఇటువంటి జ్ఞానాత్మకమైన సినిమాలు చూస్తుంటే వారం అంతా స్కూలుకి పోయి వచ్చిన పిల్లలకి ఉపయోగం గానూ మంచి కాలక్షేపంగానూ ఉంటాయి. రెండు గంటలు మాత్రమే సినిమా నడిచేలాగ తీస్తే తక్కువ ఖర్చుతో చూపించవచ్చును. స్కూలు పిల్లలందరూ తప్పక చూస్తారు ఈ చిత్రాలని. తలిదండ్రులు కూడా తప్పక పంపుటకు ఇష్టపడతారు. శివాజీ తల్లి జిజియాబాయి పురాణకథలు, వీరుల కథలు చెప్పి వీరునిగా చేసింది. అటువంటి వీరుల కథలు సినిమాలుగా తీసి పిల్లలకు చూపి ఎందరో శివాజీలని గాంధీలని తయారు చేసుకోవచ్చు మనం. సినీ కళాకారులు, ఇది గూడా దేశసేవ క్రిందే పరిగణిస్తుందని భావించి ముందంజ వేస్తే మన భావి పౌరులు చాలా అదృష్టవంతులని చెప్పాలి.

—పెల్లూరి సీతాదేవి ●


మంత్రిగారు భలే భలే వింతవింత
విషయాలు చెప్పారు! స్వాతంత్ర్యం నలభైఏడులో
వచ్చిందనీ. గాంధీని గాడ్సే చంపాడనీ.
మొదలైన కొత్త విషయాలు చెప్పారు....
మంత్రిగారి పాదయాత్ర
ఏం ఫలానా ఫలానా చేశాం! త్వరలో
దేశాన్ని స్వర్గంగా మారుస్తాం!
స్వాతంత్ర్యం ఆగష్టు 15న వచ్చిందని
తెలుసేమయ్యా... ఏ ఆగష్టు అనీ...
నలభైఏడా... అరవైఏడా..


Shilpi JJ-3A/70 Tel.
వివా
రెండు విధములుగా ఆరోగ్యమును కలిగించే పానీయము
పగలంతా ఎంతో శక్తి...
రాత్రంతా సుఖమైన విశ్రాంతి
ప్రొద్దున్న వివా త్రాగుతే...రోజంతా ఉత్సాహముగా ఉంటారు! మాల్ట్, గోధుమ మరియు ప్రోటీనులతో వివాలోని పూర్తి మీగడగల పాలు పుష్టివంతముగా చేయబడినవి.
రాత్రి వివా త్రాగుతే...రాత్రంగా గాఢముగా నిద్రపడుతుంది! వివా యొక్క పసందైన రుచి మరియు దానిలోని పోషకవంతమైన పదార్థములు స్నాయువులను బలపరుస్తాయి, నరములకు ఉపశమనమును కలిగిస్తాయి, కండరములకు సేవ దేరుస్తాయి.
వివా సులభముగా జీర్ణమవుతుంది... రోగులకు మరియు రోగమునుండి కోలుకొంటున్న వారికి ప్రత్యేకముగా సిఫార్సుచేయబడినది.
ఆరోగ్యమునకు త్రాగండి వివా!
నీళ్లలో లేక పాలలో దాని రుచి ఆహా!
ViVA
The Double-Action Health Drink
FORTIFIES YOU FOR THE DAY
RELAXES YOU FOR THE NIGHT
భారతదేశములో తయారుచేయువారు:
జగత్‌జిత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
జగత్‌జిత్ నగర్, హమీర (పంజాబ్)
సోల్ సెల్లింగ్ ఏజెంటు:
హోమ్ ప్రోడక్ట్స్ మార్కెటింగ్ ఏజెన్సీ.
ఎ డివిజన్ ఆఫ్ పారాశాయ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్.



మట్టి

పులిచెర్ల సాంబశివరావు

అది, భారతదేశంలో ఒకానొక నగరంలో నడి బొడ్డులో ఉన్న నడిరోడ్డు.

కాలం, సాయంత్రం.

కాలేజీలు వదిలే కాలం.

ఆఫీసులు మూసే టయిం.

కూలిజనం కొంపలకు చేరేవేళ.

ఆ రోడ్డు షాపుకారు ఇనప్పెట్టెలాగా చాలా ఇరుగ్గా వుంది. సినిమాతార ఇంటి ముందులాగా భలే రష్‌గా వుంది. వెరైటీ సెంటర్లో సామాన్లలాగ రక రకాల మనుషులు కనబడుతున్నారు.

అప్పుడు ఆ రోడ్డుమీదికి—

ఎలా వొచ్చిందో, ఎక్కడినుంచి వచ్చిందో ఓ చిన్న కుక్కపిల్ల వచ్చింది. వయసు వారం ఉంటుందేమో. మనిషి పిల్లలకంటె ముచ్చటగానేవుంది. అందంగా వుంది. బ్రిడ్జికింద బతికే అనాథులైన పిల్లల్లాగా అది నిశ్చింతగా వుంది. కాలేజి అమ్మాయిలాగా అంత నడిబజారులోనూ ట్రాఫిక్‌ను లెక్క చెయ్యకుండా మెల్లగా నడుస్తోంది.

అది ఇప్పుడు సరిగ్గా నడిబజారులోకి వచ్చింది.

ఆ దారిన పోయేవాళ్లలో చాలామంది దాన్ని గమనించకపోలేదు.

అదిగో ఆయన కాలేజి లెక్చరరు. ఆయన అసలే దయార్ద్ర హృదయుడు. పిల్లలుగలవాడు. పెళ్ళాంతో వేగుతున్నవాడు. మీదు మిక్కిలి ఉపాధ్యాయుడు గదా! కష్టం తెలిసినవాడు. కుక్కపిల్లని చూశాడు. గుండె టక టక కొట్టుకుంది. గుండె కరిగింది. కళ్లార్పకుండా చూశాడు. బొమ్మలా కాసేపు నిలబడ్డాడు. అదిగో, ఆర్టీసి బస్సు వచ్చేస్తోంది! అరెరె! కుక్కపిల్ల నడిరోడ్డుమీద వుందే! లెక్చరర్ కాలు ముందుకు పడింది. కానీ కదల్లేదు. ఎదురుగా అవతలవైపు తన విద్యార్థి వున్నాడు. ఇటే చూస్తున్నాడు. తాను కుక్కపిల్లను పట్టుకుంటే ఇంకేమైనా వుందా! రేపు ఆ కుర్రాడు కాలేజీ అంతా గంటాం కొట్టడూ. కాసేపు కళ్లు మూసుకున్నాడు. కళ్లు చెమ్మగిల్లినయ్. బస్సు పెద్దగ రొద చేసుకుంటూ దూసుకుపోయింది. కన్నులు తెరిచాడు. కుక్కపిల్ల నిక్షేపంగా ఉంది! ఇహ! లాభంలేదు. తాను ఇక్కడినుంచి వెళ్లిపోవాలి. ఆ కుర్రాడు కనిపెట్టేస్తున్నాడు. ఇటే చూస్తున్నాడు.

లెక్చరర్ వెళ్లిపోయాడు.

ఆ ఎదురుగా ఉన్న విద్యార్థి సంగతి చూద్దాం.

అతడు బుద్ధిమంతుడు. హృదయం ఉన్నవాడు. చిన్నవాడే! కుక్కపిల్లలంటే ప్రేమ. వాళ్లు లక్షాధికార్లు. వాళ్లింట్లో అప్పటికే ఎన్నో కుక్కలున్నాయి. అందుచేతనే ఆ అబ్బాయికి కుక్కలంటే మమకారం.

ఇతడు ఆ కుక్కపిల్లను చూశాడు. జాలి పడ్డాడు. తీసి రోడ్డవతల పెడదామనుకున్నాడు. కదలబోయాడు. కాని

ఎదురుగ్గా లెక్చరరు! ప్రతిమలా వుండి పోయాడు. అమ్మయ్యో! ఇప్పుడా కుక్క పిల్లను పట్టుకుంటే ఇంకేమైనా వుందా! రేపు లెక్చరర్ క్లాసులో ఈ సంగతి చెప్పి గాలి తీస్తే...ఇంకేమైనా వుందా! అదిగో మాష్టారు అంతా గమనించినట్టున్నాడు. ఇహ పోవడం మంచిది.

ఆ విద్యార్థి పోయాడు.

కుక్కపిల్ల అక్కడే వుంది.

ఆ పక్కనే వో ఆఫీసరు ఇందాకటి నుంచి ఆ కుక్కపిల్లను గమనిస్తున్నాడు. ఆఫీసులో ఎంత రాక్షసుడిలాగా ప్రవర్తించినా ఇంకా మానవత్వం పూర్తిగా చావలేదు ఆయనకి పాపం. అందుకే జాలి పడ్డాడు. కుక్కపిల్లను తీసి అవతల పెట్టేవద్దామనుకున్నాడు. కాని ఎదురుగా అవతలివైపు తన ప్యూను పోతున్నాడు. వాడుగాని చూస్తే ఇంకేట్లా. రేపు ఆ క్ర్ధుగాళ్ళకు తెలిస్తే ... ఊహించలేక పోయాడు.

ఆ ప్యూను గూడా కుక్కపిల్లను చూశాడు. నిజానికి వాడి బ్రతుకు ఆ కుక్కపిల్లకంటే హీనంగా వుంది. ఆఫీసర్‌కి తాను ఎంత పని చేసినా సంతృప్తి ఉండదు. ప్రతిదానికీ వంక పెడతాడు. ఇప్పుడీ కుక్కపిల్లను అవతల పెట్టటం ఆయన చూశాడంటే ఇంక ఎప్పుడూ దెప్పి పొడుస్తూనేవుంటాడు! అనుకున్నాడు గామాలు ఆప్యూను అటు చూస్తూనే ముందుకు వెళ్ళిపోయాడు.

ఆకుక్కపిల్ల అక్కడేవుంది.

అది ఇప్పుడు నడిబజారులో వుంది.

కదలకుండా కూర్చుని వుంది.

ఆ బజారు పోతే చాలామంది పెద్ద మనుషులు దాన్ని చూస్తూపోతున్నారు. వాళ్ళంతా మనుషులే! వాళ్ళ సాటి వాళ్ళని ఎంత బాధపెట్టే వాళ్ళయినా, ఈ కుక్కపిల్లనుజూచి మాత్రం, పాపం. జాలిపడుతూనే ఉన్నారు. కాని ఎవ్వరూ దాన్ని తీసి అవతల పెట్టలేను.

వో బాబుల్లారా! అయ్యో పాపం! అది అక్కడే వుందే! చూస్తూనే వున్నారుగదా! ఏ క్షణంలోనైనా అది మట్టిలో కలిసి పోవచ్చు! వో జాలిగల తండ్రుల్లారా, తల్లుల్లారా! ఒక్క అడుగువేసి దాన్ని దీసి అవతలపెడితే మీ సొమ్మేంపోయింది!

అవును బాబూ! మీరు బడాబాబులు! పెద్ద మనుషులు! ఆహా! ఎంత పిరికితనం పేరుకుపోయింది మీలో! సాటివాడిని చూస్తే ఎంత భయం మీకు!

ఆకుక్కపిల్ల అక్కడేవుంది.

వెనక కాలుతో తల గీక్కుంటోంది.

ఆ ఆనందాన్ని అనుభవిస్తూ కన్నులు మూసుకునివుంది. వో పెద్దకారువస్తోంది. నల్లగా నిగనిగా మెరుస్తూ వస్తోంది. నిశ్శబ్దంగావస్తోంది మెత్తగా వస్తోంది!

ఆదారిన వో తల్లీకొడుకులు పోతున్నారు. ఇద్దరి నెత్తిమీద తట్టలు వున్నాయి. వారి బట్టలు మట్టి కొట్టుకుని వున్నాయి. వాళ్ళిద్దరూ మట్టిరంగులో వున్నారు. వాళ్ళు మట్టి పనికిపోయి వస్తున్నారు.

ఆమెకు నలభై యేళ్ళుంటాయి. మొగుడు చచ్చిపోయి చాలాకాలమయింది పాపం!

ఆ పిల్లాడికి పన్నెండేళ్ళుంటాయి.

ఆ తల్లీబిడ్డలు అలా బతుకుతున్నారు.

అరోజు పనికిపోయి ఆ రోడ్డువెంట వస్తున్నారు

ఆపిల్లాడు ఆ కుక్కపిల్లను చూశాడు వెనకవస్తున్న కారును చూశాడు.

ఏమీ ఆలోచించలేదు.

పరుగెత్తుకుంటూ పోయాడు.

కారు మెత్తగా స్పీడుగా హుందాగా వస్తోంది.

పిల్లాడు కుక్కపిల్లను పట్టుకున్నాడు.

కారు వచ్చింది.

పోయింది.

పిల్లవాడు అక్కడే వున్నాడు—నెత్తురు మడుగులో.

కుక్కపిల్ల వుంది—వాడి క్రిందనే బయటికి నాలిక వెళ్ళబట్టి.

వాడు నవ్వుతున్నట్టున్నాడు.

కుక్కపిల్ల వెళ్ళబెట్టిన నాలిక లోకాన్ని వెక్కిరిస్తున్నట్టుంది.

ఆ పెద్ద కారు వో క్షణం ఆగింది! లోపలినుంచి మంత్రిగారి తలకాయ బయటికి వెళ్ళుకొచ్చింది.

మరుక్షణంలోనే కారు బయలుదేరి పోయింది.

అక్కడేవున్న పోలీసు పలుకుబడి వున్న ఆ కారుని ఏమీ అనలేదు.

పిల్లాడి తల్లి తన దీనస్థితిని పెద్దగా ఏడుస్తూ వెళ్ళబెడుతూంది.

ఆమె ట్రాఫిక్‌కి అడ్డంగా వుంది.

పోలీస్ ఆమెను లాగి అవతల వేశాడు.

లోకం ఆగిపోలేదు.

వార్తాపత్రికలు ఈ వార్తను ప్రకటించలేదు.

ఆమె తన ఏడుపు ఆపలేదు.

ఆమెకు పిచ్చి పట్టిందని లోకం అనుకుంటూంది.

ఆమె ఎప్పుడూ అక్కడే వుంటుంది.

అప్పుడప్పుడూ పిచ్చిపనులు చేస్తుంటుంది.

అక్కడున్న మట్టిని తనపై పోసుకుంటుంది. ●



ఆంధ్రసచిత్రవారపత్రిక

కొత్తరకం పోటీ!

1970 దీపావళి కథలపోటీ!!

రు. 5000 బహుమతులు

ఇంకా ఇతర ప్రత్యేక బహుమతులు!!

ఈ ఏడు దీపావళి కథలపోటీని సరికొత్తరకంగా నడపటానికి నిశ్చయించుకున్నాము!

ప్రతి సంవత్సరం మూడు కథలకి మూడు బహుమతులు ఇస్తున్నాము.

ఏ కథలు ఉత్తమమయినవో మేమే నిర్ణయిస్తున్నాము.

ఈ ఏడు ఈ పద్ధతులని మార్చివేస్తున్నాము! ఈ ఏడు దీపావళి కథలపోటీకి వచ్చిన కథలలో పదింటిని (10ని) ఉత్తమ కథలుగా ఎన్నుకుంటాము. ఈ కథలలో ఒక్కొక్కదానికీ రు 500 బహుమతిచొప్పున ఇస్తాము. ఈ బహుమతుల పంపిణీ బాలట్ నిర్వహణకి ముందే జరుగుతుంది. ఉత్తమకథలుగా ఎన్నికఅయిన 10 కథలనీ దీపావళి ప్రత్యేకసంచికలో మొదలుపెట్టి వరుసగా ప్రచురిస్తాము. వీలునిబట్టి సంచికకి మూడు నాలుగు కథలు వేస్తాము. ఈ 10 కథలు ప్రచురించే వరుసని లాటరీద్వారా నిర్ణయిస్తాము. అంటే ఒక కథ ముందు పడినంత మాత్రాన అది తర్వాతపడిన కథలకన్నా ఉత్తమమయినదనే సూచన ఉండటానికి అవకాశం ఉండదన్నమాట.

పాఠకుల నిర్ణయం: బాలట్

పయిన చెప్పిన విధంగా అచ్చయిన 10 కథలలో ఏవి ఉత్తమమయినవో పాఠకులే నిర్ణయించటానికి ఒక బాలట్‌ని ఏర్పాటుచేస్తాము. పాఠకులకి ఈ బాలట్ ఆసక్తికరంగా ఉండేందుకు, బాలట్–పోటీని ఒకదానిని కూడా నెలకొల్పుతాము. ఈ పోటీ వివరాలు బాలట్ ప్రకటనతోబాటు, 10 కథల ప్రచురణ పూర్తిఅయిన తర్వాత, ప్రచురిస్తాము! పాఠకుల ఎన్నికప్రకారం మొదటి మూడు ఉత్తమకథలుగా నిర్ణయింపబడ్డ కథలకి మళ్లీ ప్రత్యేక బహుమతులని ఏర్పాటు చేస్తాము. ఈ బహుమతుల వివరాలు బాలట్ ఫలితాలతోబాటు వెల్లడిస్తాము. రచయితలందరూ మాతో సహకరించి ఎప్పటిలాగే ఈ సంవత్సరం దీపావళి కథలపోటీని జయప్రదం చెయ్యాలని ఆశిస్తున్నాము.

నిబంధనలు

1. కథలు ఇంతకిముందు ప్రచురణకాని స్వంతరచనలై ఉండాలి. ప్రతికథతోనూ రచయిత అది తన స్వంతరచననీ, దేనికీ అనువాదం కానీ, అనుసరణకానీ కాదనీ హామీ రాసి పంపాలి. ఈ హామీలు వేరే కాగితంమీద రాకుండా కథ వ్రాసిన పత్రిమీదే రాసి ఉండాలి.

2. కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.

3. వ్రాతప్రతిమీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. కాగితానికి ఒకవైపుమాత్రమే సిరాతో రాయాలి. రచయిత పేరు, పూర్తి చిరునామాకూడా వ్రాతప్రతిమీద స్పష్టంగా రాయాలి. రచనలు 12 ఠావులు (ఫుల్‌స్కేప్ కాగితాలు రెండువైపులు) పేజీలకి మించరాదు

4. కవరుమీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్రసచిత్రవార పత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్ మదరాసు–1'కి పంపాలి

5. పోటీ గడువు తేదీ **31–8–'70**. ఆ తర్వాత మా కార్యాలయానికి చేరిన కథలు మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.

6. పోటీలో బహుమతి పొందిన కథలని 'దీపావళి ప్రత్యేక సంచిక'గా వెలువడే **30—10—70** తేదీల ఆంధ్రసచిత్రవార పత్రికలో ప్రారంభించి వరుసగా ప్రచురిస్తాము

7. 10 ఉత్తమ కథల ఎన్నికకి సంబంధించిన తుది నిర్ణయం ఆంధ్రసచిత్రవారపత్రిక సంపాదకునిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపటానికీ వీలు ఉండదు.

8. బాలట్‌తోబాటు ఎటువంటి పోటీ నెలకొల్పబడినా ఆ పోటీకి సంబంధించిన తుది నిర్ణయాలన్నీ ఆంధ్రసచిత్రవారపత్రిక సంపాదకుడివే. ఈ విషయమై ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపటానికీ వీలు ఉండదు.

9. కథల వ్రాతప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపటానికి సాధ్యంకాదు. (అందుచేత కథలపోటీలో పాల్గొనే వారు తపాలాబిళ్ళలు అతికించిన స్వంత చిరునామాకల కవర్లు పంప నవసరంలేదు.

10. పోటీలకి సంబంధించిన ఏ విషయం గురించీ ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు. పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించేముందు తెలుపుతాము



మరణమంటే భయపడడం మానవస్వభావం. భయపడినా అది ప్రతిప్రాణికీ ఎప్పుడో ఒకప్పుడు రాక తప్పదు. అవతార మూర్తులకే అది తప్పలేదు.

ప్రాణికి గమ్యస్థానం మోక్షం. అది చెప్ప సాధ్యంకాని దూరంలో ఉన్నది. ఒక జన్మలో ఆ గమ్యాన్ని పొందడం సాధ్యంకాదు. దానికోసం ఎన్నో జన్మలు ఎత్తవలసి ఉన్నది. ఆ ప్రయాణానికి భగవంతుడు తగిన సాధన సామగ్రిని ఏమర్చి ఉన్నాడు. అందులో ముఖ్యమైనది శరీరం!

జీవుడు ఈ ప్రయాణం సాగించడానికి యీ దేహాన్ని ఉపయోగించుకుంటుంది. కొంత ప్రయాణం చేశాక దేహపటుత్వం తగ్గిపోయి ఆ దేహం శిథిలం కావచ్చును ఆ శిథిల దేహాన్ని విడిచిపెట్టి, మరో దేహంలో ప్రవేశించి జీవాత్మ తన ప్రయాణాన్ని సాగిస్తుంది.

శిథిలమైన దేహాన్ని విడిచిపెట్టడమే మరణం! మరొక దేహంలో ప్రవేశించడమే జన్మం!

మనం ఒక గమ్యస్థానాన్ని చేరదలచి ఒక బండిలో ప్రయాణం చేస్తున్నామని అనుకోండి కొంత దూరం ప్రయాణంచేశాక ఏకారణం వల్లనైతేనేమి-ఆ బండి నిరుపయోగం కావచ్చును పాతదై పాడైపోవచ్చు అప్పుడు మనం ఏమి చేస్తాము? మరొక బండిని అన్వేషించి ప్రయాణాన్ని సాగిస్తాము కాని, ఆ మధ్య దారిలోనే కూర్చుండిపోము! ఆ విధంగానే జీవాత్మ ముందు ప్రయాణాన్ని సాగించడానికి శరీరాల మారు, ఉపయోగకారిగా కూడా ఉంటుంది.

భగవానుడగు శ్రీ కృష్ణుడు అర్జునుడికి_మరణించేవారిని గురించి విచారించవద్దని చెప్పేటప్పుడు — గీతలో —

"వాసాంసి జీర్ణాని యథావిహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి,
తథా శరీరాణి విహాయజీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ."

అని వివరించి చెప్పాడు

తాను ధరించే వస్త్రాలు చినిగిపోయి, ధారణయోగ్యాలు కానప్పుడు మానవుడు వాటిని విడిచిపెట్టి, ఇతరములైన నూతనవస్త్రాలను ధరిస్తాడు. ఆవిధంగానే జీవాత్మ శిథిలాలయిన దేహాలను విడిచిపెట్టి, ఇతరములైన క్రొత్త శరీరాలలో ప్రవేశిస్తూ ఉంటాడు. ఇదీ పైదా! భావం.


శరీరం శిథిలావస్థలో లేక చాలా దృఢంగావున్నప్పుడు మరణం సంభవించవచ్చును. ఉదాహరణకు — మనం విజయవాడనుండి రామేశ్వరానికి వెళ్లాలంటే మద్రాసుదాకా ఒక రైలులో ప్రయాణంచెయ్యాలి. ఆ రైలు సరియైన స్థితిలో నేఉండినా అది రామేశ్వరానికి వెళ్లదు. అందువల్ల మనం బండిమారి, మరొక బండిలో ప్రయాణం చెయ్యవలసి వుంటుంది.

దృఢంగా ఉండే శరీరాన్ని కూడా జీవాత్మ విడిచిపెట్టడం సహజమే కాని అసహజం కాదు.

ఇందువల్ల మరణం అంటే భయపడనక్కర్లేదు.

"జాతస్య హి ధ్రువో మృత్యుః
ధ్రువం జన్మ మృతస్య చ."

అని పుట్టినవారికి మరణమూ, మరణించినవారికి తిరిగి పుట్టుక తప్పక కలుగుతూ ఉంటాయని తెలుసుకునే వారికి ఈ విచారం — దుఃఖమూ ఉండవు ●





ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

కల్యాణి ఆ ఆఫీసులో కొత్తగా చేరింది. అక్కడ పని చేస్తున్న వారందరిలోను మురళిపై ఆమెకి సదభిప్రాయం ఏర్పడింది. ఈ సదభిప్రాయమే ఆమెని అతనికి సన్నిహితురాలిగా చేసింది. ఆఫీసులో తోటివారి విసుర్లు ఆరంభమయ్యాయి. ఒకరోజు కల్యాణి తన పుట్టుపూర్వోత్తరాలని మురళికి చెప్పుకున్నది. మురళి పూర్తిగా వినకుండానే ఆమెనుంచి సెలవు తీసుకున్నాడు. కల్యాణి మనసు పరిపరివిధాల పోయింది. ఆమె వేశ్యజాతిలో పుట్టడమే అందకు కారణం.

4

రోజులు ఏదో గడిచిపోతున్నాయి — పిల్లలు అల్లరి చేసినా పాఠాలు సరిగ్గా చెప్పజెప్పకపోయినా వాళ్ళమీద విసుక్కోకుండా కసురుకోకుండా ఎంతో ఓపిగ్గా వాళ్ళచేత చదివించి 'మా కల్యాణిటీచర్ చాలా మంచిది' అనిపించుకుంది.

పిల్లలతో కాని ఇంట్లో పెద్దలతో కాని కల్పించుకుని ఖబుర్లు చెప్పటం, అవసరం లేకపోయినా కాలక్షేపంగా సంభాషణ పెంచటం అదీ ఏమీ చెయ్యకపోటంతో 'కల్యాణమ్మ చాల నెమ్మదైనది — తన పనేమిటో చేసుకుపోవటమే కాని ఇంకొకరి జోలి తన కక్కర్లేదు' అనే సర్టిఫికేటుకూడ ఇచ్చారు పెద్దవాళ్ళంతా.

కల్యాణికి నలుగురితో కలిసి మెలిసి తిరగాలనీ, సరదాగా ఖబుర్లు చెప్పాలనీ ఎప్పుడైనా అనిపించినా ఏం మాట్లాడితే ఏ మొస్తుందో తన పుట్టుపూర్వోత్తరాలన్నీ ఎక్కడ వెల్లడయిపోతాయోనన్నట్లు అందరికీ కాస్త దూరదూరంగానే మసులుకో సాగింది.

కాని అనసూయమ్మ దగ్గర మాత్రం కాస్త చనువు ఏర్పడింది. ఆవిడ మొగుడు చంద్రశేఖరం ప్లీడరు. వాళ్ళకి దోమల్‌గుడాలో చక్కని ఇల్లు వుంది. వాళ్ళ అమ్మాయి పదేళ్ళ రోహిణికీ అబ్బాయి ఏడేళ్ళ రవికీ ట్యూషన్ చెప్తోంది కల్యాణి.

ఇంట్లో పనేమీ లేకపోతే, పిల్లల చదువు అయిపోయాక కాస్సేపు కల్యాణితో ఖబుర్లు చెప్తూ గడపటం ఆవిడకో సరదా — అవతల మరే హడావిడీ, త్వరగా వెళ్ళి చెప్పాల్సిన ట్యూషన్లూ లేకపోతే కల్యాణికికూడ ఆవిడతో కాస్సేపు మాట్లాడుతూ కూర్చోటం కాస్త రిలీఫ్‌గానే అనిపిస్తుంది.

ఓసారి ఆవిడ ఆల్బమ్ తీసుకొచ్చి తమ పెళ్ళి ఫోటోలు ఆ తరువాత తీయించుకున్నవీ పిల్లలవి అంతా కలిసి తీయించుకున్నవీ అన్నీ చూపించింది — ప్రతిఫోటో వెనకగల చరిత్ర, అంటే అవి ఏ సందర్భంలో ఎక్కడ ఎందుకు తీయించుకున్నారో ఆవిడ ఒక్కోసారి కాస్త గర్వంగా మరోసారి చిరునవ్వుతో ఇంకోసారి కొత్త పెళ్ళికూతురిలా సిగ్గుపడుతున్నట్లు చెప్తూంటే కల్యాణి మంత్రముగ్ధలా వింటూ వుండి పోయేది.

ఓసారి ఆవిడ వాళ్ళ ఇల్లంతా డ్రాయింగ్‌రూమూ, బెడ్‌రూమ్సూ అన్నీ చూపించింది.

'ఇల్లు మరీ అంత పెద్దది కాకపోయినా పొందికగా అన్ని సౌకర్యాలతోటీ వుంది. భార్యాభర్తలిద్దరూ మంచి అభిరుచి కలవాళ్ళు అనుకుంటా ఇల్లంతా అధునాతనంగా అలంకరించుకున్నారు. ఎక్కడెక్కడ దొరికేవస్తువులూ సేకరించు

కుని — షెడ్‌టికి ముందూ వెనకా వుండే ఖాళీ స్థలంలో చక్కటి పూలమొక్కలు.' అనుకునేది కళ్యాణి.

రోజులు గడుస్తున్నకొద్దీ అనసూయమ్మతో స్నేహం పెరగసాగింది. అనసూయమ్మ బియ్యే ప్యాసయింది. ఊళ్లో ఉన్న మహిళా సమాజాలలో చాలావాటిలో ఆవిడ మెంబరు. ఆ విషయాలన్నీ ఆవిడ వుత్సాహంగా చెప్తూంటే ఆసక్తిగా వింటూండేది కళ్యాణి — అలా ఆవిడ చెప్తున్నది వింటూ తన విషయాలు గోప్యంగానే వుంచుతూ జాగ్రత్తగా మాట్లాడుతూండే కళ్యాణి ఒకనాడు మాటల సందర్భంలో తన చరిత్ర, తన సంకల్పం, తన కోరిక అన్నీ ఆవిడతో చెప్పేసింది.

మొదట తెల్లబోయి ఆతరువాత కుతూహలంగా ప్రశ్నలు వేసి అన్నీ విన్న అనసూయమ్మ కళ్యాణి ఉద్దేశ్యాలని ఎంతగానో అభినందించి ఒకనాటికి కళ్యాణి కోరిక తప్పక నెరవేరుతుందనీ, బిడ్డా పాపాతో కళ్యాణి సుఖంగా సంసారం చేసుకుంటుందనీ ఆశీర్వదించి పంపింపింది.

నాలుగురోజులు గడిచిపోయాయి. అవాళ ముప్పైఒకటో తారీకు. కళ్యాణి మామూలుగా సాయంత్రం వాళ్లింటికి వెళ్లింది. కళ్యాణిని చూసి పిల్లలు చాపవాల్చి పుస్తకాల సంచీలు తెచ్చుకుని కూర్చున్నారు.

ఒక్క అయిదునిమిషాలు గడిచాయి. వాళ్లకిచ్చిన హోమ్‌వర్కు కరెక్టు చెయ్యటంకూడా ఇంకా పూర్తికాలేదు — రోహిణి వ్రాసిన కాంపోజిషన్ చదువుతున్న కళ్యాణి గదిలోకి ఎవరో వచ్చిన అలికిడి అయి తల ఎత్తి చూసింది. ఎదురుగా గుమ్మందగ్గర అనసూయమ్మ. ఆవిడ మొహం రోజులా ప్రసన్నంగా, నవ్వుతూ కళకళ లాడుతూ లేదు. ఆవిడ అలా వుండటానికి కారణం ఏమై వుంటుందీ అని కళ్యాణి వూహించుకోటానికైనా వ్యవధిలేకుండా అనసూయమ్మ చటుక్కున ముందుకువచ్చి,

'చూడండి మా పిల్లలకి వాళ్ల స్కూల్లోనే వాళ్లటీచరే, స్కూలుటైము అయిపోయాక మరోగంట కూర్చుని ట్యూషన్ చెప్తానన్నారుట. ఇంకా చాలా



మేంది పిల్లలు చేరుతున్నారు—ఆ టీచరే అయితే బాగుంటుందని మావారూ అన్నారు— మరి...అందుచేత రేపటినుంచి మీరు రానక్కరలేదు—హఠాత్తుగా మీకిలా చెప్పటానికి నాకూ బాధగానే వుంది— కాని ఏంచేస్తాను? ఇదుగో ఈ నెలజీతం.' అని చెప్పి అప్పటిదాకా గుప్పిటలో పెట్టుకునివున్న నోట్లు కళ్యాణి ముందు చాప మీద పెట్టి వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది

అసలు తను వింటున్నదేమిటో జరుగుతున్న దేమిటో అర్థం చేసుకోలేనిదానిలా గుడ్లు అప్పగించి చూస్తూ వుండిపోయిన కళ్యాణి కొద్దిక్షణాల తరువాత తేరుకుని, 'పాపం, ఇందుకే కాబోలు ఆవిడ ఇవాళ ఎలాగో వుంది— సంవత్సరంపైగా పని చేస్తున్న మనిషిని ఇంక రేపటినుంచి మీ అవసరం మాకు లేదు అని చెప్పటం కష్టమే మరి— ఈమాట చెప్పటానికి ఆవిడ ఎంతబాధ పడిందో ఆవిడ మొహమే చెప్తోంది... స్కూలు టీచరు అయితేనే పిల్లలకీ అన్నివిధాలా బాగుంటుంది. నేనేమీ అనుకోను అని ఏహో నాలుగుమాటలు చెప్పాలి వీళ్ళపాఠం అయిపోయాక.' అనుకుని డబ్బు తీసుకుని పర్సులో పెట్టుకుని మళ్ళీ రోహిణి కాంపొజిషన్ దిద్దటంలో మునిగిపోయింది.

మరో అయిదునిమిషాలు గడిచాయి. అనసూయమ్మ మళ్ళీ గదిలోకి వచ్చి. 'పాపా తలుపులూ అవీ జాగ్రత్తగా వేసుకోండి.' అని కూతురికీ, 'నేను పనిమీద వెళుతున్నాను.' అని కళ్యాణిని వుద్దేశించి అన్నట్లుగనూ అనేసి బయటికి వెళ్ళిపోయింది — వరండాలో జోళ్ళచప్పుడు ఆ తరువాతగేటు తెరిచి మళ్ళీ వేసిన చప్పుడూ అన్నీ స్పష్టంగా తెలిశాయి.

కళ్యాణి మనస్సు చివుక్కుమంది. 'అసలే నాకు ఆదాయం అంతంతమాత్రం —ఇంక ఈ ట్యూషన్‌కూడ పోయిందంటే నేను చాలా ఇబ్బంది పడిపోతాను— మీరు ఏలాగైనా నాకీ వుపకారం చేసిపెట్టాలి.' అని కాళ్ళావేళ్ళాపడి బతిమాలుకుంటానని భయపడి అలాంటి అవకాశం నాకు ఇవ్వకూడదనే ఇలా వెళ్ళిపోయిందా అనిపించింది నోసారి.

'ఛ—అలా ఎందుకనుకోవాలి—ఆవిడ

ఆచరణలో...

నిజంగానే అర్జెంటు ఏవేదైనా వుండి వెళ్ళిందేమో.' అని తనకి తనే నచ్చ చెప్పుకుంది ఆ వెంటనే...

ఏమైనా కళ్యాణి ఆవేళ రోజులా ఉత్సాహంగా చదువు చెప్పలేక పోయింది. —ఆ పిల్లలు అంతకన్నా మన్ను తిన్న పాముల్లా కూర్చున్నారు. ఎలాగో పాఠం పూర్తయిందనిపించింది.

పుస్తకాలు సంచీలో సర్దుకుంటున్న రవి 'టీచర్ రేపటినుంచి మీరు రారా ?' అన్నాడు బిక్కమొహం వేసుకుని.

'నేను రాను బాబూ—మీకింకో టీచరు చెప్తాడు. మీరిద్దరూ బాగా చదువుకుని మంచి మార్కులతో ప్యాసవాలి.' అంది కళ్యాణి, ఇంకా పసితనం అయినా వదలని వాడి మెత్తటి బుగ్గలని ఆపేక్షగా నిమురుతూ.

'అలాగే టీచర్—నమస్తే' అని చెప్పి వాడు లోపలికి వెళ్ళిపోయాడు.

వాడు అక్కణ్ణించి వెళ్ళిపోవటం కోసమే ఇందాకటమంచి కనిపెట్టుకుని కూర్చున్నట్లు రోహిణి అంది మెల్లిగా, 'టీచర్ నేనోమాట చెప్పనా ?'

లేచబోయిన కళ్యాణి ఆమాటలు వింటూ మళ్ళీ కూర్చుంది విస్మయంగా ఆ పిల్లవంక చూస్తూ.

'నాలుగు రోజులనుంచి, మా అమ్మా నాన్నా అస్తమానూ పోట్లాడుకోటమే— అమ్మ ఏదేదో అరుస్తుంది, నాన్న ఇంకా కోపంగా కేకవేస్తాడు. ఆఖరికి నిన్న సాయంత్రం అమ్మని నాన్న కొట్టారు,' అంది రోహిణి కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా.

కళ్యాణి అయోమయంగా చూసింది. 'ఎంతో అన్యోన్యంగ కనిపించే ఈ దంపతుల మధ్య గొడవలు ఎందుకు వచ్చాయి? ఒకవేళ ఏ విషయంలోనయినా భేదాభిప్రాయాలు వస్తే మాత్రం భార్యమీద చెయ్యి చేసుకుంటాడా అతను? ఏమో ఏమిటో ఆ కారణం— అయినా సంసారంలోని లోటుపాట్లని ఇలా ఇంకొకరిముందు వెళ్ళడించుకో కూడదని పదకొండేళ్ళ పసిదానికి ఎలా తెలుస్తుంది...'

'టీచర్' రోహిణి పిలుపుతో కళ్యాణి ఆలోచనలు తెగిపోయాయి.

'మరేమో, అమ్మ అంది...నాన్నగారు అస్తమానూ మీతో ఖబుర్లు చెప్తూ కూర్చుంటారట. మీరుకూడ పాఠం చెప్పటం మానేసి మా నాన్నగారితో నవ్వుతూ మాట్లాడుతారుట—మీ కులమే అలాంటిదిట...'

బుస్సలు కొడుతున్న తాచుపాము పైనుంచి జారివచ్చి తనవడిలో పడినంతగా హడిలిపోతూ ఒక్క ఉదుటునలేచి నిలబడి 'ఇస్, ఇంక చెప్పకు పాపా, సరే, నే వెళ్ళిపోతున్నా' అంటూనే గబగబ బైటికి వచ్చేసింది కళ్యాణి.

అలా ఎవరో తరుముకు వస్తున్నట్లు హడావిడిగా నడుస్తున్న కళ్యాణికి ఒక్క సందేహం వచ్చింది. 'ఈ విడకి, మొగుడి మీద ఈ అనుమానం మొదటినుంచీ వుందా? ఉంటే ఇన్నాళ్లు ఎందుకు వూరుకుంది.' అని.

'ఉహు మొదటినుంచీ వుండివుండదు' అని తన కితనే సమాధానం చెప్పుకుంది. —'సాయంకాలం నేను పాఠం చెప్పటానికి వెళ్లేసరికి ఆయన ఇంట్లో వుండటం తటస్థించి, మరి వేరే హడావిడిపనులు ఏమీ లేకపోతే ఒక్కోసారి పిల్లలు చదువుకుంటున్న దగ్గరికొచ్చి ఏమండి టీచరుగారు మా వాళ్ళ ప్రోగ్రెస్ ఎలావుంది హోమ్‌వర్కు అదీ శ్రద్ధగా చేస్తున్నారా అంటూ వాళ్ళ చదువునిగురించే ఏదైనా అడిగేవారు. నేనూ ఏదో సమాధానం చెప్పేదాన్ని—అప్పట్లో ఆవిడకి ఆ సంభాషణ సహజమే అనిపించేదేమో — కాని నేను ఫలానా అని తెలిశాక ఏనాడైనా నా బుద్ధి వక్రించవచ్చు అనే అనుమానంతో పాటు భర్తమీదకూడ అపనమ్మకం కలగటం ప్రారంభించి వుండవచ్చు' ఆలోచిస్తున్న కళ్యాణి ఒళ్ళు జలదరించింది. 'ఛీ — ఏం మనుష్యులు ?' అనుకుంది కసిగా.

కొద్దిరోజులు గడిచి పోయాయి.

ఓ సాయంకాలం పార్వతమ్మగారి పిల్లలకి పాఠంచెప్పి ఇంటికి తిరిగివచ్చి, తలుపు తాళంతీసుకుని గుమ్మంలో అడుగు పెట్టబోయిన కళ్యాణి ఎదురుగా పడివున్న వుత్తరం తీసుకుని ఆత్రంగా చదువుకుంది....


GOLD SPOT
మజా మజాగా ఉండండి...
గోల్డ్ స్పాట్ త్రాగండి!
గోల్డ్ స్పాట్-ఇప్పుడే మీ కోసం ప్రత్యేకంగా
వాలిచి ఇవ్వబడిందని పించే ఖాజా రుచి.
గుటకలు మింగించే రుచితో, జీవం తొణికిస లాగే
గోల్డ్-స్పాట్. హుషారుతో మీ వంట్లో రక్తం
పరవళ్లు త్రొక్కేటట్లు చేస్తుంది. మజా మజాగ
ఉండండి. గోల్డ్ స్పాట్ త్రాగండి.
ఖాజా రుచి కోసం గోల్డ్ స్పాట్
mcm/pb/15b tel.

...కళ్యాణి పెట్టిన అప్లికేషన్‌కి సమాధానంగా ఒక కంపెనీనుంచి ఇంటర్వ్యూకి వచ్చిన ఉత్తరం అది. కళ్యాణి పొంగిపోయింది. 'దరిదాపు రెండు సంవత్సరాలపాటు పేపర్లో ప్రకటించిన ప్రతి ఉద్యోగానికి అప్లై చెయ్యగా చెయ్యగా ఈనాటికి ఇంటర్వ్యూ అంటూ ఒకటి వచ్చింది. ఇందులో ప్యాసై ఈ ఉద్యోగం అంటూ దొరికితే ఇంక తన సమస్య తీరిపోయినట్లే—ఊరికి ఉత్తరాన ఒకటి దక్షిణాన ఒకటీ అన్నట్లుగా వున్న యిళ్ళకి వురుకులూ పరుగులూమీద వెళ్ళినట్లు వెళ్ళి పాఠాలు చెప్పక్కర్లేదు. హాయిగా ఉదయం పదిగంటలకి వెళ్ళి సాయంకాలం అయిదుగంటలకి వచ్చేయొచ్చు. కావలసినంత తీరిక, విశ్రాంతి, ఏదైనా చదువుకోవచ్చు. పరీక్షలకి కట్టొచ్చు—ట్యూషన్లు చెప్తూ కూడ ఎలాగో టైము చూసుకుని ఆ టైపు నేర్చుకుంది కనక ఈ ఉద్యోగానికి అప్లై చేసే అర్హత వచ్చింది—అసలు టైపు నేర్చుకోమని సలహా ఇచ్చింది ఆ పార్వతమ్మగారే. 'రేపు వెళ్ళగానే ఈ ఇంటర్వ్యూ సంగతి ముందుగా ఆవిడకి చెప్పాలి...' ఉద్యోగం దొరికిపోయింది అన్నంత సంతోషంగా వున్న కళ్యాణికి ఆపూట ఏపనీ చెయ్య బుద్ధికాలేదు — ఏదో వండుకున్నాను అనిపించి, తిన్నశాస్త్రం అయిందనిపించి వంటగది సర్దేసుకుని వెళ్ళి గదిలో కుర్చీలోకూర్చుని ఆ వాళ పార్వతమ్మగారి యింటినుంచి తెచ్చుకున్న నవల తిరిచింది—కొంచంసేపు గడిచిందో లేదో తలుపు తడుతున్న చప్పుడయి ఆ వెంటనే అవి బార్లా తెరుచుకున్నాయి —

ఇంకా నిద్రవేళ కాకపోవటంచేతా, కాస్త చల్లటి గాలి అయినా వస్తుంది అనే ఉద్దేశ్యంతోనూ తలుపులు ఓరగా వేసి వుంచింది—ఇప్పుడు అవి పూర్తిగా తెరుచుకుని లోపలికి రాబోతున్నది పిల్లలెవరో అయివుంటారనుకుని, 'ఎవరూ?'అంటూ కుర్చీలోంచి లేచి కాస్త ముందుకి వచ్చింది. అప్పటికే ఆ వ్యక్తి గడపదాటి గదిలోకి వచ్చి నిలబడ్డాడు. ఆ ఇంటి యజమాని వెంకటేశ్వర్లు.

'ఏం చేస్తున్నావు కళ్యాణీ?' అన్నాడతను—గతుక్కుమంది కళ్యాణి —అసలు

ఆచరణలో ...

వెంకటేశ్వర్లు ఆమె మాట్లాడుకున్న సందర్భాలు చాలా తక్కువ. ఇంటి అద్దె అదీ ఆయనభార్య కాంతమ్మగారే తీసుకుంటుంది — ఎప్పుడైనా ఎదురుపడితే ఏదో మాటవరసకి 'కళ్యాణిగారూ—బాగున్నారా?' అంటూ ఎంతో మర్యాదగా పలకరించేవాడు. ఇప్పుడు ఈ ఏకవచన ప్రయోగం, ఆ మాట్లాడుతున్నప్పుడు అతని గొంతులో ధ్వనించిన చిత్రమైన నవ్వు, అతను నోరు తెరవగానే గుప్పున మొహంమీదికి కొట్టిన వెగటువాసనా కళ్యాణి మనస్సు అతనిపట్ల జుగుప్సతో నిండిపోయేలా చేశాయి—అంతలోనే హఠాత్తుగా గుర్తువచ్చింది, కాంతమ్మగారూ పిల్లలూ ఆ సాయంకాలం వూరికి వెళ్తున్నాం అని చెప్పిన సంగతి—కళ్యాణి వెన్ను జలదరించింది. భయంతో కాళ్ళూ చేతులూ గజగజ వణకసాగాయి — ఏం మాట్లాడాలన్నా నోరు పెగలలేదు... ఆమె మౌనంతో మరికాస్త ధైర్యం తెచ్చుకున్న అతను. 'ఇంటికి వచ్చిన పెద్దమనిషిని లోపలికి రమ్మనీ, కూర్చోమనీ చెప్పకుండా నిలబెట్టేయటం మర్యాద కాదు.' అంటూ హో వెకిలినవ్వు నవ్వుతూ రెండడుగులు ముందుకు వేశాడు.

అతను తనకి మరీ దగ్గరగా వస్తాడేమో తనని తాకుతాడేమో అన్న భయంతో ఒక్క అడుగు వెనక్కివేస్తూ ఏదో అనబోయింది కళ్యాణి.— ఆమెని మాట్లాడనివ్వకుండానే అతనన్నాడు.

'ఇన్నాళ్ళూ నువ్వు సంసారుల పిల్లవే అనుకున్నాను — ఆ మధ్య చంద్రశేఖరం చెప్పాడు నువ్వు ఫలానా అని—అతను నీ వలలో ఎక్కడ పడిపోతాడోఅన్న భయంతో వాళ్ళావిడ నానా గొడవచేసి చివరికి నీ ట్యూషను మానిపించేసిందటగా ... మా ఆవిడా అలాంటిదేలే నీ సంగతి తెలిస్తే, ఇల్లు ఖాళీ చెయ్యమంటుంది నిన్ను — అందుకే దానికి చెప్పలేదు. ఆ రాక్షసి ఇంట్లో వుండగా నాకు అవకాశం దొరికింది కాదు ఇన్నాళ్ళకి అదీ పిల్లలూ శని వదలగడయినట్లు వూరికి వెళ్ళారు... నేను అందంగా లేననుకో— అయినా మీ కులం వాళ్ళకి...'

'షటప్,'...ఇంతసేపూ ఏం మాట్లాడాలో ఎలా మాట్లాడాలో తెలియని దానిలా రాయిలా బిగుసుకు పోయినట్లు నిలబడిపోయిన కళ్యాణి ఒక్కసారి నోరు పెగల్చుకుని శక్తికొద్దీ అరిచింది.

ఒక్క క్షణం బిత్తరపోయాడు వెంకటేశ్వర్లు. కాని అంతలోనే మళ్ళీ ధైర్యాన్ని పుంజుకుని. 'ఈ బడాయి ఖబుర్లకేంలే భోగంబిడ్డవి, పాతివ్రత్యం చేస్తానంటే ఎవరైనా నమ్ముతారా — నీ క్కావలసినంత డబ్బిస్తాను.' అన్నాడు.

కళ్యాణిలో కోపమూ దుఃఖమూ పెల్లుబికి వస్తున్నాయి.

'మీరు నాతండ్రిలాంటివారనుకున్నాను—మీలో ఇలాంటి నీచపుటూహలు వుండటానికి ఆస్కారం వుందనే అనుమానమైనా రాలేదు నాకు...వెళ్ళిపొండి—ఊ' — అపర కాళికావతారంలా వున్న కళ్యాణి ఆజ్ఞాపిస్తూంటే ఇంకా అక్కడ ఒక్క క్షణంకూడ నిలవలేకపోయాడు వెంకటేశ్వర్లు. అతను గుమ్మందాటి వెళ్తూ వెళ్తూ ఓమాట మాత్రం అన్నాడు.

'సరే — ఇవాళ తప్పించుకున్నావు నా యింట్లోవుంటూ నాకు లొంగకుండా ఎక్కడికి పోతావో నేనూ చూస్తాను '

'నేను రేపే ఇల్లు ఖాళీ చేస్తున్నాను' అని భళ్ళున తలుపు వేసేసుకుంది.

'అబ్బ—ఎంత భయంకరమైనరోజు...! గోముఖ వ్యాఘ్రాలలాంటి ఈ మనుషుల మనస్సులలో ఏముందో తెలుసుకోటం ఆ బ్రహ్మతరంకూడా కాదేమో.' అదిరిపోతున్న గుండెలతో నిలబడటానికి కూడ ఓపిక లేనట్లు అక్కడే అలాగే నేలమీద కూలబడి పోయింది.

'రేపు ఈ ఇల్లు ఖాళీ చేసేస్తానని చెప్పాను — తెల్లవారేలోగా మరో ఇల్లు ఎలా దొరుకుతుంది? అసలు ఇలాంటి మనుష్యులమధ్య ఈ వూళ్ళో వుండడం కంటే మరో దగ్గరికి వెళ్ళిపోతేనో.'అనుకుంటున్న కళ్యాణి కళ్ళ ముందు సాయంకాలం వచ్చిన ఇంటర్వ్యూ కార్డు మెదిలింది.' నాలుగు రోజులలో ఇంటర్వ్యూ వుంది — అదృష్టం బాగుంటే వెంటనే ఉద్యోగం రావచ్చు. అది రాకపోయినా బతుకుతెరువుకి లోటులేకుండా చేతిలో

టూ్యషన్లు పోయాయి— పోటన్నింటిని వదులుకుని మరో కొత్తచోటికి పోతే అక్కడా మొట్టమొదట బ్రతుకుతెరువు సమస్య రాదా. ఆ తరువాత అక్కడమాత్రం ఈ అనసూయమ్మ వెంకటేశ్వర్లు లాంటి మనుష్యులుండరా— ఒకరిద్దరికి భయపడి వూరే వదిలి పారిపోవటం వివేకం అనిపించుకుంటుందా.' కళ్యాణి ఆలోచనలు ఒకదరికి రాకుండానే భళ్ళున తెల్లవారింది—ఇంక మరి ఆలోచించటానికిది సమయం కాదనుకుని ఉన్న కాస్త సామాను సర్దుకుని రెండు రిక్షాలు మాట్లాడుకుని ముందు ఆ ఇల్లు కాళీచేసి వో సత్రవుకి వెళ్ళిపోయింది— తరువాత నో నిశ్చయానికి వచ్చి మరో ఇల్లు చూసుకుంది —ఆ వెంటనే జరిగిన ఇంటర్వ్యూలో సెలక్టయి వుద్యోగం కూడ దొరికింది.

ఆఫీసు కంతటికీ ఆడదాన్ని ఒక్కత్తినే అయిపోతానేమో మళ్ళీ ఎలాంటి సమస్యలు తల ఎత్తుతాయో అని మొదట భయంవేసినా తను, కాక మరో ఇద్దరమ్మాయిలు వున్నారని తెలిసి సంతోషించింది—ఇంక జీవితం ప్రశాంతంగా సాగిపోతుంది అనుకుంటున్న సమయంలో మనస్సుచేసిన గారడీకి లొంగిపోయి చిత్రమైన పరిస్థితులలో ఇరుక్కోక తప్పలేదు.

'కాని ...కాని, మురళీకూడ వాళ్ళందరిలాగే నా పుట్టుకని గూర్చి వినగానే ఇంతలా మారిపోతాడని నేను గట్టిగా నమ్మకపోవటమే ఇప్పుడీ దుఃఖానికి కారణం. ...అంతే.' అనుకుంది కళ్యాణి కళ్ళు ఒత్తుకుంటూ. 'ఎంతయినా—అదివరకు ఎన్ని అనుభవాలు జరిగినా ఎంతటి నిరాదరణ లభించినా, ఇవాళ మురళీ ప్రవర్తన వల్ల నా గుండెలకి తగిలినంత లోతు గాయం అదివరకెప్పుడూ తగలలేదు... ఈ దెబ్బ నించి కోలుకోవాలంటే నా కెంత శక్తి కావాలో ఎన్నిరోజులు పడుతుందో...' అనుకుంటూ ఒక్క నిట్టూర్పు విడిచింది.

* * *

తెల్లవారింది—కళ్యాణికి మంచంమీద నుంచి లేవాలనిపించలేదు — నిద్రలేక కళ్ళు మండుతున్నాయి, ఒళ్ళంతా బరువుగా భారంగా వుంది.

'ఉహు ఇవాళ ఆఫీసుకి వెళ్ళలేను' అనుకుంది.

'ఆఫీసు—ఆఫీసుని—తలుచుకుంటేనే తన మనస్సు ఎలాగో అయిపోతోంది— అక్కడ మురళీ కనిపిస్తాడు అన్న ఆలోచనే తన మనస్సుని చిత్రిక పట్టేస్తోంది— ఆఫీసులో తన సీటులో కూర్చుని తల వంచుకుని పనిచేసుకుంటూ చేసుకుంటూ మధ్యలో యాధాలాపంగానో, కావాలనో తలఎత్తి చూసేసరికి మురళీ నవ్వు మొహం కనిపిస్తే మనస్సంతా పులకించి పోయేది—కాని, ఇవాళ అతని మొహంలో ఎలాంటి భావాలు వ్యక్తం అవుతాయి? అసలు ఇదివరకులా తలతిప్పి అతను తనవంక ఎందుకు చూస్తాడు? అతడు విన్నది అతనిలోనే వుంచుకుంటాడా లేకపోతే ఆఫీసులో అందరికి చాటించి చెప్పేస్తాడా? అదే జరిగితే వాళ్ళందరికీ అదివరకులా తకు సాటి ఉద్యోగిని అనే గౌరవం వుంటుందా తనమీద? లేకపోతే ఒకవిధమైన తేలిక భావంతో చూస్తారా? పరిహసిస్తున్నట్లు నలుగురూ తనవంక చూస్తే ఆ చూపులని తను తట్టుకోగలదా — ఆలోచిస్తూంటేనే కళ్యాణికి ఒళ్ళంతా కంపరం పెడుతోంది.


ఏపనీ లేకుండా అలా పడుకుంటే ఆలోచనలతో మనస్సు మరీ వేగిపోతోంది— పోనీ నిద్ర పట్టించుకుందామని బలవంతాన కళ్ళు మూసుకుంటే కళ్ళు మండుతున్నాయేకాని నిద్ర రావటంలేదు. లేచి మొహం కడుక్కుని స్నానం చేసింది—కాఫీ ఆ తరువాత వంట ఎలాగో చేశాననిపించి, అయిష్టంగానే నాలుగు మెతుకులుతిని మళ్ళీ వెళ్ళిపడుకుంది— మెల్లిగా మధ్యాహ్నం గడిచి రాత్రయింది.

మళ్ళీ తెల్లవారింది.

'ఉహు—ఇదేం బాగుండలేదు—ఎన్నాళ్ళని యిలా తప్పించుకు తిరుగుతాను— ఏమైనాసరే ఇవాళ ఆఫీసుకు వెళ్తాను. ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోవలసివచ్చినా సరే ధైర్యంగా నిలబడతాను — మరీ తట్టుకోలేని అవమానమే జరిగితే ఈ వుద్యోగానికి రాజీనామా ఇచ్చేసి మరోటి చూసుకుంటాను.' అని మనస్సుని దిటవు పరచుకొని లేచికూర్చుంది.

పదిగంటలవేళ బస్సుదిగి అరఫర్లాంగు దూరం నడిచి ఆఫీసుగేటులో అడుగు పెడుతూంటే కళ్యాణి గుండెలు దడదడలాడాయి. ఉదయంనుండీ తనకు తను నూరిపోసుకున్న ధైర్యం అంతా ఒక్కసారి దిగజారిపోయి కాళ్ళు గజగజ వణకటం మొదలుపెట్టాయి. తప్పుచేసిన వాడు పోలీసులపేరు చెప్తే వణికిపోయినట్లుగా వుంది ఆమె పరిస్థితి—అలాగే మెల్లిగా లోపలికివెళ్ళి తనసీటులో కూర్చోబోతూ అప్రయత్నంగానే తలఎత్తి మురళీ సీటువంక చూసింది. అది ఖాళీగా వుంది.

'ఇంకా రాలేదులావుంది.' అనుకుంటూ డ్రాయరు తెరిచింది— కొన్ని పేపర్లు టైపు చెయ్యాల్సినవి వుండిపోయాయి. అవి కరస్పాండెన్సు కాదు. అంత అర్జంటూ కాదు. అందుకే రేపు చెయ్యొచ్చు అని లోపల పడేసింది మొన్న వ్యవధిలేక —



రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరింపబడని తమ వ్రాత ప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాత ప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరింపబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరింపబడని నవలల వ్రాత ప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాత ప్రతులతో స్వంత చిరునామాకల, తగు మాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 ఠావు పేజీలు పయిన ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణింప బడుతాయి.

కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరింపబడని కార్టూన్‌లు తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయమంలో ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్‌లు పంపగలరు.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

ఆచరణలో ...

నిన్న తను రాలేదు. ఇవాళైనా ఈ పని పూర్తిచెయ్యాలి అనుకుంటూ టైప్ మిషన్‌కి కాగితం బిగిస్తూంటే.

'నిన్న రాలేదేం' అని పలకరించింది అప్పుడే వచ్చిన తార.

'తలనొప్పిగావుండి ... ' నసిగేసింది కళ్యాణి—

'నిన్న అర్జెంటుగా డిస్పాచ్ కావాల్సిన లెటర్సేవో వున్నాయిట — చెప్పా పెట్టాకుండా నువ్వు ఇంట్లో వుండిపోయావు—బాస్ చిందులు తొక్కేశారనుకో. మురళీధరరావుగారుంటే అంతబాధ లేకపోను. ఆయనకి టైపు వచ్చుగా ... కాని నిన్న వుదయం ఆయన రాలేదు. తనకి వంట్లో బాగుండలేదనీ ఊరు వెళ్తున్నాననీ పదిరోజులు శెలవ కావాలనీ చెప్పటానికి వచ్చారు నిన్న మధ్యాహ్నం. సరే, అప్పుడే ఆయన్ని కూర్చోపెట్టి ఆ నాలుగు లెటర్సూ టైప్ చేయించారనుకో ... ' ఆ చివరి వాక్యాలు చెప్పేటప్పుడు తారగొంతు అదోలా పలికింది. కళ్లు చిత్రంగా చలించాయి.

'నా వెర్రిగాని మురళీ సంగతి నీకు తెలియకుండా వుంటుందా, నేను క్రొత్తగా నీకు చెప్పటం ఎందుకు ?' అన్న భావం తార ధోరణిలో వ్యక్తం అయింది కాని కళ్యాణిమనస్సు వాటిని పట్టించుకునే స్థితిలో లేదు—

తను చెప్పదలచుకున్నది కాస్తా చెప్పేసి వెళ్లి తనసీటులో కూర్చుని తన పనిలో మునిగిపోయింది తార.

కళ్యాణి ఆలోచిస్తున్నది ఒక్క విషయాన్నిగురించే 'మురళీ ఊరికి వెళ్లాడన్నమాట—అతను నిన్న ఉదయం ఆఫీసుకి రాకపోవటానికి కారణం నిజంగా ఒంట్లో బాగుండక పోవటమో లేక నాలాగే మనస్సు బాగుండక పోవటమో—ఏదైనా కావచ్చు — కాని ఊరికి వెళ్లటానికి మాత్రం కారణం ఒక్కటే, వాళ్ల అమ్మా నాన్నా ఉత్తరంలో వ్రాసినట్లుగా పెళ్లిచూపులు జరిగిపోతాయి— వాళ్లు అంతగా వ్రాశారు కనుక ఆ సంబంధానికి ఎలాంటి వంకా వుండివుండదు. మురళీకూడ తన అంగీకారం తెలియజేస్తాడు—కొద్ది రోజులలోనే పెళ్లి జరిగిపోతుంది...' కళ్యాణిచేతులు టైపు చేస్తున్నా ఆలోచనలు సాగిపోతున్నాయి. అవి అలా యింకా ఎంతదూరం సాగిపోయేవో కాని ఇంతలో మేనేజరు రావటం, కళ్యాణికి పిలుపు రావటంతో పనికీ, ఆలోచనలకీ కూడ అంతరాయం కలిగింది.

గట్టిగా వార్నింగు ఇవ్వాలని పిలిపించిన ఆఫీసరు కళ్యాణి మొహం చూస్తూనే మెత్తబడిపోయాడు 'అయ్యో పాపం' అనిపించింది.

'ఏమ్మా, అలా వున్నావు? వంట్లో బాగుండలేదా?' అని కుశల ప్రశ్నలు వేశాడు.

'నిన్నటినుండి ఒకటే తలనొప్పి—నిన్న మీకు చాలా ఇబ్బంది కలిగించాను.' అని కళ్యాణి వినయంగా చెప్పుకోబోతూంటే.

'దానిదేముందమ్మా-ఫరవాలేదు—మనుష్యులు అన్నాక అనారోగ్యాలూ జబ్బులూ రాకుండా వుంటాయా? ఇవాళ పోస్టు చూశాక అర్జెంటు లెటర్సేమైనా వుంటే చేసేసి ఆపని అయిపోగానే యింటికి వెళ్లిపో' అన్నాడు వాత్సల్యం పుట్టిపడుతూండగా.

'ఇప్పుడంత బాధగా ఏంలేదు లెండి— కొంత పేటరు మొన్నటినుండి అలాగే వుండిపోయింది. అంతా పూర్తిచేసే వెళ్తాను.' అంది. ఇంటికి వెళ్లితే మనస్సుకి క్షణం విశ్రాంతి వుండక పోవటమేకాక ఆ ఒంటరి తనం మరీ వెర్రెత్తిం చేస్తుందని.

'సరే నీ యిష్టం' అన్నాడు ఆఫీసరు. ఇవతలకివచ్చి తనసీటులో కూర్చుంటూ అనుకుంది కళ్యాణి మురళీ తననిగురించి ఎవ్వరికీ ఏమీచెప్పినట్లు లేదూ అని — 'లేకపోతే వీళ్లంతా, ముఖ్యంగా ఇందాక అంతసేపు మాట్లాడిన తార తననిగురించి ఏ ప్రశ్నలూ వెయ్యకుండా వదులుతుందా!' అన్నవూహ, ఆ నమ్మకం కళ్యాణికి ఏదో తృప్తిలాంటిది కలిగించింది. మనస్సుకి కొంత రిలీఫ్ దొరికింది.

(ఇంకా ఉంది)


పరీక్షాఫలితాలు
బాపు
శెభాష్ కుమారా! నన్ను గెలిపించావ్! నువ్వు తప్పుతావని మీ అమ్మతో వంద రూపాయలు పందెం కాసాను!
అస్తమానం ప్రేమలో మునిగి పోయినా. ఎప్పుడూ పుస్తకం ముట్టుకోపోయినా తెలుగు సినిమాలో హీరో ఫస్టుక్లాసులో పాసవడం లేదా - నేనూ అంతే అనేవాడివి కదా?
ఈసారి పరీక్ష తప్పావో అప్పగాడ్ని పీకేసి నీచేత గాడ్దులు కాయిస్తాను అని అయ్యగారు అన్నారు... కదా-నా ఉద్యోగం పోకుండా చదవండి చిన బాబుగారూ!
పరీక్ష పోయింది ఎలారా భగవంతుడా అని నేనేడుస్తుంటే - నువ్వేవిటయ్యా మధ్యలో?
పరీక్ష పోయినా ఎంత సంతోషంగా వున్నావే!?
ఇక నిన్ను చదివించడం గిదివించడం లేదు - ఎవడ్నో ఒకణ్ణి చూసి నీకు త్వరగా పెళ్ళిచేస్తాను అన్నాడే, మా నాన.
వారం రోజుల క్రితం ఐదు వేల కట్నానికే ఒప్పుకున్నారు కదా - ఇప్పుడు ఎనిమిది వేలంటారేం?
మా వాడు పరీక్ష తప్పుతాడనుకున్నా నయ్యా!

[గతసంచిక తరువాయి]

మూడు

▣ స్థలం : రెండవ రంగస్థలమే.

[ప్రేమారావు కెప్పెను నానారావుగార్కి కాఫీ యిచ్చి ప్రక్కనే నిలబడ్డాడు. రాధ మేడ మెట్లు దిగి వచ్చింది.]

రాధ : మాణిక్యం.., అమ చాలా హడావుడి చేసేస్తున్నదేమిటి?

ప్రేమారావు : మీకు తెలవదేంటి? పెళ్లి కొడుగ్గారు వస్తున్నారంట...!

రాధ : పెళ్లికొడుగ్గారా..? ఎవరికి?

ప్రేమారావు : ఎవరికేమిటమ్మా...మీకే..!

రాధ : నాకు పెళ్లికొడుకు రావడమేమిటి మాణిక్యం.. నువుగాని అమ్మతో పెటిగ్రాం విషయం చెప్పేశావా? చూస్తూంటే అలానే కనిపిస్తోంది.

ప్రేమారావు : మీరు సెప్పొద్దన్నప్పుడు నస్తే చెబుతానేమిటి..? ఈ తతంగం పెళ్లిసూపుకి లెండమ్మా.. మామూలే.. సరా మామూలే..! మిమ్మల్ని సూడ్డానికి ఎవరో పెళ్లిసూపులకి వస్తున్నారంట.. పెళ్లిసూపులకి... తసా రవలా, రానీండి సెబుతాను..

రాధ : [ముఖంలో రంగులు మారాయి.] పెళ్లొద్దు మొర్రో అని మొత్తుకుంటున్నా అమ్మ యింకా ఈ తంతు మానలేదన్న మాట.

ప్రేమారావు : ఎలా మానార్తరమ్మా.. ఎలా మానార్తరు ? మిమ్మల్నియింటి నుంచి ఎంత తొందరగా సాగనంపుదామా అని ఆమెగోరు, వో యెదురు సూస్తన్నారు. సీరు పెళ్లొద్దని ఎంత మొత్తుకుంటే మాత్రం, ఏం పెయోజనం? అవతల మీ అయ్యగోర్ని సూత్తే ఆయనగో రో మాలోకమయె.., ఆయనకీ ఈ భూపెపంచంతో అసలు సంబాధమే లేదయ్యె. ఇంక మీ మాట ఎవరింటారమ్మా.. ఎవరింటారు?

రాధ : ఏం చెప్పేది మాణిక్యం..నా బ్రతుకిలా తగులడిపోయింది. కడుపులో మాట చెప్పుకుందామన్నా— వినే ఆత్మీయులు లేకపోయింతర్వాత.. ఆ జీవితం వుండీ ఏం సాధించను చెప్పు..?

ప్రేమారావు : అలాగనకండమ్మా.. అలాగనకండి నేనున్నాను, నా గతంలో పేణముంది. నాబొందిలో పేణముండగా మీకెలాంటి కట్టమూ రానివ్వను. మీ వుప్పు తింటూ మీకు అన్యేయం సేసేటోడిని కాదమ్మా నేను.. మీమనసు నాకు తెలుసమ్మా రాధమ్మా.. ఆమాత్రం తెలుసుకోలేకపోతే శాంతమ్మగోరు తెచ్చిన సంబంధాలన్నీ ఎలా తిరగ్గొడుతున్నాను? ఇప్పుడు ఈ సంబంధం కూడా సెడగొట్టాలని శతవిధాలా పెయత్నంసేత్తున్నానమ్మా..మారాధమ్మ గోరికి 'పిచ్చి' అని వోమాట ఆ పంతులుగోరి దగ్గర యేసుండాను. అనరాని మాటే అనుకోండి, కాని పేణం మీదకి వొచ్చింది గనక అనేశాను. నన్ను కమించండమ్మా...

రాధ : నీ మేలు నా జన్మలో మరచిపోలేను మాణిక్యం.. నిన్ను క్షమించడానికి నువు చేసిన తప్పేమీ లేదు.. నువ్వు చేసేదంతా నా మేలుకే..నీ రుణం ఎలా తీర్చుకుంటానో?



ప్రేమారావు: నేనెంత సేత్తే ఏం లాబంలేండి, ఆవొచ్చేవోళ్లు మీకోసం మీ సంసారం కోసం వత్తున్నారా యేంటి? తస్సారవలా డబ్బమ్మా..డబ్బు ఈ డబ్బు పతి యెదవనీ గడ్డి కరిపిస్తాది. మీ కెన్ని అవకరాలున్నాయన్నా పెళ్లి సేసుకోడానికి సిద్ధపడేవోళ్లు బోల్డంత మంది! మీ సవతమ్మగోరు సూడండి.., అయ్యగోరిని ఎందుకు పెళ్లి సేసుకున్నట్టు...? ఆయనగోరి ఆంగ్గ్రం తెలీదుగనకనా? అంతేనమ్మా.. అంతే! లోకమంతా యింతే.. యెదవ యెదవ యెదవలోకమూ యెదవ మనుసులూను.

రాధ : [నిట్టూర్చింది] ఎవ ప్రారబ్ధానికి లోకాన్నని వుపయోగమేమిటిలే? అయితే..ఈ పెళ్లి కొడుకు నిజంగానే వస్తాడంటావా..?

ప్రేమారావు : వస్తాడమ్మా వస్తాడు.. వాడు రాకపోతే మరోడు మరోడు. యెవడో వొకడు వస్తానే వుంటాడు. శాంతమ్మగోరు అలా పెయత్నాలు సేత్తానే వుంటారు..నాక పని సెబుతూనే వుంటారు. తస్సారవలా..సీరలా వుండండమ్మా.., మీకేం బయంలేదు. నేనున్నాను. అలాంటి గోరమేమీ జరక్కుండా నేను సూత్తాను.

రాధ: నాకు నీమీద ఆమాత్రం నమ్మకముంది మాణిక్యం....! నువ్వే గనక లేకపోతే—నేనేమైపోయేదాన్నో.....?

ప్రేమారావు: మీారు దిగులు పడమోకండమ్మా.. పనికిరాని వోడ్ని నేనేటి సేత్తాను? ఆపదకి అడ్డపడేవోరు ఎవరోఒకరు వుంటానే వుంటారు తల్లీ....! అమ్మా....నేనో మాటడుగుతాను....సెబుతావా రాధమ్మా.....

రాధ: ఏమిటది ?

ప్రేమారావు: టెలిగ్రామయ్యగోరు యియ్యాలో రేపో రావాలి గదమ్మా....?

రాధ: [సిగ్గుపడుతుంది].

ప్రేమారావు: అరితస్సారవలా.... నాకు తెలుసులేమ్మా..... నాకు తెలుస . ఆయన యియ్యాలో రేపో వచ్చేస్తారు. అప్పుడు మనకి పూర్తిగా రెస్టు. అంతా యిశ్రాంతే. యింక ఈ పెళ్లిళ్లు తప్పించడాలూ— వచ్చినోళ్లకి రాధమ్మతల్లిమీద సాడీలు సెప్పడాలూ..... యింక వుండనే వుండవు. సేణానికెంతో హాయి....ఏమంటారమ్మా....

రాధ: ఆ మధుర క్షణాలకోసమే నేనూ ఎదురు చూస్తున్నాను మాణిక్యం.....

ప్రేమారావు: తస్సారవలా.... యింకెంతలెండి... యింకెంత....? ఆ.... అమ్మా...., లలితమ్మ ఏం సేస్తోంది......? నిద్రరోతోందా?

రాధ: అవును మాణిక్యం. ఇవ్వేళేమిటో దాని వొళ్లు కొంచెం వెచ్చగా వుంది.....

ప్రేమారావు: డాక్టరోరికి ఫోన్ సెయ్యమంటారేంటి?

రాధ అబ్బే..... మరీ అంత యిదిగా లేదులే...... అదే తగ్గిపోతుంది.

ప్రేమారావు: [ఫోన్‌దగ్గరికి వెళ్లబోయి మానేశాడు.] అమ్మా.... నాకో సిన్న సందేహం.....! మరి.. టెలిగ్రామయ్యగోరు వస్తారుగందా..., అప్పుడు మీా యిద్దరికీ పెళ్లయిపోద్దిగందా....! మరి.... ఆ టెలిగ్రామయ్యగోరికి మన లలితమ్మ గురించి ఆరా వస్తే మీారేమని సెబుతారు?

రాధ: [ముఖంలో మార్పులు వచ్చాయి.]

ప్రేమారావు: ఏంటండమ్మా.... తస్సారవలా..

పాపగోరి వూసెత్తితేసాలు, వీూరు అదోలా అయి పోతారు! లలితమ్మ ఎవరని ఎన్నిసార్లడిగినా సెప్పనే సెప్పరు....? రేపు ఆ పెలి[గామయ్యగోరికయినా సెప్పాలిగా? లలితమ్మ ఎవరూ? ఎక్కడి నుంచి వచ్చిందీ? తల్లెవరూ....? తం[డెవరూ......

రాధ: [కోపంగా] మాణిక్యం....!

[పేమారావు: అమ్మా....! పోనీలేండమ్మా.... పోనీలేండి.... తప్పయిపోయింది. ఇంకెప్పుడూ ఆ వూసెత్తను. [లెంపలేసుకున్నాడు.]

రాధ: [బాధపడిపోతూ] మాణిక్యం... పాప వివరా లెప్పుడూ అడగొద్దని ఎన్నిసార్లు చెప్పాను....? అడిగి— నన్ను రెచ్చకొట్టడమూ మానవు, నాచేత అనిపించుకోవడమూ మానవు.

[పేమారావు: అవునమ్మా.... మీరు సాలాసాలా సార్లు సెప్పారు. యెదవబుద్ధి..... యదవ యదవ బుద్ధాని...... తప్పారవలా..... ఎన్నిసార్లు సెప్పినా గేపకముండి ఏడవదు.... చమించండమ్మా....

[వీధి తలుపు చప్పుడయింది.]

అదిగో ఎవరో వచ్చారు... బవుశా పెళ్లికొడుకు అయివుండాలి....! వీూరు లోపలి కెళ్లండమ్మా.... దయిర్యంగా వుండండి. ఏం సెయ్యాలో నాకు తెలుసులేండి. ......

రాధ: ఈ విషయంలో నువ్వే నాకు ఆప్తుడివి మాణిక్యం.... ఈ గండం కాస్తా గట్టెక్కిస్తే చచ్చి నీ కడుపున పుడతాను....

[పేమారావు: అంతమాటెందుకు లెండమ్మా.... మీూ రెల్లండి.... తప్పారవలా [కసిగా అన్నాడు.]

రాధ: [వెళ్లిపోయింది]

[మళ్లీ తలుపు చప్పుడు]

[పేమారావు: ఎవరిదీ.... వస్తన్నా.... వస్తన్నా.. [తలుపు తీశాడు. పేరయ్యశా[స్త్రి వచ్చాడు] వీూరా పంతులుగోరూ.... పెళ్లి కొడుకనుకున్నా.... పెళ్లి కొడుకు రాలేదుగా.... అయితే— నేను సెప్పింది మరసిపోలేదన్నమాట?

పేరయ్యశా[స్త్రి: [దిక్కులు చూశాడు.]

[పేమారావు: అరి తప్పారవలా.... కెప్టెను దొర గారూ.....? మరేం పరవాలేదు లేండి.... నిద్దర్లో తున్నారు.... ఇప్పుడిప్పుడే మనలోకంలోకి రారు.... రాండి..... రాండి....

పే. శా[స్త్రి: శాంతమ్మగారు లేరూ...?

[పేమారావు: వున్నారున్నారు.... మీూ కోసమే.... అదే, పెళ్లి కొడుక్కోసం ఎదురు సూస్తావున్నారు... కొద్దిగా యింకా కంగారు పడతానే వున్నారులేండి....

పే. శా[స్త్రి: అన్నమాటావున్నమాటే...[వెను తిరిగి చూసి సీతారాంని ఆహ్వానించాడు] సీతారాం గారూ, రండిబాబూ రండి. ఇదే కెప్టెను నానారావు గారి భవంతి.... మీూకు కాబోయే......

[పేమారావు: [స్వగతం అరి తప్పారవలా.. మీూరా వచ్చారూ.....? అయితే పంతులుగోరి పని అయిపోయినట్టే! [పైకి] ఆ.....ఆ..... తప్పారవలా.. అవునండి..... ఇదేనండి..... సాలా గొప్ప బవంతండి... తప్పారవలా..... బవంతి సూత్తే బాగానే వుంటదండి. కానయితే లోపల మనుసులకే కాస్తంత తలకా యలో బు[రకాయ తక్కువండి..... అవునండి.... సిత్తమండి.....ఈ యిసయం పంతులోరికి ముందు గానే తెలుసునండి..... మాటొస్తదని ముందుగానే సేప్పేశానండి....

సీతారాం: [అనుమానంగాచూస్తూ] ఇతనెవరు?

పే. శా[స్త్రి: ఇతనా....? ఇతనో వాగుడుకాయ లేండి..... అతని మాటలు పట్టించుకోకండి .... అలా కూర్చోండి....! చూడండి, ఇక్కడ పెడకుర్చీలో కూర్చున్నారే.... ఆయనే కెప్టెను నానారావు గారంటే....! అంటే మీూ కాబోయే మామగారన్న మాట.... ఒకప్పుడు ఒక వెలుగు వెలిగారు లెండి అన్నమాటా వున్నమాటే.... ఇప్పుడు కాస్త మతి స్థిమితం తప్పింది.... అంతకి తప్పితే తక్కిన దర్జా కేమీూ లోపం లేదు....

సీతారాం: నమస్కారమండి.....

కె. నానారావు: [గొణుగుడు ఆరంభించారు] శ[తువులు.... పట్టుకోండి....! జవానులూ..... ధైర్యంగావుండండి...ధైర్యంగా ముందుకునడవండి. శ[తుసైన్యాలు పారాచూట్‌లలో దిగుతున్నారు... ఈ యుద్ధం జీవితాలతో చెలగాటమాడే యుద్ధం... శ[తువుల్ని రానివ్వద్దు... దొరికినచోటే కాల్చి పారె య్యండి... దయాదాక్షిణ్యాలు లేకుండా కాల్చిపారె య్యండి... పాడు యుద్ధం... పాడు యుద్ధం... ఫయిర్... ఫయిర్... చంపండి... కాల్చండి...

సీతారాం: [బెంబేలు పడతాడు]

పే. శా[స్త్రి: అన్నమాటా వున్నమాటే. ఆయనకి మతి స్థిమితం లేదని చెప్పాకదండీ... ఆయన్నేమీూ కదపకండిప్పుడు... మనం కూడా యుద్ధానికి వెళ్ల వలసి వస్తుంది...ఆయనగారి మొదటి భార్య పోయిం దగ్గర్నుంచీ యిదే పరిస్థితి...

[శాంతమ్మ గుమ్మందాకా వచ్చింది మాణి క్యాన్ని పిలుస్తూ]

అదిగో ఆవిడే శాంతమ్మగారు... కెప్టెను నానా రావుగారి ద్వితీయం..అంటే మీూ కాబోయే అత్త గారన్నమాట....

సీతారాం: నమస్కారమండి అక్కయ్యగారూ...

శాంతమ్మ: అంతా బావున్నారానాయనా...?

పే. శా[స్త్రి: బావుండడానికి వెనకాల ఎవరూ లేరమ్మా... అన్నమాటే వున్నమాటే... అబ్బాయి గారు వంటరివాళ్లు... ఆయనగారి మాట వేద వాక్యమై తీరాల్సిందే... ఆ... అమ్మాయిని చూపిం చడం అయిపోతే... మిగతా విషయాలు తీరిగ్గా మాట్లాడుకోవచ్చు...

శాంతమ్మ: ఆ... [[పేమారావుతో] మాణిక్యం... అమ్మాయిని కాఫీ పట్టుకురమ్మని చెప్పు...

[పేమారావు: మీ కంగారు తగ్గిందామ్మా...? [శాంతమ్మ కొట్టబోగా పరుగెత్తాడు].

పే.శా[స్త్రి : మీరిలా వచ్చి కూర్చోండి..

శాంతమ్మ : [కూర్చుంది]

పే.శా[స్త్రి: ఆఁ.. అదీ.. అబ్బాయి చాలా వున్నత కుటుంబంలోని వ్యక్తమ్మా.. చెప్పానుగా వెనకాల నా అన్నవాళ్లెవరూ లేరు. పెద్ద బిజినెస్ వ్యాపారం.. లక్షల మీద పని అనుకోండి.. పెద్ద బిజినెస్ వ్యాపారం అవడం మూలాన ఎప్పుడూ దేశమంతా తిరుగుతూ వుంటారు. [సీతారాంతో] సీతారాంబాబుగారూ చూడండి... అన్నమాటా వున్నమాటే.. శాంతమ్మ గారున్నారు చూశారూ.. ఆమెగారిది పేరుకు తగిన స్వభావం.. ఆమెగారు తలచుకుంటే కొండ మీద కోతైనా దిగి రావాల్సిందే.. అమ్మాయికి తగిన గుణగణాలు పిలో వున్నాయని.. ఈడూజోడూ బాగుంటుందని నేనూ అమ్మగారూ నిర్ణయించు కున్నాం. అందుకే సంబంధం పోనివ్వకుండా మళ్లీ మళ్లీ మీ కోసం తిరగాల్సి వచ్చింది. అమ్మాయిని చూడండి.. ముహూర్తాలు కూడా దగ్గర్లోనే, వున్నాయి.. ఆ మూడు ముళ్లూ వెయించెయొచ్చు. ఏమంటారండీ శాంతమ్మగారూ..?

శాంతమ్మ : నేనేమంటాను..? మీరు పెద్దవారు. మీరెలా చెప్తే అలానే.. కట్నాలూ కానుకలూ విష యంలో కూడా ఏమీ వెనకాడ నక్కర్లేదు.. మాకు మా[తం వెనకాల ఎవరున్నారు గనక?

పే.శా[స్త్రి : అన్నమాటా వున్నమాటే.. దాని కేముంది లెండి.. అమ్మాయిని రమ్మంటారా..? ఆ తతంగం కాస్తా పూర్తికానిచ్చేద్దాం..

శాంతమ్మ : ఏడీ వీడు..? వోరి మాణిక్యం.. వోరి మాణిక్యం.. అమ్మాయినిలా రమ్మను..అల్లుడు గారికి కాఫీ తీసుకు రమ్మను..

[పేమారావు : [కొంతసేపటికి కాఫీకప్పులతో [పత్యక్షమయ్యాడు

శాంతమ్మ : అదేమిట్రా.. అమ్మాయిని తీసుకు రమ్మంటే నువు తెచ్చావేం..?

[పేమారావు : అమ్మాయిగారు రానంటున్నా రమ్మా..

శాంతమ్మ ఏమది?

[పేమారావు : పెళ్లొద్దంటున్నారు.. ఆమె గోరికి యిష్టం లేదట..!

శాంతమ్మ : అది అలానే అంటుంది..నువ్వుండు.. నేను తీసుకు వస్తాను..[సీతారాంతో] మీరేమనుకో కండి బాబూ.. పెళ్లిచూపులంటే మా రాధకి వల్ల మాలిన సిగ్గు.. [లోపలికి వెళ్లింది.

[పేమారావు: [సీతారాంకి కాఫీ యిస్తూ] బాబూ.. అమ్మాయిగోరికి ఇప్పుడప్పుడే పెళ్లి సేసుకోవాలని లేదండయ్యా... ఇబ్బంది పెడితే మనకే నట్టమేమో.. మీరే యోసించుకోండి..

[శాంతమ్మ బలవంతంగా రాధని తీసుకొచ్చి సోఫాలో కూర్చోపెట్టింది. లోపల లలిత ఏడుపు వినవచ్చింది. శాంతమ్మ లోపలికి వెళ్లింది. ఆ పిల్లని కొడుతున్నట్టు తెలియవచ్చింది. లలిత ఏడుపు తారస్థాయి నందుకుంది..

రాధ ఆ ఏడుపు వింటూ భరించుకోలేకపోయింది.. వెంటనే లేచి స[రున లోపలికి వెళ్లిపోయింది. ఆ వెళ్లిపోవడంలో రాధని పరీక్షగా చూశాడు సీతారాం...]

సీతారాం : [లేచాడు. సం[భమంగా ఆనందంగా ఆశ్చర్యంగా అన్నాడు] రాధా....!

[అందరూ తెల్లబోయి చూశారు.]

పే.శా[స్త్రి : అయితే బాబూ.., అమ్మాయి మీకిదివరకే తెలుసా?

సీతారాం : తెలుసా ఏమిటండీ..? రాధ..నా రాధ!

[పేమారావు : అరి తప్పారవలా..?

పే.శాస్త్రి : ఏమిటి మీరంటున్నది?

సీతారాం : అవునండి.. రాధ..నారాధ! రాధకీ నాకూ ఇదివరకే పెళ్లయిపోయింది. రాధ నాభార్య..! రాధా.. నన్ను గమనించకుండానే వెళ్లిపోయావా రాధా..

ప్రేమారావు : [ఆశ్చర్యానందాలతో] అరి తస్సార దవలా.. పెళ్లిగ్రామయ్యగోరే..? రాధమ్మగోరూ.. రాధమ్మగోరూ.. [సంభ్రమంతో లోపలికి పరుగెట్టు కెళ్లాడు.]

శాంతమ్మ: [వచ్చింది] ఏమిటి శాస్త్రిగారూ.. వీరేమిటి అంటున్నారు? ఈయన కేమన్నా మతి చలించిందా?

సీతారాం : లేదమ్మా.. లేదు. చెడిన మతి తిరిగొచ్చింది. రాధ నా భార్య. మాయిద్దరికీ యిదివరకే పెళ్లయిపోయింది. రాధా నేనూ కాలేజీలో ప్రేమించుకున్నాం. దేవుడు గుళ్లో తాళి మినహాగా పెళ్లి కూడా చేసేసుకున్నాం. నేను అదృష్టవశాత్తూ ఫారిన్ వెళ్లాల్సి వచ్చింది. ఫారిన్ నుంచి రాగానే పెద్దల సమక్షంలో భార్యాభర్తల మనిపించుకోవా లనుకున్నాము. అనుకున్నట్టుగానే తిరిగివచ్చాను. మాకు నాలుగైదేళ్ల ఒక పాప కూడా వుండాలి.. ఏదీ.. ఎక్కడ..? మా పాపెక్కడా..?

శాంతమ్మ : ఇదంతా నిజమా..? నాకేం నమ్మకం కల్గడం లేదు.. కలలాగా వుంది...

సీతారాం: కల కాదమ్మా..నిజం..! ఏదీ నారాధేది? నా రాధని అడిగి చూడండి.. నన్ను ఇందాక చూల్లేదు చూస్తే అమాంతం ఆనందంతో పరవశించి పోయి వుండేది. నన్ను వుక్కిరిబిక్కిరి చేసేసేది..

[ప్రేమారావు రాధని తీసుకొచ్చాడు]

సీతారాం: రాధా..... [ఆనందంగా అన్నాడు]

ప్రేమారావు: అరుగోనమ్మా మీ పెళ్లిగ్రామయ్య గోరు.....మీ కలలు పండాయమ్మా......తస్సారవలా......ఇయ్యాల ఎంత మంచి రోజు?

రాధ: [సీతారాంని బాగా పరికించింది. ఆమె ముఖంలో రంగులు మారాయి. సీరియస్‌గా అంది] మాణిక్యం!

ప్రేమారావు: అమ్మా.......

రాధ: ఏమిటీ నాటకమంతా.....?

సీతారాం: రాధా......! నేను రాధా, నేను! నీ సీతారాంని. నన్ను గుర్తు పట్టలేదా? వోహో కోప మొచ్చిందా? [తేలిగ్గా నవ్వాడు] క్షమించు రాధా...! మూడేళ్లన్నది అయిదేళ్లయింది. ఫారిన్ వెళ్లే ఛాన్సు మళ్లీ మళ్లీ వస్తుందో లేదోనని మరో రెండేళ్లు అక్కడే వుండిపోయాను. నా చదువు పూర్తయిపోయింది. నా స్వార్థబుద్ధితో నిన్ను యిన్నేళ్లూ ఒంటరిదాన్నిచేసి ఎంతో కష్టపెట్టాను.. నన్ను క్షమించు రాధా........!

రాధ: ఏమిటిదంతా.....? నా కళ్లముందు ఏం జరుగుతున్నది........? ఇదంతా నిజమా? [ఆవేదనగా అంది]

సీతారాం: ఏం....? అంత ఆశ్చర్యంగా వుందా రాధా........? నే నింతలో వస్తానని నువ్వూహించ లేదా? మోసంచేసి వెళ్లిపోతాననుకున్నావా....? నువ్వూహించడంలో పొరపాటు లేదుగాని...... నేనంత దుర్మార్గుణ్ణి కాదు రాధా.....! ఇప్పుడు నువు అంతగా ఆశ్చర్యపోతున్నావంటే—కారణం

పద్మవ్యూహం

నేను అర్థం చేసుకోగలను. ఇన్నేళ్లూ నిరాశతో జీవించావు. నేను తిరిగి రాననుకున్నావ్. నేను వచ్చాను. నువ్వు ఆనందంలో నిన్ను నువు మరచిపోతున్నావు. నేను వచ్చానంటే నీ కది కలగానూ, మాయగానూ అనిపించడంలో ఆశ్చర్యంలేదు. రాధా.... నీ కోసమే నేను తిరిగొచ్చాను రాధా.....ప్రతి క్షణమూ—ప్రతి నిమిషమూ లెక్కించుకుంటూ—రెక్కలు కట్టుకు నీ ముందు వాలాను. కాలేజీలో నువ్వూ నేనూ......అబ్బా......ఆ మధురోహల్లో తేలిపోతూ వచ్చాను......రాధా....అలా చూడకు.... అలా చూడకు రాధా.....

రాధ: అస లెవరు నువ్వు......? నీకేం కావాలి? చెప్పు......

సీతారాం: అదేమిటి రాధా.....? నీకే మయింది? నన్నే మరిచిపోయేస్థితికి వచ్చావా? నేను రాధా.... నేను! తారా చంద్రుల సాక్ష్యంగా వేణుగోపాల స్వామి ఆలయంలో నిన్ను వివాహం చేసుకున్న వాడిని......నీ భర్తని.....

రాధ: ఛీ....నోర్ముయ్......!

సీతారాం: అను, రాధా......అను. నీ యిష్ట మొచ్చినట్టు అను. నువ్వు ఏమన్నా పడతాను. అంతేగాని......నన్ను ఎరగనట్టు అలా చూడకు.... ఆ చూపులు నేను భరించుకోలేను.

రాధ: చాలించు నీ నాటకం......!

సీతారాం: నాటకం......? హు.... నాటకం! అవును రాధా..., నేనే నాటక మాడుతున్నాను. అవును. నే నాడేదంతా నాటకమే. తెలియనివాళ్లకి అలానే అనిపిస్తుంది. ప్లీస్ నీ వుగ్రరూపం చాలించు. నలుగుర్లోనూ నన్నిలా అవమానిస్తావని కలలో గూడా అనుకోలేదు. రాధా, ఇంత కఠినంగా ఎలా మారిపోయావు......?

రాధ: కల్లబొల్లి కబుర్లు కట్టిపెట్టి మర్యాదగా వెళ్లిపో.....

సీతారాం: రాధా...నువ్వెంతగా మారిపోయావు. ఆనాడు మనం తిరిగిన తిరుగుళ్ళు.....చేసిన చేతలూ.....వూసుల బాసలూ..... అన్నీ గాలిలో కలిసిపోయాయా.......?నాకోసం ఎదురు చూస్తూ వుంటావని......రాగానే......నన్ను చూడగానే సంతోషంతో పెనవేసుకు పోతావనీ.....ఏమేమో తియ్యగా కమ్మగా వూహించుకుంటూ వచ్చాను.. .పెళ్లి చూపులకని వచ్చిన నన్ను చూసి.....ఒక్కసారిగా ఆశ్చర్యపోతావనీ.......ఆనందాంబుధిలో తేలిపోతావనీ తలుస్తూ వచ్చాను.....కాని, నువ్వు అసలు నేనెవరో ఎరగని స్థితిలో వున్నావు. ఇంతకంటే అవమానం ఏం కావాలి? చాలు రాధా చాలు. ఈ అవమానం చాలు. అంతగా నా వునికి నీకు గిట్టనట్టయితే వెళ్లిపోతాను......కాని.....నాదో చిన్న రిక్వెస్టు... నేను ఫారిన్ వెళ్లేప్పటికి నువు గర్భవతివి. నా అంచనా నిజమైతే మనకో అమ్మాయో అబ్బాయో వుండాలి........అవునా......? నే వెళ్లిపోతాను... నీ జ్ఞాపకంగా ఆ పాపనైనా ఇవ్వు. ఆ పాపలో నిన్ను చూసుకుని సంతృప్తి పడతాను. నా జీవిత మిలాగే నిరాశా నిస్పృహలతో నిన్ను జపిస్తూ గడిపేస్తాను. సరేనా......? ఏదీ.....పాప ఎక్కడ.?

రాధ: పాపే......! పాప గురించి కూడా నీకు తెలుసా? భగవాన్......! ఇదెక్కడి పరిక్ష నాకు?

ప్రేమారావు: రాధమ్మా.....ఒకసారి గేపకం సేసుకోండమ్మా.......మీతో పరిసయం లేందే ఎందుకలా అంటారు? అంతగా ఎందుకు ప్రాదేయ పడతారు?

శాంతమ్మ: పాప......పాప...... అంటుండే గాని.....ఈ రహస్యం ఎప్పుడూ తెలవనివ్వందే...... అమ్మా.....ఎంత రహస్యంగా ఉంచావే తల్లీ....! ఇంత కథ ఉందని నా కెలా తెలుస్తుందీ? ఎంత తల్లి ప్రాణం కాకపోతే—పాపని అనాథ శరణాలయంలో ఉంచడానికి ఒప్పుకుందా? తండ్రి అనాథ శరణాలయాలు కట్టించారు. ఎంత చెడ్డా ఆయన బిడ్డకదా.....దయ తలిచి ఏ అమ్మ కన్న బిడ్డనో పెంచడానికి తెచ్చుకుందీ అనుకున్నాం. హవ్వ హవ్వ.. గౌరవం ప్రతిష్ఠగల కుటుంబం......! కాలేజీ నుంచి వస్తూ వస్తూ పిల్లని వెంట బెట్టుకు వచ్చిం దంటే శీలాన్ని ఎలా శంకిస్తాము? అమ్మా..... అమ్మా.....! ఇదా పాపాయి వెనకాల రహస్యం...? చెప్పొద్దూ, నాకూ అనుమానంగానే ఉండేది. లోకులు కాకులు, ఏమనుకునిపోతారో అని నోరు మూసుకు కూచున్నాను......దిక్కుమాలిన కాలేజీ చదువులు, దిక్కుమాలిన కాలేజీ చదువులాని.....

రాధ: అమ్మా.....ఏమిటి మీరు మాట్లాడు తున్నది.....? ఈ దుర్మార్గుడు చెప్పేదంతా మీరు నమ్ముతున్నారా....? ఇత నెవరో మోసగాడమ్మా... నన్ను వంచించడానికీ—మన కుటుంబం పరువు ప్రతిష్ఠలు మట్టి కలవడానికీ వచ్చిన మోసగాడు. నాకూ యితనికీ అసలు సంబంధం లేదమ్మా... నే నెప్పుడూ యితని ముఖమన్నా చూసి ఎరగను. ఏం మాణిక్యం....నువ్వూ నమ్మడం లేదుకదూ... నన్ను నమ్మడం లేదుకదూ....? [తండ్రి తగ్గరికి వెళ్లింది] నాన్నా.....వీళ్లంతా నన్ను పిచ్చిదాన్ని చేసేస్తున్నారు నాన్నా! నన్ను ఈ బారినుంచి రక్షించు.. ఇతనికీ నాకూ సంబంధం లేదని నువ్వయినా చెప్పు నాన్నా.....! [కుమిలిపోతూ తండ్రి కుర్చీ పక్కనే కూలబడింది.]

పే. శాస్త్రి: సీతారాం బాబుగారూ....పరిస్థితి చాలా దూరం వచ్చేసింది. ఈ విషయం మాట వరసకన్నా—ముందుగా నాతో చెప్పలేదేమండీ....

సీతారాం: చెప్పాను కదండీ...ఒక్కసారిగా రాధని ఆనందాశ్చర్యాల్లో ముంచెయ్యాలని నా ప్లాను. అందుకే ముందుగా ఈ విషయం మీతో చెప్పలేదు. అప్పటిలో నాకున్న అనుమానాలు నాకూ ఉన్నాయి. రాధ పెళ్లయిన ఆడది. మళ్లీ పెళ్లిచూపులకి ఒప్పుకుంటుందీ అంటే నాకు నమ్మకం కుదరలేదు. అయినా, చూస్తే తెలుస్తుందికదా, అనుకున్నాను. అలాగే తెలిసింది. నా రాధ పెళ్లి చూపులకి అంగీకారంగా లేదని కళ్లారా చూసి తెలుసుకున్నాను. [శాంతమ్మతో] ఏమండమ్మా.....నా మాటలమీద మీకు గురి కుదరకపోతే.....ఇదో ఈ ఫోటో చూడండీ.

గ్లాక్సో మిల్క్ ఫుడ్ పాపలను ఆరోగ్యంగా పుష్టికరంగా ఉంచుతుంది





మీపాప గ్లాక్సో పాప యేనా?

మీ పాపకు మొదటినుంచి గ్లాక్సో మిల్క్ ఫుడ్ ఇవ్వండి. గ్లాక్సో మిల్క్ ఫుడ్ సంపూర్ణమైన పాపల ఆహారం. ఇది పాపల ఎముకలు, కండరాలను పెంపొందించి, నెత్తురు వర్ధించగల ఆహారం. గ్లాక్సో మిల్క్ ఫుడ్—భారత దేశంలో పాపలకు ప్రప్రథమంగా మిల్క్ ఫుడ్ తయారుచేసిన వారి నుంచి మీకు వస్తోంది.

[జేబులోంచి తీసిస్తాడు]

[అందరూ ఆశ్చర్యంగా చూశారు దాన్ని]

ప్రేమారావు: అవును. . తస్సారవలా....., ఇది రాధమ్మగారి ఫోటోయే. సందేహం లేదు. పక్కనున్నది ఈ అయ్యగారే.

శాంతమ్మ: [రాధకి చూపించింది] చూడు, ఈ ఫోటో చూడు.....! ఇంతకంటే ఏం ఆధారం కావాలి? సంగనాథిలా కబుర్లు చెబుతున్నావా? నమ్మించి ద్రోహం చెయ్యకుండా నీ కోసం, నీ ప్రేమకోసం రాధా అంటూ వచ్చిన వాడికి చెయ్యదగిన సత్కారం ఇదా? ఎవరన్నా వింటే నవ్విపోతారుగాని....., వెళ్ళు....వెళ్ళి అతని కాళ్ళమీదపడి క్షమాపణ చెప్పుకో.......

సీతారాం: ఉండండమ్మా...., నా రాధని బాధ పెట్టకండి. రాధ ఏమీ ... వద నివ్వండి. నిజా నిజాలు నా రాధకి తెలుసు. తెలియకపోతేకదా మీరంతగా చెప్పడం.......?

శాంతమ్మ: ఇంతకంటె నిజా నిజాలేం కావాలి బాబూ....., చదువుకునేప్పుడు ఏదో తప్పు చేసింది. నువ్వు బుద్ధిమంతుడివి గనక మోసం చెయ్యకుండా 'నా రాధ నా రాధ' అంటూ వచ్చావు. అదే యింకొక డైతే నా అంతేల ఫారిన్‌లోనే దేన్నో ముడేసుకుని వుండేవాడు. అమ్మాయి తరఫున నేను క్షమాపణ కోరుకుంటున్నాను.... దాని తప్పు మన్నించు నాయనా........ ఇంతగా తెగిస్తుందని ఎప్పుడూ అనుకోలేదు. ఇంకా ఈ లోకం కాబట్టి అమ్మాయి గారి అటు ... తిరుగుతున్నారు....లేకపోతేనా...?

సీతారాం: ఇందులో రాధ తప్పు కూడా ఏమీ లేదండి....తప్పంతా నాదే. ... త్వరగా ... రాలేకపోయాను. రెండు సంవత్సరాలు ఆలస్యమై పోయింది. కట్టుకున్న భార్యకి రెండు సంవత్సరాలు ఎడబాటనమంటే భరించదానికి మాట....! రాధ ఓర్పుకి నా పరీక్ష అయిపోయింది. ఇప్పుడు నా ఓర్పుకి రాధ పరీక్ష పెడుతోంది.....! అది నా దురదృష్టం....

ప్రేమారావు: అయితే పెళ్ళిగానం యిచ్చింది మీరేనా బాబూ......?

సీతారాం: పెళ్ళిగానా.....?

ప్రేమారావు: అవును...

రాధ: రుక్మిణ్ణీ.... చెప్పు పెళ్ళిగానం కూడా నువ్వే యిచ్చావా? నువ్వే యిచ్చావని అంటున్నావా?

సీతారాం: [నవ్వాడు] రాధా...., ఏ అర్ధంలేని ఆవేశంతో మాట్లాడుతున్నావు... పెళ్ళిగానం నే నిచ్చింది కాకపోతే ఏ కుంకవేసిస్తారు....? 'రాధా' 'రాధ' అని నన్ను మురిపించి పిలిచేది మరచేవా....? ఎందుకు రాధా...అర్ధంలేని పరీక్షలు...? నా ఓర్పు పరీక్షకి.....ఇంత పెద్ద శిక్షా....?

ప్రేమారావు: ఆరి తస్సారవలా...

రాధ: మోసం...! ఇంతదారుణమైన మోసం ఎక్కడా వుండదు. నన్ను ఈ మనిషి ... చేస్తున్నారు. మోసం. . . . మోసం . . . . ఇతన్ని వెళ్ళిపొమ్మను. . . . ఇక్కడి నుంచి వెంటనే వెళ్ళిపొమ్మను. . . . .! శాస్త్రిగారూ,

పద్మవ్యూహం

ఇతనెవరో నాకు తెలియదు. నిజంగా నాకు తెలియదు. దయచేసి వెళ్ళిపొమ్మని చెప్పండి. . . . ప్లీజ్. . . . అమ్మా. . . . అమ్మా. . . . . నా మాట వినమ్మా. ఇతనికి నాకూ సంబంధం లేదమ్మా. . . . నా మాట వినమ్మా. . . .

శాంతమ్మ: ఛీ అమ్మాయీ. . . ., పుస్తెల సంబంధాలు అంత ఇటుకుబ్బి తెగిపోదానికేం గాజుల బేరం కాదు. పెళ్ళంటే బొమ్మలాటనుకుంటున్నావా. . . .? నూరేళ్ళపంట! ఈ బుద్ధి ముందే ఏమయింది లేదో? పెళ్ళి చేసుకున్నప్పుడు లేంది ఇప్పుడు అనవసరంగా ఆయాసపడ్డంలో అర్ధంలేదు.

రాధ: నాన్నా. . . మీరన్నా చెప్పు నాన్నా. . . నా మాట ఎవరూ నమ్మటంలేదు నాన్నా. . . .! నన్ను ఏడిపించొద్దు. . . . నా జీవితంలో చిచ్చు పెట్టొద్దని ... ఈ ... ప్రమేయం చాదు నాన్నా. నామాట ఎవరూ నమ్మడం లేదు. నిజం చెప్పినా నామాట నమ్మడం లేదు. నువ్వన్నా చెప్పు నాన్నా. . . . ఇతన్ని నా కళ్ళెదుట నుంచి తప్పుకోమని చెప్పునాన్నా. . . .! నాన్నా. . . . .

కె.నారాయణరావు: లేదు లేదు. మనకి మనంగా ... పైనా మీదికి యుద్ధానికి వెళ్ళం. దురాక్రమణ చెయ్యడం మన రక్తంలోనే లేదు. యుద్ధం ఆగి పోతుంది. . . . సంధి ప్రయత్నాలు జరుగుతాయి. తప్పకుండా జరుగుతాయి. . . . ...

రాధ: [భోరుమని ఏడ్చింది]

శాంతమ్మ: ఆ . . . . ఇక్కడికే బుర్రలున్న వాళ్ళనందర్నీ వెర్రోళ్ళని చేసేశావు. ఇంక ఆ బుర్ర లేనాయన నమ్మాలి నీ మాటలు. . . . చాలు చాల్లే!!

సీతారాం: రాధా, నువు నా ఓర్పుకి పెట్టిన పరీక్ష చాలు. ఈ ఉత్తరాలు చదువు. [జేబులోంచి తీశాడు] చదివి. . . . వీళ్ళందరికీ చెప్పు. ఇప్పటి దాకా నువ్వాడిందంతా బ్రహ్మాండమైన నాటకమని చెప్పు.

[ఉత్తరాలు ప్రేమారావుకి ఇచ్చాడు. వాటిని అందరూ చూశారు.]

ప్రేమారావు: అరి తస్సారవలా. . . . [ఉత్తరాలు రాధకి చూపించాడు]

రాధ: [ఉత్తరాలు చూసింది. ... మతి పోయింది.] మైగాడ్. ఏమిటీ వింత, ఏమిటీ మోసం! భగవాన్. . . . ., నన్నీ విషమ పరీక్ష నుంచి తప్పించు ఈ ఆపదనుంచి కాపాడు.

శాంతమ్మ: అమ్మా. . . . నీ నాటకం యిక కట్టిపెట్టు. చాలా బాగా అభినయించావుగాని. . . . వెళ్ళి ఆయనతో క్షమాపణ చెప్పుకో. ఇన్నాళ్ళూ మహూర్తాలున్నాయి. తొందరగా నాలుగు అక్షింతలు వేసుకుని శుభ్రంగా కాపురం చేసుకో. ఎందుకీ అనవసరం గొడవ. . . . .?

ప్రేమారావు: అమ్మా. . . . రాధమ్మా. . . . అమ్మగారిమాట యినండమ్మా. . . .

శే.శాస్త్రి: అన్నమాటా వున్నమాటే. అర్ధంకాని చిక్కు దారిలకి బతుకు బలై పోవడమెందుకు తల్లీ. అమ్మగారు చెప్పినట్టు వినండి. . . .

రాధ: [భరించుకోలేని ఆవేదన ఆపుకోలేక— ముఖాన్ని చేతుల్తో కప్పుకుని లోపలికి పరుగెత్తు వెళ్ళింది ఏడుస్తూ]

సీతారాం: నా రాధ ఎంతగా మారిపోయింది? జీవితంలో యిలాంటి విషమ పరిస్థితి ఎదుర్కోవలసి వస్తుందని ఏనాడూ ఊహించలేకపోయాను. కట్టుకున్న భార్యే నన్ను కాదంటే—ఇంతకంటే అవమాన మేముంది? ఇంతకంటే విచిత్ర మేం కావాలి? ఏమిటీ విపరీతం? రాధ యిలా ఎందుకు మారి పోయింది? ఇదంతా చూస్తుంటే నామీద నాకే నమ్మకం పోతోంది.

శాంతమ్మ: నువ్వేం మనసు కష్టపెట్టుకోకు నాయనా. . . .! ఆ ... పిల్లకి ... ఉంది. ఆయన మనుషుల్లో వున్నా లేనట్లేలెక్క. ఇది అలాగే తయారవుతోంది.

ప్రేమారావు: తస్సారవలా. . . ., నాకూ అనుమానంగానే వుంది. మంచి డాక్టరుకి చూపిస్తే బాగుంటుందేమో!

శే. శాస్త్రి: అన్నమాటా వున్నమాటే.... అలా చెయ్యండమ్మా.......

సీతారాం: ఇంక నేను సెలవు తీసుకుంటాను. అక్కయ్యగారూ....! రాధమీద ఎన్నో ఆశలు పెట్టుకు వచ్చాను. అన్నీ అడియాసలై పోయాయి. అంతా దైవ ఘటన! ... అన్ని వుంది, అంతకు మించిన ... వుంది. అందా దాన ధర్మాలు చేసేసి—... ఏ ... అనుకుంటాను. నాకిప్పుడు ... ఒక్కటే ... వైరాగ్యం....!

శాంతమ్మ: అలా అనకు నాయనా.....! ఇంత చిన్న ... అంత వైరాగ్యం పనికిరాదు..... అమ్మాయి కుదుట పడుతుంది. మళ్ళీ మీ మీ జీవితాలు స్థిరపడతాయి.....దైవం మీద భారం వెయ్యండి....

సీతారాం: ఇంక చెయ్యగల్గిందేమీ! ఏమో.... ఆ దేవుడేం చెయ్యదల్చుకున్నాడో? ఎలా జరిగేది అలా జరుగుతుంది. ... అక్కయ్యగారూ..... ఒకసారి నా రాధని కళ్ళారా చూసుకోనివ్వండి....

శాంతమ్మ: ఎక్కడికి వెళ్తారు.....?

సీతారాం: జీవితంలో నిరాశ చెందిన వాడికి ఎక్కడకని ...? శ్రీశైలం..... కాశీలో.... సముద్రాలో.......ఏదో ఉంటూనే వుంటాను. ఆ......నా రాధతో చెప్పండి. ఆఖరి క్షణం వరకూ ఆమెనే ప్రేమిస్తూ వుంటానని— రాధని ప్రేమించే హృదయం వేరెవ్వరికీ దక్కదని చెప్పండి. ఇదే......నా ... ఆఖరి సారిగా చూసుకోనివ్వండి. రాధ పూర్తిగా మారిపోయింది. పోనీ యింకా ఎలా చూస్తుందో ఏమో...! అక్కయ్యగారూ.......మా ... తల్లయినా తండ్రయినా మీరే....ఎలా చూస్తారో ఏమో....!

శాంతమ్మ: మీ లాంటి వాళ్ళు వదిలిపోతుంటే నేను చూడలేను బాబూ! ఊరుకోండి ఊరుకోండి. రాధ మళ్ళీ మామూలు మనిషి అవుతుంది. దాని కేలాంటి వ్యాధీ ఉందని ఇప్పుడేగా తెలిసింది....

చూడాలి. అంతవరకూ మీరు ఇక్కడే ఉండాలి...

సీతారాం: నేనా....? ఇక్కడా....?

శాంతమ్మ: అవును. ఇక్కడే. ఇక్కడ మీకు ఏలాంటి ఇబ్బందీ లేకుండా చూడ్డానికి నేనున్నాను. సరేనా?

సీతారాం: మీ వంటి పుణ్యాత్మురాలికి [illegible] నా థాంక్స్. కాని, మీ అభిప్రాయం [illegible] [illegible] — నేనా [illegible] ఎలా ఉండగలను! అని నాకు [illegible]...

సి. శాస్త్రి: అమ్మగారూ వస్తున్నారు. మీ రలా అనొద్దు. అంతా సర్దుకు పోతుంది, కొన్ని రోజులు ఓపిక పట్టండి బాబూ....!

(సీతారావు: అమ్మ బాబోయ్....! మీ ఇక్కడే ఉండండి. [illegible] [illegible] నాకు తెలుసు. [illegible] [illegible] నాకు తెలుసు. [illegible] [illegible] [illegible]

శాంతమ్మ: [illegible] ....?

(సీతారావు: [illegible] ... [illegible] బాబూ! [illegible] మీరు [illegible] ... [illegible] అలాగే [illegible]. కాని, [illegible] [illegible] [illegible] పోతుంది బాబూ.... [illegible] [illegible] ... మీరు [illegible] ... [illegible] ... [illegible]! [illegible] ... [illegible] ...

[illegible] [illegible]

సీతారాం: [illegible] ... [illegible]! [illegible] ... [illegible] ... [illegible] ...? [illegible] ... [illegible]! [illegible] ...! [illegible] ... [illegible] ... [illegible] ...? [illegible] ... [illegible] ... ఆ ... [illegible]!— [illegible] పేరు పెట్టారు?

(సీతారావు: లలిత బాబూ లలిత!

సీతారాం: లలితా....? ల..లి..త..! ల.. బాగుంది, చాలా బాగుంది!

పేరు, [illegible] [illegible] కూడా [illegible]! [illegible]...., ఆ [illegible] [illegible] నాకు [illegible] .... నాకు [illegible]....!

సీతారాం: అవో.... అలానా....?

శాంతమ్మ: [illegible] [illegible] [illegible]. [illegible].... మీ [illegible] [illegible], [illegible] [illegible].

(సీతారావు: [illegible]...., నాకు [illegible]....! [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]? [illegible].... మీ


[illegible]

సి. శాస్త్రి: అమ్మగారూ వస్తున్నారు.... [illegible], [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]...

శాంతమ్మ: [illegible] శాస్త్రులుగారూ..! [illegible] [illegible], [illegible] [illegible] [illegible] ...

(సీతారావు: అవునండి, అవును. [illegible], [illegible]... [illegible] [illegible], [illegible] [illegible] [illegible]. [illegible]

పేక ముక్కలతో తమాషాలు!



దివ్యదృష్టి

మీ స్నేహితులలో ఒకరిని 1-10ల మధ్య ఏదో ఒక అంకెని మనస్సులోనే ఎన్నుకోమనండి.

తర్వాత ఒక పేకని తీసుకుని కలపమనండి. కలిపిన తర్వాత పేక పైనుండి ఎంత అంకెని తలచుకున్నాడో అన్ని ముక్కలని లెక్కపెట్టి చివరి ముక్కని చూసి అదేమిటో గుర్తుంచుకోమనండి. (అంటే, తలచిన అంకె '6' అయితే ఆరో ముక్క ఏదో చూసి దానిని గుర్తుంచుకోవాలన్నమాట.)

ఇదంతా జరిగేటప్పుడు మీరు అటు వైపు తిరిగి ఉండండి!

ఆ తర్వాత మళ్ళీ తిరిగి పేకని తీసుకుని మీ వెనుక తీసుకోండి. తీసుకున్న తర్వాత 10 ముక్కలని లెక్కపెట్టండి. లెక్కపెట్టేటప్పుడు వాటి వరుస మార్చాలి. ఆ వరుస మారిన పేక ముక్కల దొంతరని పైన పెట్టాలి. బయటికి మాత్రం 20 ముక్కలని లెక్కపెడుతున్నట్టు చెప్పండి!

తర్వాత పేకని ముందుకి తీసుకు వచ్చి అంకెని ఎన్నుకున్నవారిని ఆ అంకె ఏదో అడగండి.


ఆ అంకెతో లెక్క మొదలు పెట్టండి. ఒక్కొక్క ముక్కగా కింద వేస్తూ ఉండండి. 20 అంకె రాగానే మనస్సులో గుర్తుంచుకున్న ముక్క ఏమిటో అడగండి.

దాని తిరగ వెయ్యండి!

—ద్రష్ట

రంగుల రాట్నం

ఎండమీబా



డా॥ కొసరాజు ...రావు

అమీబా అంటే చాలమంది విని ఉండక పోవచ్చు. కాని జీవశాస్త్రం చదువుకొన్న విద్యార్థులకందరికీ ఇది పరిచయమే. అమీబా స్వేచ్ఛాజీవి. మంచినీటి చెరువుల్లో, ఒక్కరిని బాధ పెట్టకుండా తన ఆహారం ఏదో తింటూ జీవిస్తూ ఉంటుంది.

అలాంటి అమీబాకు సంబంధించినవి ఎండమీబా జాతులు. ఇవి స్వేచ్ఛగా జీవించకుండా ఇతర జీవుల శరీరాల్లో జీవిస్తూ ఉంటాయి. మనిషి కూడా వీటి దాడికి గురి అవుతాడు.

ఎండమీబా హిస్టోలిటికా అనేది ముఖ్యంగా గమనించవలసిన జాతి. అమీబా లాగే ఇదికూడా చాలా సూక్ష్మమైనది. పెద్ద ప్రేవుల గోడలు దీని నివాసం. సన్నితమైన ఆ గోడలు దొల్చి, పుళ్ళు చేసి చీము నెత్తురు తెప్పిస్తాయి. ఈ కారణంగా ఈ క్రిమి బాధితుడైన మనిషి రక్త భేదులకు గురి అవుతాడు.

ఎండమీబాకి స్థిర రూపం ఉండదు [అమీబాలకీ అంతే] శరీరం బయట నిత్యం మారుతూ ఉంటుంది. శరీరం పైన ఒకటి రెండు చోట్ల తాత్కాలిక నిర్మాణాలు ఏర్పడతాయి. వీటిని మిథ్యాపాదాలంటారు. వీటి సహాయంతో ముందుకు పోతుంది. ఎండమీబా బయటకు మలం ద్వారా వచ్చినప్పుడు సాధారణంగా రక్షక పొర ఏర్పరచుకొంటుంది. అలా బయటకు రాబట్టే అది మరొక అతిథిని చేరుకోడానికి అవకాశం కల్గుతుంది. బయట ప్రపంచంలో చాలా కాలం బ్రతికి ఉండగల్గుతాయి. ఈగలు, అజాగ్రత్త వల్ల, అపరిశుభ్రత వల్ల ఈ రక్షక పొరలు ఇతరుల ఆహారంలో చేరి, శరీరంలోకి ప్రవేశిస్తే వారికి ఈ వ్యాధి రావడానికి అవకాశం ప్రమాదం ఉంది.

రక్షక దశలో ఉండే కాలంలో ప్రతి ఎండమీబా నాలుగు భాగాలుగా చీలి నాలుగు జీవులుగా ఏర్పడుతుంది. తల్లి తన వ్యక్తిత్వాన్ని త్యాగం చేసి, యవ్వనంలో ఉండే నాలుగు పిల్లలేర్పడతాయి.

కొన్ని సందర్భాలలో ఎండమీబా పేగు నాళం వదలి, రక్తంలోంచి ఇతర అవయవాలు కాలేయం, ప్లీహం మొదలైనవి చేరుకొని అక్కడ పుండ్లు ఏర్పరిచే ప్రమాదం కూడా ఉంది.

మన శరీరంలో ఇదేకాక మరికొన్ని ఎండమీబా జాతులున్నాయి. ఎం. జింజివాలిస్ అనేది దంతాల చిగుళ్లలో ఉంటుంది. జనాభాలో సగానికి సగం పైగా మనుష్యుల్లో ఉంటుంది. ముద్దు పెట్టుకొనే సమయంలో ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి చేరుతుంటుంది. ప్రతిమనిషి చిన్నప్పటి నుండి ముద్దులకు గురి అవుతాడు కాబట్టి ఇది అంటుకోకుండా ఉండడానికి అవకాశం ఉంది. దీనివల్ల పయోరియా వస్తుందని కొంత కాలం వాదించారు, చిన్నతనంలోనే పళ్ళూడిపోతాయని. కాని దీనివల్ల ఏ రోగం రాదని గ్రహించారు. చిన్నపిల్లలకు కూడా ఈ క్రిమి ప్రవేశానికి అవకాశం ఉన్నా భగవంతుడి కృపవల్ల నిరపాయకరమైన క్రిమి అయింది.

పద్మవ్యూహం

గారింటో పెళ్ళంటే సామాన్యమేమండి మరి...?

పే.శాస్త్రి : అన్నమాటా పున్నమాటే. ... క్రమం అన్నారు మరి.... కానివ్వండి....

సీతారాం : అంతవరకు ఇది వుంచండి.

[పందరపాయల తాంబూలం చేతుల్లో పెట్టాడు]

పే.శాస్త్రి : పంచదారపాయితే...? ఆయురారోగ్యాభివృద్ధిరస్తు.... చాలునారు చాలా ... పసందుమన్నారా

[వెళ్ళిపోయాడు]

కె.నానారావు : [లేచాడు] వచ్చేశారు.... వచ్చేశారు శత్రువులు. కోటలో పాగా వేసేశారు. సైన్యం.... దుర్మార్గం... వైరివాళ్ళని నమ్మొద్దు..! అదిగో దాడులు చేస్తున్నారు.... కమాండర్ ... కమాండర్!

ప్రేమారావు : అమ్మబాబో....! అది వస్తా రవాలా ఊరుని కిప్పుడే యుద్ధమొచ్చిపడింది... ఎవరూ కదలకండి.... ఇక్కడే వుండండి... [దగ్గరికి వెళ్ళాడు]

కె.నానారావు : కమాండర్.... కమాండర్!

ప్రేమారావు : యస్సార్!

కె.నానారావు : అయాం వ్యాకులేటెడ్ యువర్ హొంటెన్ డిసిప్లిన్.... యువార్ డిసొబిడియంట్ ఫెలో....!

ప్రేమారావు : యస్సార్....! అలక్ష్యమైపోయింది సార్.... మన్యల్లో వైనావాళ్ళు సార్.. అన్నొచ్చారు సార్.... ఇదిగో సార్.... ఏం పోట్లా, ఇదిగోసార్ మీ తుపాకీ.... [అప్పు బాదించాడు] అంతా యుద్ధానికి రెడీ సార్....!

కె.నానారావు : కమాండర్.... కమాండర్. ట్రూప్స్ రెడీయా.....?

ప్రేమారావు: యస్సార్

కె.నానారావు : పెరేడ్.... అటెన్షన్!

[ఒక్కొక్కళ్ళనీ పరీక్ష చేసుకుంటూ వస్తున్నాడు. కాంతమ్మ దగ్గరికి వచ్చాడు. ఎగాదిగా చూశాడు] ఎవరు వీడు....? మిలిటరీ రూల్సు తెలియని దక్షిణాదో.... పెరేడ్‌కి చీరకట్టుకునా వచ్చేది....? యు ఆర్ అన్‌ఫిట్ టుబి ఎ సోల్జర్.... కమాండర్.... కమాండర్...

ప్రేమారావు : యస్సార్......!

కె.నానారావు : పనిష్మెంట్....! పనిష్మెంట్ టు ది వాగ్గమన్.....!

ప్రేమారావు : యస్సార్......!

కె.నానారావు: [పేరయ్య శాస్త్రిని చూశాడు] యూ ఫూల్. హౌ నాసెన్స్ డిడ్ యు హెల్ యూ. ఎన్నిసార్లు చెప్పాను నీకు? బూటుకి పాలిష్ చేసుకోవాలని తెలీదా...? ఏమిటీ పంచెకట్టు...? కండీ యూ అర్మీలో వుండడానికి నువ్వు తీసికట్టు... డిస్మిస్...! డిస్మిస్ అయ్ సే...!

పే.శాస్త్రి: అమ్మబాబోయ్...! ఇంతముసలితో పంచె విప్పేయ్యమంటా డేమిటీ, ఖర్మ...!

కె. నానారావు: డోన్ట్ టాక్...!

[సీతారాంని చూశాడు. ఎగాదిగా చూశాడు] హు ఆర్ యూ?... కమాండర్... కమాండర్...!

ప్రేమారావు: యస్సార్...! ఈయస్సార్...,మన అల్లుడుగారు సార్...!

కె. నానారావు: నో నో... ఎ—స్పయ్! ఎ—స్పయ్ ఇన్‌ఔది బెటాలియన్...! అన్‌టాలరబుల్... అన్‌టాలరబుల్... మీరంతా ఏం చేస్తున్నారు...? కళ్ళు తెరిచి చూడండి...! కమాండర్... కమాండర్..

ప్రేమారావు: యస్సార్...!

కె. నానారావు: పనిష్ హిమ్...! పనిష్ హిమ్ టు డెత్...!

ప్రేమారావు: యస్సార్...!

కె. నానారావు: [ఖాళీగా వున్న చోటుకి వెళ్లాడు అక్కడ పాప నిలబడి వుండడం చూశాడు.] కమాండర్...! కమాండర్...!

కె. నానారావు: హుయీజ్ ఆబ్సెంట్ హియర్...?

ప్రేమారావు: రాధమ్మ తల్లిసార్... లీవు శాంక్షన్డ్ సార్...!

కె. నానారావు: హోకే, హోకే! టేక్ దిస్ బేబీ అవుట్...! అరుగో శత్రువులు...! వచ్చేస్తున్నారు. బాంబులు ప్రేల్తున్నాయి...! తప్పుకోండి...తప్పుకోండి... ఈ పాపని తీసుకుపో... యుద్ధరంగం నుంచి పారిపోండి...పారిపోండి... [తుపాకి ఎత్తాడు.

[అందరూ ఒక్కొక్కరుగా వెళ్లి పొమ్మన్నట్టు సంజ్ఞచేశాడు ప్రేమారావు. సీతారాం పాపని ఎత్తుకుని శాంతమ్మతో లోపలికి వెళ్లాడు. పేరయ్య శాస్త్రి హడలిపోతూ బయటికి పరుగెత్తాడు].

కె. నానారావు: కమాండర్... కమాండర్...!

ప్రేమారావు: యస్సార్...!

కె. నానారావు: వేరీజ్ దట్‌స్పయ్... డెడ్ ఆర్... ఆలైవ్...?

ప్రేమారావు: డెడ్‌సార్...!

కె. నానారావు: అహహహ్హా...! స్పయ్ డెడ్...! గూఢచారి చచ్చాడు...! అంతిమ విజయం మనదే. మనమే గెలిచాం... మనమే గెలిచాం. శత్రువులు చచ్చారు. ధర్మం గెలిచింది. దుర్మార్గులు నశించారు..

ప్రేమారావు: యస్సార్... యస్సార్...!

కె. నానారావు: కమాండర్... కమాండర్...! [గుండెనొప్పితో ఒరిగి పోబోయాడు.]

[అతన్ని నెమ్మదిగా తీసుకువచ్చి టోపీ, తుపాకీ, తీసి యథాస్థానంలో వుంచేశాడు. కూర్చో పెట్టాడు. గ్లాసుడు మంచినీళ్ళు కూజాలో నుంచి వంచి పట్టించాడు.] యుద్ధం ఆగిపోయింది సార్... మీరు కూర్చోండి రెస్టు తీసుకోండి...

కె. నానారావు: [నీరసంగా అన్నాడు] కమాండర్... కమాండర్...?


ప్రేమారావు! యస్సార్! [ప్రేక్షకుల వైపు తిరిగి] హెూల్ ట్రూప్స్ కిస్‌మిస్! [అని నవ్వుకుంటూ నానారావుకు శాల్యూట్‌కొట్టి విశ్రమించాడు.]

[తెర]

(ఇంకా ఉంది)


1970లో మీ రాజకీయ పరిజ్ఞానం?

1. ఈ బొమ్మ




అ. ఒక ప్రముఖ సినిమాతారది.
ఆ. ఒక ప్రఖ్యాత గాయకుడిది.
ఇ. ఒక అమాయకుడిది.
ఈ. తెలిసినట్టే ఉండి తెలియని వారిది.

2. ఈ బొమ్మ



అ. ఒక పార్టీ ఎన్నిక గుర్తు.
ఆ. దేవదానవులకి ఇష్టమయినది.
ఇ. సర్వరోగ నివారిణి.
ఈ. ఇద్దరుని శుభ్రం చేసేందుకు వాడే ద్రావకం.

3. ఈ బొమ్మ




అ. డబ్బులువేసుకునే పెట్టె.
ఆ. లాటరీల 'డ్రా'లో వాడేపెట్టె.
ఇ. కాగితాలు దాచుకునేది.
ఈ. అక్షయపాత్ర [19...మోడల్.]

4. ఈ బొమ్మ




అ. 1969 లో అందరినోటా ఉన్న సరికొత్త 'జోక్'.
ఆ. 90 సంవత్సరాల వయస్సుదాటిన ఒక వృద్ధ నాయకుని దీనాలాపన.
ఇ. రా—ప— ఎన్నికలో రుజువు అయిన 'శాశ్వత సత్యం'.
ఈ. రాత బాగు పడటానికి కాపీ పుస్తకాలలో వాడే వాక్యం.

5. ఈ బొమ్మ




అ. సెక్యులర్ సిద్ధాంతాలకి చిహ్నాలు
ఆ. పురాతన కళాఖండాలు.
ఇ. గణిత శాస్త్రంలో సాంకేతిక చిహ్నాలు.
ఈ. చంద్రమండలంలో అపోలో నావికులకి దొరికిన వస్తువులు.

6. ఈ బొమ్మ



అ. 100 కోట్లకి చిహ్నం.
ఆ. సజీవ దహనంయొక్క అవశేషం.
ఇ. కుడ్య లిఖిత సాహిత్యం.
ఈ. పరాన్న భోజన సిద్ధాంతం చిహ్నం.

(జవాబులు 64 వ పేజీలో చూడండి)



పదేళ్ల ప్రాయంలోనే వైణిక విద్వాంసురాలైన

చిరంజీవి గాయత్రి

'పండిత పుత్రః శుంఠః' అనెడి నానుడిని 'పండిత పుత్రః ప్రయోజకః' అని మార్చివేసింది పదేండ్ల వైణిక విద్వాంసురాలు గాయత్రి

రేడియోలో త్యాగరాజ కీర్తనలు వినిపించే టప్పుడల్లా, గాయత్రి అక్కడే నిలబడి ఆ పాటయొక్క రాగాన్ని, తాళాన్ని తన మనస్సులో నాటుకునేట్టు అయిదేండ్ల ప్రాయాన్నుండే అలవాటు చేసుకుంది. అంతేగాదు — వాళ్ల అమ్మ వీణ వాయిస్తుంటే, ఆమె చేతి వ్రేళ్లు ఎలా వీణను మీటుతున్నాయో గమనిస్తూ, 'అమ్మా అమ్మా నాకు కూడా వీణ నేర్పమ్మా' అని పదే పదే అడిగేదట. అమ్మాయిలోని ఉత్సాహాన్ని, ఉద్వేగాన్ని ఆమె తల్లి తండ్రి యిద్దరూ హర్షించి, అయిదవయేటనే గాయత్రికి వీణ పాఠాన్ని నేర్పడం ప్రారంభించారట.

ఒకసారి వింటే చాలు, వెంటనే ఆదేలా గాయత్రి వీణను మీటగల్గడాన్ని చూచి ఒక ప్రక్క ఆశ్చర్యపడుతూ మరొక ప్రక్క 'దైవదత్తమయిన వాణి' పసిపాపకు అబ్బినందుకు మురిసిపోయేవారు ఆమె తల్లి తండ్రులు. ఇలా నాలుగు సంవత్సరాలు యింట్లోనే వాళ్ళ తల్లి కమలా అశ్వద్ధామ వద్ద శుశ్రూషచేసి, వీణ వాయించడంలో గాయత్రి అమోఘ ప్రజ్ఞను సంపాయించింది.

తన ముద్దుల కూతురి వీణా ప్రావీణ్యతను తండ్రి అశ్వద్ధామ పదిమందికి వినిపించి, వారి ఆశీర్వాదాన్ని గాయత్రిపై కురిపించడంతో యీ పదేండ్ల బాలిక వైణిక జీవితం ప్రారంభమైంది

చిరంజీవి గాయత్రికి ఈమని శంకరశాస్త్రిగారి వీణ అంటే చాలా యిష్టం. 'హిమగిరి తనయే హేమలతే' 'చిన్నంచిరు కిలియే కన్నమా' పాటలను వీణపై మీటుతుంటే, కటిక రాళ్లు కూడా కరుగుతాయా అనిపిస్తుంది. ఈ పాప తోడిరాగం, మాల్కోస్, శంకరాభరణం తన స్వంతం చేసుకునిందా అనిపిస్తుంది

రాగం, లయ, తాళంను క్రమబద్ధంగ సాధన చేసిన గాయత్రికి మున్ముందు ఉజ్వల భవిష్యత్తు ఎదురు చూస్తున్నది 'పిట్ట కొంచెము కూత ఘనము' సామెత గాయత్రి పట్ల నూటికి నూరుశాతం వర్తిస్తుంది.

—శ్రీనివాస్ ●

సినిమా

పిండికేటు కాంగ్రెసు నాయకుడు, మాజీ లోక్‌సభ స్పీకరు అయిన శ్రీ నీలం సంజీవరెడ్డికి హోటల్ అశోకాలో జులై 18న ప్రముఖ నిర్మాత శ్రీ డి వి ఎస్. రాజా షడ్రసోపేతమయిన విందు నిచ్చారు. మద్రాసులో రెండు రోజులు మకాం చేస్తున్న శ్రీ రెడ్డిగారితో చలనచిత్ర ప్రముఖులు కాస్సేపు ముచ్చటించడానికై యీ విందు యేర్పాటు చెయ్యబడినట్టు శ్రీ డి. వి ఎస్ రాజా వ్యక్తపరిచారు. శ్రీ సంజీవరెడ్డి తమకిచ్చిన విందుకు, మిత్రులందరితో సంభాషించే అవకాశం



'విజయం మనదే'లో రామారావు

కల్పించినందుకు రాజాగారిని అభినందిస్తూ దేశం అల్లకల్లోలం గాకుండా వుండడానికి సినిమావాళ్లు యితోధికంగా సహాయం చెయ్యాలని వుద్బోధించారు ప్రముఖ హీరో శ్రీ రామారావు రెడ్డిగారికి సమాధానమిస్తూ యిలా పేర్కొన్నారు

'నాటి ఎన్ ౨ ఎఫ్ నుండి మొన్నటి వరదబాధితులవరకు మేము చేస్తున్న సేవ జగద్విదితమే. ఏ ప్రజల ఆదరణతో మేము యీ స్థితిని అందుకున్నామో, ఆ ప్రజలకు, దేశానికి ఎప్పుడు, ఎలాంటి సేవ చెయ్యడానికి వెనుకాడము. కానీ జాతీయ నాయకులయిన రెడ్డిగారిలాంటి వారు దారి చూపించి మీరు యిలా చెయ్యండి అంటే మేము ఆ మార్గాన్ని అనుసరించగలమని హామీ యిస్తున్నాను' - అన్నారు.

* * *

శ్రీ మాతా పిక్చర్స్ 'పెద్దలు మారాలి' చిత్రం షూటింగు జరుగుతోంది ఆగస్టు తొలి వారంలో అయిదు రీళ్ల పిక్చరు సిద్ధం అవుతుంది మూడు పాటలు రికార్డయ్యాయి పిక్చరైజేషన్ అయ్యాయి. భయం భయంగా ఉందమ్మా అనేపాటను మాస్టర్ అక్కినేని మీద చిత్రీకరించారు 'మాయదారిలోకం పోకడ చూడు' అనే వీధి నాట్యాన్ని గీతాంజలిపైన బేబీ పద్మిని మీద చిత్రీకరించారు ఇప్పుడు శ్రీ ఘంటసాల పాడినపాట 'కన్నీటిలోకి రగిలింది జ్వాల' అనే దుఃఖ గీతాన్ని మూడు కుటుంబాలపై చిత్రీకరిస్తున్నారు

రమణారెడ్డి, నిర్మల, గుమ్మడి అంజలి, జమున మొదలైన ప్రముఖులు ఉన్న ఈ చిత్రానికి పాటలూ మాటలూ కె రామలక్ష్మి రాస్తున్నారు డైరక్షన్ పి సి. రెడ్డి నిర్మాణ కార్యక్రమాలని శ్రీమతి సరోజిని నిర్వహిస్తున్నారు శ్రీమతి రామలక్ష్మి రాసిన మరోకథ తమిళంలో నిర్మిస్తున్నారు.

* * *

మీ అభిమాన హీరోలు నటిస్తున్న కొత్త చిత్రాల వివరాలని ఈ దిగువ యిస్తున్నాను ...



ఇటీవలనే మదరాసు అశోకా హోటల్‌లో శ్రీ నీలం సంజీవరెడ్డి గౌరవార్థం, ప్రముఖ తెలుగుచిత్ర నిర్మాత శ్రీ డి వి ఎస్ రాజు విందుచేశారు. శ్రీయుతులు ఎన్. టి రామారావు, రాజసులోచన, చంద్రకళ, సూర్యకాంతం, శాంతకుమారి, సావిత్రి, జమున ప్రభృతులు హాజరయ్యారు.

ఏ. నాగేశ్వరరావు

అన్నపూర్ణా పిక్చర్స్ నిర్మించే సాంఘికంలో అక్కినేని నాయకుడు పినిసెట్టి వ్రాసిన కథను వి మధుసూదనరావు దర్శకత్వంలో శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు హైద్రాబాదు సారథి స్టుడియోలో నిర్మిస్తున్నారు. షూటింగు ఆగస్టు ఆఖరి వారంలో వుండగలదని తెలుస్తూంది.

* * *

విశ్వభారతి ప్రొడక్షన్ ప్రత్యగాత్మ దర్శకత్వంలో నిర్మించనున్న చిత్రానికి ముళ్లపూడి వెంకటరమణ కథ, మాటలను వ్రాస్తున్నారు జి. రాధాకృష్ణమూర్తి నిర్మించే యీ సాంఘికంలో జమున, నాగేశ్వరరావు నాయకీ నాయకులుగా నటిస్తారు. అక్టోబరులో సారథి స్టుడియోలో షూటింగు ప్రారంభమవుతుంది ఈ చిత్రానికి తాతినేని చలపతిరావు సంగీతాన్ని, రామకృష్ణరావు ఛాయా



'ఇద్దరమ్మాయిలు'లో శోభన్ బాబు, వాణిశ్రీ.



"కిలాడీసింగన్న"లో కల్పన, రాజబాబు

గ్రహణాన్ని నిర్వహిస్తారు. సహాయ భూమికల్లో సూర్యకాంతం, రాజబాబులు కనిపిస్తారు.

*　　*　　*

నవభారత్ ప్రొడక్షన్ అక్టోబరులో ప్రారంభించనున్న సాంఘిక చిత్రంలో కూడా అక్కినేని నాయకుడు. పి. వి సుబ్బారావు, జి. నాగేశ్వరరావులు యీ సంస్థకు అధినేతలు. నాగర్‌కోయిల్ పద్మనాభన్ వ్రాసిన కథకు, పినిసెట్టి మాటలను సమకూరుస్తున్నారు. హైద్రా

సినిమా

బాదులో నిర్మింపబడే యీ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు.

*　　*　　*

జెమినీ స్టుడియో అధినేత స్వర్గీయ ఎస్ ఎస్. వాసన్‌గారి కుమారుడు బాల సుబ్రహ్మణ్యం కలర్‌లో ఒక సాంఘికాన్ని నాగేశ్వరరావు నాయకునిగా నిర్మించే యేర్పాట్లను పూర్తిచేసినట్టు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని వి. మధుసూదన రావు డైరెక్టు చేస్తారు.

*　　*　　*

'సిపాయి చిన్నయ్య'ను నిర్మించిన రామానాయుడు నవంబరులో అక్కినేనితో మరొక సాంఘికాన్ని నిర్మించే ప్రయత్నాల్లో నిమగ్నులై వున్నారు ప్రముఖ రచయిత్రి కోడూరి కౌసల్యాదేవి వ్రాసిన 'ప్రేమనగర్' నవలను, ఆచార్య ఆత్రేయ భావ గర్భితమయిన రచనా ప్రాభవంతో తెర కెక్కిస్తున్నారు ఈ చిత్రానికి కె. వి. మహదేవన్ సంగీత సారథ్యాన్ని, కె. ఎస్ ప్రకాశరావు దర్శకత్వాన్ని నిర్వహిస్తారు.

*　　*　　*



'సుగుణసుందరి కథ'లో దేవిక

ప్రేక్షకుల అభిమాన ధనాన్ని సంపాయించిన సంస్థల్లో పి. ఏ. పి. కూడా ఒకటి. పి. వి. సుబ్బారావు నిర్మించనున్న ఈ సాంఘికానికి తాతినేని రామారావు దర్శకుడు. హైద్రాబాదులో నవంబరు మాసంలో సెట్స్‌కు వెళ్ళనున్న ఈ చిత్రంలో జయలలిత, నాగేశ్వరరావులు నాయికా నాయకులుగా నటిస్తారు.

*　　*　　*

'అన్నదమ్ములు' చిత్రాన్ని నిర్మించిన డి. బి. ఎన్. అండ్ డేగా అధినేతలు తమ రెండవ చిత్రాన్ని హీరో నాగేశ్వర రావుతో నిర్మించే ప్రయత్నాల్లో వున్నారు.

సినిమా డైరీ

- హీరో నాగేశ్వరరావు జులై నెలలో అశోక్ మూవీస్, మాధవీ కంబైన్స్, జగపతి ఆర్ట్సు పిక్చర్సు షూటింగు కార్యక్రమాల్లో పాల్గొన్నారు
- హీరో రామారావు జులై నెలలో ఎన్టీ ఆర్ ఎస్టేట్స్, కౌముదీ ఆర్ట్సు పిక్చర్స్, నవశక్తి ప్రొడక్షన్స్ షూటింగు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
- హీరో కాంతారావు జులై నెలలో పి ఎస్ ఆర్. పిక్చర్స్, స్వరాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్, కౌముదీ ఆర్ట్సు పిక్చర్స్ షూటింగుల్లో పాల్గొన్నారు.
- హీరో శోభన్‌బాబు ఫిలిం క్రాఫ్ట్, మధు పిక్చర్స్, ఎస్.బి ఆర్ పిక్చర్స్, మాధవీ ఆర్ట్సు పిక్చర్స్ షూటింగుల్లో పాల్గొన్నారు
- హీరో కృష్ణ గిరిధర్ ప్రొడక్షన్, పద్మావతి ఫిలింస్ షూటింగుల్లో పాల్గొన్నారు
- హీరో హరనాథ్ మహావిష్ణు పిక్చర్స్, శ్రీ చిత్ర, నటరాజన్ పిక్చర్సు షూటింగుల్లో పాల్గొన్నారు
- బాపూ దర్శకత్వం వహించిన మధు పిక్చర్స్‌వారి 'ఇంటి గౌరవం' ఆగస్టు 14న విడుదలవుతోంది నిర్మాత పి మల్లికార్జునరావు



"లేడీ రాణి"లో విజయలలిత, త్యాగరాజు

ఈ చిత్రాన్ని ఆదుర్తి సుబ్బారావు డైరెక్టు చేస్తారు.

* * *

పై చిత్రాలుగాక, మరికొన్ని నూతన చిత్ర నిర్మాణ సంస్థల్లో నటించడానికి నాగేశ్వరరావుగారు అంగీకరించినట్లు తెలుస్తూంది.

సినిమా

యన్. టి. రామారావు

మనకున్న మంచి సంస్థల్లో డి. వి. ఎస్. కూడా ఒకటి. ఎన్. టి. రామారావు హీరోగా డి. వి. ఎస్. రాజు అక్టోబరులో ప్రారంభించనున్న చిత్రానికి నాగర్‌కోయిల్ పద్మనాభం కథను, సముద్రాల రామానుజాచార్య సంభాషణలను, టి. వి. రాజు సంగీతాన్ని నిర్వహిస్తారు.

* * *

లక్ష్మీకళాచిత్ర అనెడి నూతన చిత్ర నిర్మాణ సంస్థ ఆగస్టులో ప్రారంభించనున్న సాంఘికంలో కూడా రామారావు నాయకుడు. బి. ఏ. సుబ్బారావు దర్శకత్వం వహించనున్న ఈ చిత్రానికి సినీ రైటర్స్ రచన; టి. వి. రాజు సంగీతాన్ని నిర్వహిస్తారు. ముఖ్యపాత్రలను జగ్గయ్య, వాణిశ్రీ, రాజబాబులు పోషిస్తారు.

* * *

'భలే మాస్టారు'ను రూపొందించిన ఎ. జి. డి. ప్రొడక్షన్స్ అతిత్వరలో రామారావు హీరోగా ఒక సాంఘికాన్ని ప్లాన్ చేస్తున్నారు. సి. ఎస్. రాజా నిర్మించనున్న ఈ చిత్రానికి భమిడిపాటి కథకుడు, త్రిలోక్‌చందర్ నిర్దేశకుడు.

* * *

'నిండు మనసులు', 'నిండు హృదయాలు' చిత్రాలను నిర్మించిన జగన్నాథరావు 'నిండు దంపతులు' అనెడి సాంఘికాన్ని అక్టోబరులో ప్రారంభిస్తారని తెలుస్తూంది. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వాన్ని కె. విశ్వనాథ్ నిర్వహిస్తున్నారు. చిత్రానికి సంబంధించిన పాటలన్నీ టి. వి. రాజు సంగీత సారథ్యంలో రికార్డు కాబడ్డాయి. ఈ చిత్రానికి సముద్రాల రామానుజాచార్య మాటలను వ్రాస్తున్నారు.

* * *

డి. వి. ఎస్. సంస్థలాగే విశ్వశాంతి కూడా ప్రజల్లో మంచిపేరు పొందింది. యు. విశ్వేశ్వరరావు నిర్మించనున్న 'కంచుకాగడా'లో రామారావు నాయకుడు. సి. ఎస్. రావ్ దర్శకత్వంలో తయారు కానున్న ఈ చిత్రంలో పృథ్వీరాజకపూర్ ఒక ముఖ్యపాత్రను ధరించడం విశేషం.

* * *

'బాలనాగమ్మ' చిత్ర నిర్మాతల్లో ఒకరయిన డి. ఎస్. రాజు కొత్తగా స్థాపించిన పూర్ణిమా పిక్చర్స్ తాండ్ర విరచితమయిన 'శ్రీకృష్ణాంజనేయ యుద్ధం'ను సి. ఎస్. రావ్ దర్శకత్వంలో నిర్మించడానికి నిశ్చయించారు. ఎన్. టి. రామారావు కృష్ణ పాత్రను పోషిస్తారని తెలుస్తూంది. ఈ పౌరాణికగాథకు సముద్రాల సంభాషణలకు. టి. వి. రాజు సంగీతాన్ని సమకూరుస్తారు.

* * *

'శ్రీకృష్ణావతారం'ను రూపొందించిన తారకరామా పిక్చర్స్ 'కర్ణ' జీవిత చరిత్రను భారీ ఎత్తున నిర్మించాలనుకుంటున్నట్టు నిర్మాత పుండరీకాక్షయ్య



"రెండు కుటుంబాల కథ"లో కృష్ణ, వాసంతి

పెళ్ళిదినాన్ని, మరొక సాంఘికాన్ని కూడా నిర్మించదలచినట్లు చెప్పారు.

*　　　*　　　*

శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రయిజెస్ నిర్మించనున్న సాంఘిక చిత్రంలో నందమూరి నాయకపాత్ర ధరించడానికి అంగీకరించినట్లు తెలుస్తూంది. ఈ చిత్రానికి టి. ఏ. సుబ్బారావు దర్శకుడు.

శోభన్‌బాబు.


'మనుషులు మారాలి', 'పసిడిమనసులు' 'తల్లిదండ్రులు' చిత్రాల్లో వైవిధ్యమయిన నటనను కనబరచి, ప్రేక్షకుల




'విజయం మనదే'లో శాంతకుమారి, దేవిక

అభిమానాన్ని విపరీతంగా చూరగొన్న శోభన్‌బాబు నటిస్తున్న చిత్రాలు ఒకటిన్నర డజను వున్నాయి. అక్కినేని, నందమూరిగార్ల తర్వాత ప్రస్తుతం వినిపిస్తున్న పేరు శోభన్‌బాబుదే.

డి. ఎల్. ఎన్. పలుస చిత్రకళా మందిర్ నిర్మిస్తున్న క్రయింథ్రిల్లర్‌లో శోభన్‌బాబు వాణిశ్రీతో నాయకునిగా నటిస్తున్నారు. పి. సుబ్రహ్మణ్యం దర్శకత్వం నెరపుతున్న యీ చిత్రానికి డి. ఎల్. నారాయణ కథను, పెమ్మరాజు మాటలను సమకూరుస్తున్నారు. ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను ఎస్వీ రంగారావు, గుమ్మడి, త్యాగరాజు, ముక్కామల, సంధ్యారాణి అండ్ రాజబాబు







పోషిస్తారు: ఆగస్టు 12 నుండి షూటింగు ప్రారంభమయ్యే యీ చిత్రానికి శంకర్ సంగీతసారథి, కన్నప్ప ఛాయాగ్రాహకుడు.

* * *

'పసిడిమనసులు' చిత్రం నిర్మించిన చిన్నపరెడ్డి తన రెండవ కానుకగా ఒక సమస్యాత్మక సాంఘికాన్ని నిర్మిస్తున్నారు. ఉషశ్రీ సంస్థకు యీసారి పి. సి. రెడ్డి దర్శకుడు. రచన్ను మద్దిపట్ల సూరి, సంగీతాన్ని అశ్వద్ధామ, కూర్పును అంకిరెడ్డి; ఛాయను కన్నప్ప నిర్వహించే యీ చిత్రంలో చంద్రకళ, శోభన్‌లు నాయకీనాయకులు. సావిత్రి ఒక ప్రముఖ పాత్రను పోషిస్తారని తెలుస్తూంది. షూటింగు సెప్టెంబరులో ప్రారంభం కాగలదట.

* * *

'పంచకళ్యాణి దొంగలరాణి'ని పరిచయం చేసిన శ్రీ సరస్వతి చిత్రవారు ఆగస్టు 5 న 'కథానాయకురాలు' చిత్రాన్ని ప్రారంభించారు ఈ చిత్రంలో టైటిల్ పాత్రను వాణిశ్రీ, హీరోపాత్రను శోభన్ ధరిస్తున్నారు. గిడుతూరి సూర్యం దర్శకత్వంలో నిర్మితమయ్యే ఈ చిత్రానికి కొంటాల గోపాలకృష్ణ మాటలను, పి. ఏ. రాజ్ సంగీతాన్ని నిర్వహిస్తున్నారు. గిడుతూరి అండ్ పల్లా వెంకట్రావు నిర్మించే ఈ సంచలన చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగభూషణం,

సినిమా

రాజబాబు; అల్లు రామలింగయ్య. విజయలలిత, ఛాయాదేవి పోషిస్తారు.

హరనాథ్

మనకున్న హీరోల్లో హరనాథ్‌కు ఒక ప్రత్యేక మార్కెట్టు వుంది. 'ఎప్పుడూ స్టాండర్డు మార్కెట్టు' వుండడమే ఆ ప్రత్యేకత. ప్రస్తుతం హరనాథ్ చాలా బిజీ. రోజుకి మూడు షూటింగుల్లో పాల్గొంటున్నారు.

'శభాష్ సూరి', 'ఇంటికిదీపం ఇల్లాలే' లాంటి సెంటిమెంటల్ కథలను తెలుగు ప్రేక్షకులకు అందించిన ఆర్. ఆర్. పిక్చర్స్ స్త్రీజాతి త్యాగనిరతిని, సహనశీలాన్ని చాటిచెప్పే సాంఘిక చిత్రాన్ని ఆగస్టులో ప్రారంభిస్తున్నారు. టి. ఆర్. రామన్న దర్శకత్వం నెరవుతున్న ఈ చిత్రంలో హరనాథ్ నాయకుడు. కథానాయిక భూమికలను జమున, వాణిశ్రీలు ధరించే ఈ చిత్రానికి డి. వి. నరసరాజు రచన చేస్తున్నారు.

* * *

అనిసెట్టి అప్పారావు దర్శకత్వంలో నవరత్నా ఫిలింస్ నిర్మించనున్న సాంఘికంలోకూడా హరనాథే హీరో, నాయికగా విజయనిర్మల నటించే ఈ చిత్రం ఆగస్టులో సెట్స్‌కు వెళ్తుంది.

మీకు తెలుసా?

బెంగాలీ చిత్రాల్లో హిప్పీ పాత్రలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. హిప్పీలకు అసలు చిత్రాల్లో ఛాన్సులు యిస్తున్నారట. ఇది హిప్పీల సీజన్ !

తమిళ నటుడు ఎం. జి. ఆర్. ప్రతి ఉదయం ఒక పచ్చికోడిగుడ్డు మాత్రమే తింటారట.

హీరో రామారావు ప్రతి ఉదయం బిస్కెట్లు, టీ మాత్రమే తీసుకుంటారట.

హీరో నాగేశ్వరరావు ప్రతిఉదయం ఒట్టి మజ్జిగ మాత్రమే త్రాగుతారట.

హిందీ ఫిల్ములో టాప్ హీరోగా విరాజిల్లే రాజేష్ ఖన్నాను వాళ్ళింటో వాళ్ళు 'కాకా' అని పిలుస్తారట

నటి లక్ష్మి షూటింగుకు వెళ్ళేప్పుడు తన మేకప్ సామానులతోబాటు డెనీస్ రాబిన్స్ నవలలను కూడా తీసుకెళ్ళి, తీరిక దొరికినప్పుడల్లా పేజీలు తిరగేస్తుంది

క్రిష్ణ

నందిని ఫిలింస్ అనేది కొత్త సంస్థ నిర్మించనున్న చిత్రంలో కృష్ణ నాయకుడు. ఇందులో వాణిశ్రీ నాయిక. పి.సి. రెడ్డి దర్శకత్వంలో నిర్మితమయ్యే ఈ చిత్రానికి మహాదేవన్ సంగీతాన్ని, స్వామి ఛాయను, సత్యం కూర్పును నిర్వహిస్తారు. షూటింగు ఆగస్టు 26 న ప్రారంభమవుతుంది.

* * *

'మా మంచి అక్కయ్య' చిత్రాన్ని నిర్మించిన ఆనందమోహన్ మరొక సాంఘికానికి శంఖం పూరించే ప్రయత్నాల్లో వున్నారు. ఈ చిత్రంలో కూడా క్రిష్ణ నాయక పాత్రను పోషించగలరని తెలుస్తూంది. ఆగస్టులో షూటింగు ప్రారంభమవుతుందని తెలుస్తూంది.

టి. ఎల్. కాంతారావు

జానపద చిత్ర నాయకుడిగా 'ప్రతిజ్ఞ' దగ్గర్నుండి 'గండరగండడు' వరకు పాత్ర



'అల్లుడే మేనల్లుడు'లో కృష్ణ, సూర్యకాంతం.

పోషణలో అనితర సాధ్యుడనిపించుకుంటున్న కాంతారావు మార్కెట్టుకు హెచ్చు తగ్గులు వుండవు అని ప్రజలే నిరూపించారు. జానపదాలు మాత్రమే గాక కాంతారావు రెండు సాంఘికాల్లో ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

నటుడు నాగభూషణం నిర్మిస్తున్న 'ఒకే కుటుంబం' చిత్రంలో కాంతారావు ఒక ముఖ్యపాత్రను పోషిస్తున్నారు. రామారావు హీరోగా నటిస్తున్న యీ చిత్రానికి భీమసింగ్ దర్శకుడు. కాంతారావుకు ప్రేయసిగా రాజశ్రీ, విలన్‌గా నాగభూషణం నటిస్తున్నారు.

* * *

హీరో కాంతారావు స్వంతమయిన సంజీవినీ ఫిలింస్ ఒక సముజ్వల సాంఘికాన్ని నిర్మిస్తారు. కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో తయారయ్యే యీ చిత్రంలో కాంతారావు హీరో. సెప్టెంబరులో షూటింగు స్టార్టు కాగలదని తెలుస్తోంది.

* * *

శ్రీ వై. కన్నయ్య సమర్పిస్తున్న యస్. బి. ఆర్. పిక్చర్స్ సాంఘికచిత్రం యింతవరకు పదిరీళ్లు పూర్తి అయింది. ఇటీవల శారదా స్టూడియోలో అత్యంత అధునాతనమైన భవంతి — కథానాయకి ఇంటి—సెట్టునువేశారు. ఆ సెట్‌లో నిర్విరామంగా నాలుగు రోజులపాటు ముఖ్య దృశ్యాలను చిత్రీకరించారు. ఈచిత్రంలో భారతి కథానాయికగా నటిస్తున్నది. జగ్గయ్య, శోభన్‌బాబు, నాగభూషణం, రాజబాబు, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, ఛాయాదేవి, మణిమాల, ప్రసన్నరాణి, నిర్మల మున్నగువారు ముఖ్య భూమికలను పోషిస్తున్నారు.

శ్రీ కె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో రూపొందించబడుతున్న ఈచిత్రానికి మాటలు పాటలు ఆచార్య ఆత్రేయ రాశారు. సంగీత దర్శకుడు పెండ్యాల. కళ: రాజేంద్రకుమార్, కూర్పు: బి. గోపాలరావు: కెమెరా: ఎం. కె. రాజా, అసోసియేట్ డైరెక్టర్: కె. రాఘవేంద్రరావు. నిర్మాత: సూరవరపు భాస్కరరావు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈచిత్రం పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదల అవుతుంది.

—శ్రీనివాస్

పిల్లల చిత్రాల కొరకు!

పిల్లల చిత్రాలు నేడు తెలుగులో అంతగా లేవు. నేడే కాదు నాడూ లేవు. ఎప్పుడో— ఒకటీ లేక రెండూ వస్తూ ఉండేవి చాలా ఏళ్ళక్రితం శ్రీ కె. యస్. ప్రకాశరావుగారు కేవలం పిల్లలమీదనే ఒక చిత్రం తీశారు. మూడు ఇతివృత్తాల్ని ఎన్నుకుని — మూడింటిని మూడు కథలుగా తీసి, చిత్ర సంపుటిలా వాటిని 'బాలానందం' పేరుతో ఒకే చిత్రంగా విడుదల చేశారు. అప్పట్లో ఆ చిత్రం పిల్లల్ని, పెద్దల్ని ఆకర్షించింది గాని, డబ్బు రాలేదు.

ఏ. వి. యం. వారు నిర్మించిన 'హం పంఛీ ఏక్ డాల్కే' హిందీచిత్రం ఉత్తరాదిన ఎంతో బాగా నడిచింది. అదీ పిల్లలమీద తీసిందే: రాజ్ కపూర్ నిర్మించిన 'బూట్ పాలిష్' కూడా పిల్లల చిత్రమే. దానికే బాగా డబ్బు, పేరూ వచ్చినవి.

ఇటీవలి సంవత్సరాలలో పిల్లల మీద చిత్రాల్ని పెద్ద పాత్రల్ని అడ్డం పెట్టి సెంటిమెంటు జోడించి తీస్తున్నారు. ఆలా తీసిన 'లేత మనసులు' చిత్రం ఘన విజయాన్ని సాధించింది. హిందీనటి జయమాల నిర్మించిన 'బ్లాక్' చిత్రానికి ఎంతో డబ్బూ పేరూ వచ్చింది. మహారాష్ట్ర ప్రభుత్వం ఆ చిత్రం మీద వినోదపు పన్నును తీసివేసింది. శ్రీ రామానాయుడు నిర్మించిన 'పాపకోసం' చిత్రం కూడా విజయాన్ని సాధించింది. 'నమ్మ మక్కళు' అన్న కన్నడచిత్రం పిల్లల కథే- మైసూరు రాష్ట్రంలో ఎంతో సంచలనం సృష్టించింది. ఆ ప్రభుత్వం ఆ చిత్రంమీద వినోదపు పన్నును రద్దు చేసింది. 'మా నాన్న నిర్దోషి' కూడా పిల్లలమీద నడిచిన కథ.

'పిల్లల చిత్రాలు తీయటం రిస్క్. 'బాలానందం' చిత్రం తీయటానికి నాకు—అడల్ట్సు పిక్చర్‌కన్న ఎక్కువ అయింది. ఎంత ఉత్సాహంతో తీశానో అంత నష్టమూ వచ్చింది. ఆ చిత్రానికి అయిన ఖర్చుతో ఐదు పెద్దల చిత్రాలు తియ్యవచ్చును. ఇక పిల్లలతో తీయటం అనే విషయానికి వస్తే — వాళ్ళతో ఒకరకంగా సౌలభ్యమూ వుంది, మరొక రకంగా ఇబ్బందీ వుంది. ఏమైనా పిల్లల చిత్రాలకు 'రిస్క్' చెయ్యాలి!' అన్నారు ప్రసిద్ధ దర్శకులు శ్రీ కె. యస్. ప్రకాశరావు—ఈ విషయమై నేను ప్రశ్నించినపుడు.

రిస్క్ అనేది ఆర్థికంగా ఎక్కువగా ఉంటుంది కాబట్టి, అంతగా సాహసించి ఎవరూ ముందడుగు వెయ్యరు. బాలలే భావిభారత పౌరులు అంటున్నాం. మరి అలాంటి బాలల భవిష్యత్తును చక్కగా తీర్చి దిద్దటానికి— మన సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు, విలువలు వాళ్ళలో ప్రతిబింబించే విధంగా చిత్రాలు రూపొందిస్తే ఆ ప్రభావం పిల్లలమీద ఎంతో ఉంటుంది. పిల్లల చిత్రాలంటే రిస్క్ అవుతోంది గనుక, ఇందుకు ప్రభుత్వం నడుంకట్టి - పిల్లల చిత్రాలను నిర్మించేవారికి ఆర్థికంగా తోడ్పడటం ఎంతో అవసరం!

ఈ విషయంలో ప్రభుత్వం ముందుకి వచ్చిననాడు పిల్లలచిత్రాల కొరత ఉండదు. పిల్లల్ని విజ్ఞానవంతులుగా, భావిభారత పౌరులుగ తీర్చిదిద్దే ఎన్నో మంచి చిత్రాలు వస్తాయి.

—మోహన్‌కుమార్

అవీ.. ఇవీ:

వార్నర్ హిందూస్తాన్ సంస్థవారు తాము తయారుచేసే 7 ఔషధాల వెలని తగ్గించారు. వీటిలో వాటర్బరీస్ కాంపవుండ్, లిస్టరీన్ ఏంటిసెప్టిక్ కూడా ఉన్నాయి. వార్నర్ కంపెనీ వారి ధరలు ఎప్పుడూ సరసంగానే ఉంటాయి. ఇప్పుడు ఇంకా తగ్గాయని కంపెనీ వారు ప్రకటించారు. (ఒ. వి.)

లోపించిన దేమిటి?

(13 వ పేజీ తరువాయి)

జవాబు : వర్షం

బొమ్మల నుడికట్టు

(15 వ పేజీ తరువాయి)

సమాధానాలు

అడ్డము:

1. రవి, 3. పులి, 5 కురులు, 7, వంగవ, 9. మెతుకు, 11. యమున, 13 యాదవ, 15, గసగ, 16. బూరా 17. ముక్కు.

నిలువు:

2. విలువ, 3. పెరుగు, 4. సీసం, 6. మేకు, 8. గుర్రము, 10 తుమ్మెద, 11. యతి, 12. నగారా, 13. యూగము, 14. వక్క.

మీ రాజకీయ పరిజ్ఞానం

(55 వ పేజీ తరువాయి)

ఈ ప్రశ్నావళికి సరైన సమాధానాలు లేవు. పాఠకులు ఎవరికితోచిన మార్కులు వారే వేసుకోవచ్చు.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


Lakmé
VANISHING CREAM
అతి సుందరమైన
ముక్తామయ
ముఖ విలాసము
ముత్యము తన సౌందర్యపు కాంతిని సంతరించు కొనుటకు సంవత్సరాలు పడతాయి. మరి మీరు లక్మె వ్యానిషింగ్ క్రీమ్‌తో దానిని తక్షణం పొందగలరు. కొంచెం ముఖం మీద మెత్తగా రాయండి. అది మాయమైపోయి, దాని తక్షణ పాత్రీకరణ చర్యతో మీ ముఖముమీద మెఱుగును, మచ్చలను మసువు చేస్తుంది. మీ ముఖమునకు ముక్తామయ సౌందర్యం కల్పిస్తుంది. తరువాత, దానిమీద లక్మె ఫేస్ పౌడరు అద్దుకొండి అది ఎంత చక్కగా పనిచేస్తుందో చూడండి—నేడే!
లక్మె వ్యానిషింగ్ క్రీమ్‌తో

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

